# ది క్రైమ్ న్యూస్
Crime News

తెలుగు దినపత్రిక

శుక్రవారం, ఏప్రిల్ 17, 2026 | సంపుటి - 20 | సంచిక 213 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

### రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత

- భానుడి భగభగలతోఇంటికే పరిమితం అయిన జనం
- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

హైదరాబాద్ : ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిగా మారాయి. గత నెల రోజులుగా ఆయా ప్రాంతాల్లో విభిన్న వాతావరణం చోటు చేసు కుంది. కొన్నిచోట్ల అకాల వర్షాలు, పలుచోట్ల వడగళ్ల వర్షం, చూసాం. ఇప్పుడు ఉన్నట్టుండి వడగాడ్పులు చప్పుడు వింటున్నాం. భానుడి భగభగలతో జనం మిట్ట మధ్యాహ్నం బయటకు వెళ్ళ లేక ఉన్న చోటనే ఇంట్లోనో




# లోక్‌సభలో మహిళాబిల్లు, డీలిమిటేషన్ బిల్లులు

## చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టిన కేంద్రం

- డివిజన్ కోరిన విపక్ష సభ్యులు.. స్పీకర్ అంగీకారం
- సభ ఆమోదంతో బిల్లులు ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి



దేశంలో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టేందుకు గురువారం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమైంది. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన తర్వాత.. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంమంత్రి అమిత్ షా వీటిని ప్రతిపాదించారు. అనంతరం వీటిని సభలో ప్రవేశపెట్టేందుకు చర్చ చేపట్టారు. ఈ బిల్లులను వ్యతిరేకించిన విపక్షాలు.. డివిజన్ ఓటింగ్‌కు పట్టుబట్టాయి. అందుకు స్పీకర్ ఓం బిర్లా సమ్మతించారు. డివిజన్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లును ప్రవేశపెట్టేందుకు మద్దతుగా 251 ఓట్లు పోలయ్యాయి. 185 మంది దీనికి వ్యతిరేకంగా ఓటేశారు. మెజార్టీ సాధించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కేంద్రం ఈ మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. తరువాయి 2లో



### తెలంగాణలో 17 నుంచి 26కు ఎంపిల సంఖ్య

- ఏపిలో 25 నుంచి 38కి పెరుగుదల
- డీలిమిటేషన్‌పై హోంమంత్రి అమిత్ షా వెల్లడి
- దక్షిణాదికి అన్యాయం జరగదని వివరణ

డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇది కావాలని చేస్తున్న ప్రచారంగా తిప్పికొట్టారు. ఏపీలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరుగుతాయన్నారు. తెలంగాణలో 17 నుంచి 26కు పెరుగుతాయని చెప్పారు. 2లో



### మహిళా బిల్లు, పునర్విభజనపై మొసలి కన్నీళ్లు

- డిఎంకె తీరుపై మండిపడ్డ బిజెపి ఎంపి తేజస్వీ సూర్య
- రేవంత్ హైబ్రీడ్ మోడల్‌పైనా ఆగ్రహం
- కాంగ్రెస్ తీరుపై మండిపడుతూ..ఎపి విభజనపై వ్యాఖ్యలు

లోక్‌సభలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరుగుతున్న చర్చ సందర్భంగా కర్ణాటకకు చెందిన బీజేపీ యువ ఎంపీ తేజస్వి సూర్య విపక్షాలపై, ప్రధానంగా డీఎంకే పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



### మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

#### ఇందులో ఎలాంటి రాజకీయం లేదు

- 30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు
- వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత
- చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం
- ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు
- దీనిని విస్మరించే వారిని మహిళలు క్షమించరు
- ఉత్తరాది, దక్షిణ్యాది అంటూ విభజన తేవద్దు
- డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు
- మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం

మిగతా 2లో

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి



- ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామి
- ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మేడిన్ తెలంగాణ' మార్క్
- అమెరికా పెట్టుబడిదారులకు తెలయి చేయండి
- అమెరికన్ నేషనల్ వార్ కాలేజీఇ బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ : తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా 'నేషనల్ వార్ కాలేజ్' బృందంతో మంత్రి సమావేశ మయ్యారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. 2లో

### 2024లోనే ఎందుకు అమలు చేయలేదు

- కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ అభ్యంతరం
- కులగణన లేకుండా చేపట్టడంలో తొందరెందుకున్న అఖిలేశ్
- విపక్షాల అభ్యంతరాలను తోసిపుచ్చిన అమిత్ షా

2లో



### తీర ప్రాంత భద్రతకు సాగర్ డిఫెన్స్ అవసరం

- దానిని కూడా రాజకీయం చేయడం జగన్‌కే చెల్లింది
- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు

అమరావతి : వైఎస్ జగన్‌పై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్‌కు తల్లి, చెల్లి, రాష్ట్రం, దేశం పట్ల ఎలాంటి బాధ్యతా భావం, భక్తి లేవని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. తీర ప్రాంత భద్రతను బలోపేతం చేయడానికి రానున్న సాగర్ డిఫెన్స్ ప్రాజెక్టును కూడా తరిమేస్తానని జగన్ మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో శత్రు దేశాల నుంచి వచ్చే ముప్పులను ఎదుర్కొనేందుకు ఈ ప్రాజెక్టు అవసరమని ఆయన పేర్కొన్నారు. తీర ప్రాంతంలో తమిళనాడు మత్స్యకారులు ఆంధ్రప్రదేశ్ జలాల్లోకి వచ్చి సమస్యలు సృష్టించడం పెద్ద సమస్యగా మారిందని చెప్పారు. 2లో

### మహిళా రిజర్వేషన్లు మహిళల హక్కు

- ఎంతోకాలంగా ఈ బిల్లు పెండింగ్‌లో ఉంది
- గతంలో సమాజ్‌వాది పార్టీ అడ్డుకుంది
- మహిళలకు ఆస్తిలో సమానవాటా ఇచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది
- బిల్లును అనవసర కారణాలతో అడ్డుకోరాదు
- రాజమండ్రి ఎంపి పురందేశ్వరి



2

## బోట్ల తయారీ కంపెనీని తరిమేస్తారా



- పెట్టుబడులు వస్తే తట్టుకోరా జగన్ గారూ
- ఇదేం రాక్షస మనస్త్వత్వమో.. లోకేశ్ ఆగ్రహం

అమరావతి : దేశ రక్షణకు అధునాతన బోట్లు తయారు చేసే కంపెనీ రాష్ట్రానికి వస్తే స్వాగతించాల్సింది పోయి.. తరిమేస్తానని జగన్ అనడమేంటని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ఇదేం రాక్షస మనస్తత్వమని అన్నారు. మత్స్యకారుల పిల్లలకు ఉద్యోగాలు వస్తాయంటే.. ఆనందించాల్సింది పోయి, అడ్డుకుంటాననడం ముమ్మాటికీ సైకోయిజమేనని వ్యాఖ్యానించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. తల్లిని తరిమేసి, చెల్లిని గెంటేసిన జగన్‌కు దైవం అంటే భక్తి లేదు.దేశం అంటే ద్వేషం. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నారు. ఉద్యోగాలు వస్తున్నాయంటే దోపిడీ అని గగ్గోలు పెడుతున్నారు. నిలువెల్లా స్వార్థం, మనసంతా విధ్వంసం నిండి ఉన్నాయి. అమరావతిని మార్చేస్తాం.. కట్టినవన్నీ కూల్చేసి, కంపెనీలన్నీ వెళ్లగొడతామంటున్నారు. జగన్ మోహన్‌రెడ్డి సర్.. ఇవేం రాక్షస చేష్టలు అని లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు వస్తాయంటే ఉసూరుమంటూ ఏడుస్తారని వ్యంగ్యంగా అన్నారు. రప్పా.. రప్పా నరుకుతాం.. అమరావతిని మార్చేస్తాం.. కట్టినవన్నీ కూల్చేస్తాం.. ఏమిటీ దుర్మార్గ పనులు జగన్‌రెడ్డి? అంటూ వైసీపీ అధినేతను మంత్రి లోకేశ్ తరువాయి 2లో



### మంత్రాలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- బొలెరోను ఢీకొన్న రెడీమిక్స్ వాహనం
- ప్రమాదంలో 8మంది మృతి..పలువురికి గాయాలు
- మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు

కర్నూలు : కర్నూలు జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంత్రాలయం మండలం చిలకల డోన వద్ద బొలెరో వాహనం –రెడీమిక్స్ లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో 8 మంది మృతిచెందగా.. 13 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఎమ్మిగనూరులోని ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలంలోనే ఐదుగురు మృతిచెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, బాలిక ఉన్నారు. చిక్‌మంగళూరుకు చెందిన భక్తులు మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్ర స్వామి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కుమార్ (60), దీపిక వీణ (35), సునీల్ (40), బెల్లి (3), పుట్టమ్మ (60), మీనాక్షి (50), తాయమ్మ (60), లోలాక్షిగా గుర్తించారు. తరువాయి 2లో

# నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

కార్యాలయంలోనో ఉండిపోతున్నారు. తెలంగాణలో అన్ని జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలోఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. రానున్న మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఎండ వేడిమి నుండి తట్టుకోలేని పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నాయి. ఏప్రిల్ 19 నుంచి మే 31 వరకు ప్రత్యేక వాతావరణం చూస్తామని ఈ కారణంగా కొన్ని కఠినమైన పరిస్థితులు ఎదురవుతా యని వాతావరణ శాఖ అలర్ట్ చేసింది. వడగాలులు సాధారణ రోజుల కన్నా ఎక్కువ ప్రభావం చూపుతాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతమైన కోస్తా జిల్లాల్లో వడగాలు పలు ప్రభావం నుంచి బయటపడే ఆలోచన చేయాల్సి ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో కనీసం ఐదుగురు వడగాల్పులకు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉష్ణోగ్రత 45 డిగ్రీల నుండి 55 డిగ్రీల వరకు అత్యధిక వేడిమి ఉంటుందనే హెచ్చరికల నేపథ్యంలో డాక్టర్లు, శాస్త్రజ్ఞులు సైతం మానవ సహిత జీవజాలాన్ని, జంతు జాలాన్ని వేడివాతావరణంలో ఎలా రక్షించుకోవాలో, సూచిస్తున్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు ఎవరూ బయటకు వెళ్లకూడదని వాతావరణశాఖ హెచ్చరించింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉక్కపోత అధికం గా ఉంటుందని, గాలిలో తేమ శాతం తగ్గిపోవడం వల్ల వడ దెబ్బ తగిలే అవకాశం ఉంది. వేసవి ఉష్ణోగ్రతలు 35డిగ్రీల నుంచి 40 డిగ్రీల వరకు ఉన్నప్పుడు బయట ఎక్కువసేపు తిరిగే వారిలో డీహైడ్రేషన్, తలనొప్పి, తల తిరగడంవంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. ఎండల ధాటి 40-45 డిగ్రీలకు చేరుకుంటే, ప్రమాద స్థాయి మరింతగా పెరుగుతుంది. గడచిన పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో సగటు గరిష్టఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే ఎక్కువగానే నమోదవుతున్నాయి. విజయవాడ, కర్నూలు, రామగుండం, భద్రాచలం వంటి కొన్ని ప్రాంతాల్లో వేసవి సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45-47డిగ్రీల వరకు కూడా నమోదవుతున్నాయి. అందువల్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను తాకినప్పటి నుంచి తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించడం మంచిది. ఎల్నినో కాస్త ముందే పలుకరించినా భూమధ్య రేఖ వెంబడి పసిఫిక్ మహా సముద్రం వేడెక్కుతుంది. చివరిసరిగా ఎల్నినో పరిస్థితులు 2023లో ఏర్పడ్డాయి. ఈ ఏడాదిరుతుపవనాల సమయంలో అత్యల్ప వర్షపాతం నమోదవుతుందని వాతావరణశాఖ చెబుతోంది. ఎల్నినో ప్రభావంతో దేశంలో నీటి వనరులకు కొరత ఏర్పడుతుంది.

# తెలంగాణలో 17 నుంచి 26కు ఎంపిల సంఖ్య

న్యూఢిల్లీ : కర్ణాటకలో 28 నుంచి 42కు, తమిళనాడులో 39 నుంచి 59కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయని చెప్పారు. దక్షిణాది జనాభా శాతం కంటే ఎక్కువ సీట్లు పెరుగుతాయని పేర్కొన్నారు. విపక్షాలు అవాస్తవాలు చెబుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ సంబంధిత బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా అమిత్ షా ఈ వివరాలు వెల్లడించారు. జనాభా గణన ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, కుల గణన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని , ప్రస్తుతం గృహ గణన పనులు జరుగుతున్నాయని, జనాభా గణన జరిగినప్పుడు కుల గణన కూడా చేర్చుతామని ఆయన చెప్పారు. మత ఆధారిత రిజర్వేషన్ల ఆలోచనను అమిత్ షా తిరస్కరించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం ఆమోదయోగ్యం కాదని, మతం ఆధారంగా ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన చెప్పారు. రాజ్యాంగంలో అలాంటి అవకాశం లేదన్నారు. అఖిలేష్ యాదవ్ డిమాండ్లపై విమర్శలు చేస్తూ.. అఖిలేష్ యాదవ్ తన పార్టీ టికెట్లన్నీ ముస్లిం మహిళలకు ఇవ్వొచ్చని, ఆయన పార్టీకి ఎలాంటి సమస్యల ఉండదని, తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన అన్నారు.

# మహిళా రిజర్వేషన్లు మహిళల హక్కు

న్యూఢిల్లీ : మహిళా రిజర్వేషన్ డిమాండ్ ఎప్పటి నుంచో ఉందని రాజమండ్రి లోక్‌సభ ఎంపీ పురందేశ్వరి అన్నారు. గతంలో చాలాసార్లు బిల్లు పెట్టినా సాకారం కాలేదని, అప్పట్లో సమాజ్‌వాదీ పార్టీ మద్దతివ్వలేదని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా లోక్‌సభలో ఆమె మాట్లాడారు. రాజకీయాల్లో మహిళల పాత్ర పెరిగిందని గ్రహించాలన్నారు. ఈ బిల్లు పాస్ కావడం మహిళల దశాబ్దాల కల. 2023లో మద్దతిచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు మాత్రం కొర్రీలు పెడుతోంది. జనగణన పేరుతో అభ్యంతరాలు చెబుతోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు మొట్టమొదట 1996లో ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ మాత్రం ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టిందని అన్నారు. లోక్‌సభలో ప్రవేశపెట్టిన నియోజకవర్గాల పునర్విభజన 131వ రాజ్యాంగ సవరణ బిల్లులపై జరిగిన చర్చలో పలు విషయాలు వెల్లడించారు. ఈ చారిత్రక బిల్లులకు పూర్తి మద్దతు ప్రకటించిన ఆమె, మహిళా రిజర్వేషన్ల అమలులో గత ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు. ప్రసంగం ప్రారంభంలో ఆమె తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మహిళా సాధికారత కోసం చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే ఆస్తిలో కుమార్తెలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దేనని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు, మహిళా విశ్వవిద్యాలయం, మహిళా పోలీస్ స్టేషన్ల ఏర్పాటు వంటి విప్లవాత్మక నిర్ణయాలను ఆయన తీసుకున్నారని సభకు వివరించారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్లను కోల్పోతాయన్న ఆందోళనలపై ఆమె స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రణాళిక ప్రకారం, లోక్‌సభ స్థానాల సంఖ్యను 50 శాతం పెంచడం వల్ల ఏ రాష్ట్రానికి ఉన్న ప్రస్తుత సీట్లు తగ్గవని భరోసా ఇచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సీట్ల పెంపు ఉండటం వల్ల రాజకీయ సమతుల్యత దెబ్బతినదని, దక్షిణాది రాష్ట్రాల గొంతు పార్లమెంట్‌లో బలంగానే ఉంటుందని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయడంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం గతంలో తీవ్ర జాప్యం చేసిందని పురందేశ్వరి విమర్శించారు. 1996 నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లును 2010లో రాజ్యసభ ఆమోదించినా, లోక్‌సభలో ప్రవేశపెట్టడానికి కాంగ్రెస్‌కు మనసు రాలేదని ఎద్దేవా చేశారు. ఇప్పుడు ప్రధాని మోదీ ఈ బిల్లును యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తుంటే, విపక్షాలు అనవసరపు రాజకీయ కారణాలతో అడ్డుకోవాలని చూడటం సరికాదన్నారు. మహిళా రిజర్వేషన్ల అమలు వల్ల దేశాభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములుగా మాత్రమే కాకుండా, నిర్ణేతలుగా మారతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఈ బిల్లు మహిళలకు రాజకీయ న్యాయం చేకూరుస్తుందని పేర్కొన్నారు.



పునర్విభజన ప్రక్రియలో ప్రతి రాష్ట్రం గొంతు వినబడుతుందని, పబ్లిక్ హియరింగ్స్ ద్వారా ప్రజల అభిప్రాయాలను తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ చారిత్రక ఘట్టంలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని చెబుతూ ఆమె తన ప్రసంగాన్ని ముగించారు.

# లోక్‌సభలో మహిళాబిల్లు, డీలిమిటేషన్ బిల్లులు

న్యూఢిల్లీ : డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసే బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే బిల్లులను ఒకేసారి పరిశీలించి, ఆమోదించేలా లోక్‌సభ నిబంధన 66లోని ప్రొవైజోను సస్పెండు చేసి అనుమతించాలని కోరుతూ కేంద్ర మంత్రి మేఘ్‌వాల్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ బిల్లులు రాజ్యాంగ సవరణ బిల్లుతో ముడిపడి ఉన్నందున అనుమతించాలని అందులో కోరారు. ఈ బిల్లులపై చర్చకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వీటిపై ఓటింగ్ నిర్వహించ నున్నట్లు సభాపతి తెలిపారు. ఈ మూడింటిలో లోక్‌సభ సీట్లను 550 నుంచి గరిష్ఠంగా 850కి పెంచడంతో పాటు 2011 జనాభా లెక్కల ప్రకారమే దేశంలో డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, లోక్‌సభ- అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు అవసరమైన డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన మరో బిల్లు ఉన్నాయి. వీటిని కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ప్రవేశపెట్టారు. ఇక, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే ఇంకో బిల్లును హోంమంత్రి అమిత్ షా సభ ముందు ఉంచారు. వీటిపై లోక్‌సభలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. ప్రధాని మోదీ ఈ సాయంత్రం లోక్‌సభలో ప్రసంగిస్తారు. ఇందులో ఒకటి రాజ్యాంగ సవరణ బిల్లు. మిగతా రెండూ చట్టపరమైన బిల్లులు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల మెజారిటీ కావాలి. మిగతా రెండింటికీ సాధారణ మెజారిటీ సరిపోతుంది. ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 540 మంది సభ్యుల్లో 2/3వ వంతు మెజారిటీతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే 360 మంది సభ్యుల మద్దతు అవసరం. అధికారిక ఎన్డీయే కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. బిల్లు ఆమోదానికి మరో 68 మంది మద్దతు అవసరం. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని చెబుతున్న ఇండియా కూటమి ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని చెప్పడంతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదంపై ఉత్కంఠ నెలకొంది.

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

న్యూఢిల్లీ : మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజా స్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించా లన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారనిమన ఉద్దేశాలను కూడా గమనిస్తున్నారన్నారు.మహిళా రిజర్వేషన్ ప్రక్రియను మరింత ఆలస్యం చేయవద్దు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్ట్రాకి అన్యాయం జరగదు అని, ఎవర్నీ వివక్షపూరితంగా చూడబోమన్నారు. అలాగే దక్షిణాదికి అన్యాయం అంటున్న వాదనలో కూడా వాస్తవం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో తనకు క్రెడిట్ అవసరం లేదని మోదీ అన్నారు. ఒకవేళ బిల్లు పాసైన తర్వాత.. ఎవరైనా కావాలంటే వారి పేరు, ఫోటో మీద ఫుల్ పేజీ యాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అందరి అచీవ్‌మెంట్‌గా చూడాలన్నారు. ఇది ఏ ఒక్క వ్యక్తి, లేదా రాజకీయ పార్టీకి చెందిన సక్సెస్ కాదన్నారు. కానీ ఒకవేళ మూడు దశాబ్దాల తర్వాత కూడా ఈ సంస్కరణ చేపట్టకపోతే, అప్పుడు ఆ లబ్ది ఏ పార్టీకి దక్కదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. డీలిమిటేషన్ అంశంలో గ్యారెంటీ ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. గ్యారెంటీ, ప్రామిస్ పదాలు వాడమంటే వాడుతానని, ఒకవేళ తమిళంలో దీనికి తగిన పదం ఏదైనా ఉందంటే దాన్ని కూడా చెబుతానని, మన ఉద్దేశం స్వచ్ఛమైందైతే, అప్పుడు పదాలతో ఆడాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు. పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయని వ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే అంటూ.. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. 'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు. ఈ బిల్లులతో దేశానికి సరికొత్త దశ, దిశను ఇస్తున్నాం. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు. మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ అవుతుంది. దేశ రాజకీయాల్లో, వికసిత్ భారత్ సాధనలో మహిళల పాత్ర కీలకం. మహిళలకు అవకాశమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. రాజకీయాల్లో తమ శక్తిని చాటేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఎవరికైనా అవకాశమిస్తేనే కదా.. వారి సామర్థ్యం తెలుస్తుంది. రాజకీయాల్లో సామర్థ్యం, అనుభవం ఉన్న మహిళలు పుష్కలంగా ఉన్నారు. దేశ ప్రగతిలో మహిళలకూ భాగస్వామ్యం కల్పించాల్సిందే. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు.. మహిళలకు మనం ఇస్తున్న కానుక కాదు. అది వారి హక్కు అని మోదీ వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికల్లో వీటిని అమలు చేద్దామని మేం ప్రయత్నించినా సాధ్యం కాలేదు. 2029 ఎన్నికల్లోనూ రిజర్వేషన్లు ఇవ్వకపోతే మహిళలకు అన్యాయం చేసినట్లేనని అన్నారు. బిల్లును తీసుకురాగానే కొందరు విభజన రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ మాట్లాడుతున్నారు. అలాంటి వారిని ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం, ఉత్తరాది, దక్షిణాది అనే భేదభావం మాకు లేదు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నాం అని మోదీ స్పష్టం చేశారు.

# మహిళా బిల్లు, పునర్విభజనపై మొసలి కన్నీళ్లు

న్యూఢిల్లీ : అలాగే తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి హైబ్రిడ్ మోడల్‌పైనా విమర్శలు గుప్పించారు. పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందంటూ డీఎంకే చేస్తున్న వాదనలను ఆయన 'మొసలి కన్నీళ్లు'గా అభివర్ణించారు. 'ప్రతి పౌరుడి ఓటుకు సమాన విలువ ఉండాలన్నది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అన్నారు. జనాభా ప్రాతిపదికన స్థానాల కేటాయింపు జరగడం ప్రజాస్వామ్య సూత్రం' అని తేజస్వి సూర్య పేర్కొన్నారు. డీఎంకే వంటి పార్టీలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉత్తరాది-దక్షిణాది విభజనను సృష్టించాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాల సీట్లు తగ్గుతాయనే ఆందోళనలను ఆయన తోసిపుచ్చారు. 'ప్రధాని మోదీ నాయకత్వంలో ఏ ఒక్క రాష్ట్రానికీ అన్యాయం జరగదు. మొత్తం సీట్ల సంఖ్య పెరగడం వల్ల అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం మెరుగుపడుతుందే తప్ప తగ్గదని ఆయన స్పష్టం చేశారు. కేవలం భయాందోళనలు సృష్టించడం ద్వారా మహిళా రిజర్వేషన్ల అమలును అడ్డుకోవాలని డీఎంకే ప్రయత్నిస్తోందని విమర్శించారు. గతంలో మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలతో డీఎంకే జట్టు కట్టిందని, ఇప్పుడు మహిళల కోసం మాట్లాడుతుండటం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు. 2029 నాటికి మహిళలకు 33 శాతం కోటాను అమలు చేయాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని అడ్డుకోవడానికి డీఎంకే కుంటి సాకులు వెతుకుతోందని మండిపడ్డారు.పునర్విభజన అనేది జనాభా గణాంకాల ప్రకారం జరిగే రాజ్యాంగబద్ధమైన పక్రియ అని, దీనిని రాజకీయ కోణంలో చూడటం సరికాదని తేజస్వి సూర్య తన ప్రసంగంలో నొక్కి చెప్పారు. ఈ బిల్లుల ద్వారా భారతదేశ పార్లమెంటరీ వ్యవస్థలో మహిళలకు సరైన గౌరవం లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇకపోతే తెలంగాణ సిఎం హైబ్రిడ్ మోడల్‌ను ఆయన ఫూలిష్ ఆర్యగుమెంట్‌గా అభివర్ణించారు. జిఎస్‌డిపి అంటూ చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. ఇది రాజ్యాంగం ప్రకారం చెల్లదని అన్నారు. అలాగే తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వివాదాస్పద కామెంట్స్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ను పాకిస్తాన్ తో పోల్చారు. బ్రిటీష్ వారి కంటే చెత్తగా ఏపీని విభజించారని ఆరోపించారు. భారత్ నుంచి పాకిస్తాన్ ను విడదీసినట్లుగా ఏపీని విభజించారని అన్నారు. ఇలాంటి విధానాలతో ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి హైబ్రిడ్ మోడల్ అంటూ చేస్తున్న వాదనలను తిప్పి కొట్టారు. జిఎస్‌డిపి బాగా ఉన్నప్పుడు సీట్లు పెంచితే... తగ్గితే సీట్లు తగ్గించాలా అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ విధానాలే ఇలా ఉంటాయని అన్నారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు.టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏరోస్పేస్ రంగం ఏటా సగటున 30 శాతం వృద్ధి నమోదు చేస్తోంది. ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది. రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్‌ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం తెలంగాణ సాధించిన మరో విజయం. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళ్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా అమెరికా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించాలని, ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, ఏరోస్పేస్ కాంపోనెంట్స్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ టెక్నాలజీ, ఏఐ ఇన్ డిఫెన్స్, శాటిలైట్స్ సిస్టమ్స్ అండ్ అడ్వాన్స్డ్ కమ్యూనికేషన్స్ లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఇక్కడి అనుకూలతలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీలు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వివరించారు. రాకెట్ల తయారీ నుంచి అత్యాధునిక డ్రోన్ల వరకు, యుద్ధ విమానాల విడిభాగాల నుంచి శాటిలైట్ల వరకు... అన్నింటిలోనూ 'మేడిన్ తెలంగాణ' మార్క్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోందన్నారు. ఈ రంగంలో తెలంగాణ ఏటా 30 శాతానికి పైగా వృద్ధిని రేటును నమోదు చేస్తోందన్నారు. అలాగే... 2024-26 మధ్య కాలంలో ఎగుమతుల్లో 103 శాతం కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్(సీఏజీఆర్) నమోదయ్యిందన్నారు. లాక్హీడ్ మార్టిన్, బోయింగ్, సాఫ్రాన్, ఎయిర్ బస్, దస్సాల్ట్ ఏవియేషన్ తదితర ప్రపంచ దిగ్గజ ఏరోస్పేస్ కంపెనీలతో డీఆర్డీవో, భెల్, మిధాని, బీడీఎల్,ఆర్ సీఐ, హాల్ తదితర కేంద్ర రంగ ప్రభుత్వ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఇవీ కాకుండా... ప్రిసిషన్ ఇంజనీరింగ్, డ్రోన్లు, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 1,500 కంటే ఎక్కువ ఎంఎస్‌ఎంఈలు 'తెలంగాణ బ్రాండ్'ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు. ÷నాన్షియల్ టైమ్స్ ఎఫ్ డీఏ ర్యాంకింగ్స్ ప్రకారం, ప్రపంచంలోనే అత్యంత 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వరుసగా ఐదుసార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును గెలుచుకుని 'గ్లోబల్ ఏరోస్పేస్ మ్యాప్'లో తెలంగాణ ఒక శక్తిమంతమైన కేంద్రంగా మారిందన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఏరో స్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు అవసరమైన ఎకో సిస్టంను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. టీజీ ఐపాస్ ద్వారా 15 నుంచి 30 రోజుల్లోగా అనుమతులు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఈ రంగానికి అవసరమైన 'రెడీ టూ స్కిల్ వర్క్ ఫోర్స్'ను అందిస్తున్నామన్నారు. పెట్టుబడులకు మాత్రమే కాదు, సాంకేతికత, పరిశోధన, తయారీ, నైపుణ్యాభివృద్ధిలో అమెరికాకు ఒక నమ్మకమైన దీర్ఘకాల వ్యూహాత్మక భాగస్వామిగా నిలిచేందుకు 'తెలంగాణ' సిద్ధంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# 2024లోనే ఎందుకు అమలు చేయలేదు

న్యూఢిల్లీ : చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఈ సందర్భంగా విపక్షాలు తమ అభ్యంతరాలను లేవనెత్తగా.. వాటిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. 2024లో మహిళా రిజర్వేన్లను ఎందుకు అమలు చేయలేదని లోక్‌సభలో బిల్లులు ప్రవేశపెట్టడానికి ముందు జరిగిన చర్చ సందర్భంగా కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. 2023లోనే ఆ బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇచ్చామన్నారు. రాజ్యాంగాన్ని ప్రభుత్వం హైజాక్ చేస్తోందన్నారు. దీనిపై అమిత్‌షా స్పందిస్తూ.. బిల్లు ప్రవేశపెట్టకుండానే ఎలా ప్రశ్నిస్తారని అసహనం వ్యక్తంచేశారు. బిల్లు సభలో ప్రవేశపెట్టిన తర్వాత సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పవచ్చన్నారు. ప్రజల్లో ఆందోళన కలిగించేలా విపక్షాల వ్యాఖ్యలు ఉన్నాయని, జనగణన ఎందుకు చేపట్టలేదని అఖిలేశ్ ప్రశ్నిస్తున్నారు. ఆ పక్రియ ఇప్పటికే మొదలైందన్న విషయం గుర్తించాలి. ప్రస్తుతం ఇళ్ల గణన జరుగుతోంది. ఇళ్లకు ఎలాంటి జాతి ఉండదు. సమాజ్‌వాదీ పార్టీ ఇళ్లకు కూడా జాతిని ఆపాదిస్తోంది. వ్యక్తుల జనగణన జరిగిన సమయంలోనే జాతి ప్రస్తావన ఉంటుందని కేంద్ర మంత్రి కౌంటర్ ఇచ్చారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును సమాజ్‌వాదీ, ఎంఐఎం పార్టీలు వ్యతిరేకించాయి. దక్షిణాది ప్రాంతాలకు ప్రాతినిధ్యం లేకుండా ఈ బిల్లు చేస్తుందన్నారు. ఈ సవరణలు రాజ్యాంగ విరుద్ధమని, అవి శాండ్‌విచ్ బిల్లులని డీఎంకే ఆరోపించింది.మహిళా రిజర్వేషన్, రాజ్యాంగ సవరణ బిల్లులపై లోక్‌సభలో సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, హోం మంత్రి అమిత్ షాల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. ఈ పక్రియను జనగణనతో ప్రారంభించాలని అఖిలేశ్ యాదవ్ తొలుత సూచించారు. కులగణనను కేంద్రం పట్టించుకోవట్లేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్‌పై కేంద్రం దూకుడులో అర్థం ఏమిటని ప్రశ్నించారు. 'మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్రం ఎందుకు అంత తొందర ప్రదర్శిస్తోంది. మొదటగా జనగణనతో ఈ పక్రియను స్టార్ట్ చేయాలి' అని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్‌కు తన పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. కానీ డీలిమిటేషన్ ద్వారా రిజర్వేషన్ అమలును వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ వాదనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఘాటుగా స్పందించారు. 'దేశంలో ప్రస్తుతం జనగణన ప్రారంభమైంది. ఆ తరువాత కుల ఆధారిత సెన్సెస్ కూడా ఉంటుంది. ప్రస్తుతం గృహ గణన జరుగుతోంది. ఇళ్లు కులాల వారీగా ఉండవు. కుదిరితే ఇళ్లకు కూడా సమాజ్‌వాదీ పార్టీ కులాన్ని జోడిస్తుంది. కులగణనతో పాటు జనగణన జరుగుతుందని నేను సభకు హామీ ఇస్తున్నాను' అని హోం మంత్రి అమిత్ షా అన్నారు.

# బోట్లు తయారీ కంపెనీని తరిమేస్తారా

ఈ సందర్భంగా సూటిగా నిలదీశారు. దేశ రక్షణకు అధునాతన బోట్ల తయారీ కంపెనీ రాష్ట్రానికి వస్తే.. స్వాగతించాల్సింది పోయి తిరిమేస్తానంటారా? ఇదేం రాక్షస మనస్తత్వం? అంటూ జగన్ వైఖరిని మంత్రి లోకేశ్ ఎండగట్టారు. మత్స్యకారుల పిల్లలకు వెయ్యికిపైగా ఉద్యోగాలు వస్తాయంటే.. ఆనందించాల్సింది పోయి అడ్డుకుంటామనడం సైకోయిజమే అవుతుందంటూ జగన్ వ్యక్తిత్వాన్ని మంత్రి లోకేశ్ వివరించారు.

# మంత్రాలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన పట్ల విచారణ వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంపై ఏపీ మంత్రులు భరత్, జనార్దన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు.

# తీర ప్రాంత భద్రతకు సాగర్ డిఫెన్స్ అవసరం

జగన్ హయాంలో మెరైన్ పోలీసుల గస్తీ బలహీనపడిందని పేర్కొన్నారు. 144 గ్రామాలకు సంబంధించిన గ్రామ కాపుల సమావేశాలను కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. విశాఖపట్నం, కాకినాడ, జువ్వలదిన్నెలలో ఫిషింగ్ హార్బర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జెట్టీలు నిర్మించామని తెలిపారు. వైఎస్‌ఆర్ నుంచి జగన్ వరకూ మత్స్యకారులను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. సోంపేట ఘటనలో మత్స్యకారులపై కాల్పులు జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. వేట నిషేధకాలంలో మత్స్యకారులకు ఇచ్చే పరిహారాన్ని రూ.4 వేల నుంచి రూ.20 వేల వరకు పెంచినట్టు తెలిపారు. మత్స్యకార సంక్షేమం కోసం కేంద్రం ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం సరిగా వినియోగించలేదని, ఫిష్ ఆంధ్రా పేరుతో నిధులు మళ్లించారని ఆరోపించారు. ప్రధాని మత్స్య సంపద యోజన కింద మత్స్యకారుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు



# ముస్లిం ప్రాతినిధ్యాన్ని తుడిచిపెట్టే బిల్లు

## మహిళా బిల్లుపై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ అక్కసు

న్యూఢిల్లీ,ఏప్రిల్16 : పార్లమెంట్ సమావేశాల్లో మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గ పునర్విభజన బిల్లుపై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ చర్చను ప్రారంభించారు. అయితే.. మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వ్యతిరేకించారు. మహిళా బిల్లుకు నిరసనగా సాహిర్ లుధియాన్వి రాసిన ఓ కవితను లోక్‌సభా ముఖంగా చదివి వ్యతిరేకించారు. ఈ బిల్లు సమాఖ్య వాద ఉల్లంఘన కిందకు వస్తుందని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొంటూ.. దీనిని సభలో ప్రవేశపెట్టడాన్ని తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని అన్నారు. ఈ చర్య మహిళా రిజర్వేషన్‌కు సంబంధించినది కాదని, ఇది ముస్లిం ప్రాతినిధ్యాన్ని తుడిచివేసే చర్య అని ఆయన అభిప్రాయపడ్డారు. జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలకు ఈ బిల్లు మరింత అధికారాన్ని ఇస్తుందని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అరికడుతుందని ఒవైసీ వాదించారు.

# పార్లమెంట్ ఆమోదంతోనే తెలంగాణ ఏర్పాటు

## తేజస్విది మిడిమిడి జ్ఞానం అంటూ సింగిరెడ్డి విమర్శలు

హైదరాబాద్,ఏప్రిల్16 : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్-భారత్ విభజనతో పోల్చడం దుర్మార్గమని విమర్శించారు. భారత రాజ్యాంగానికి లోబడి, పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితమని స్పష్టం చేశారు. దశాబ్దాల పోరాటం ఫలితంగా తెలంగాణ సాక్షాత్కరించిందని మాజీ మంత్రి చెప్పుకొచ్చారు. మిడిమిడి జ్ఞానం, అవగాహన లోపంతో బీజేపీ ఎంపీలు తెలంగాణ ఏర్పాటు మీద అవాకులు చెవాకులు పేలుతున్నారని మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగా తెలంగాణ ఏర్పాటు ప్రక్రియపై బీజేపీ దాడి చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఓట్లతో ఎంపీలుగా ఎన్నికైన 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు.. తేజస్వీ సూర్య వ్యాఖ్యలను ఖండించాలన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ విభజన విషయంలో చేసిన వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య, బీజేపీ పార్టీ క్షమాపణ చెప్పాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. మరోవైపు.. తెలంగాణపై తేజస్వి సూర్య దాడిని బీఆర్ఎస్ కూడా ఖండించింది. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగానికి అవమానం జరిగిందని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ అన్నారు. తెలంగాణ ఎంపీలకు పౌరుషం ఉందా అని ప్రశ్నిస్తూ.. రాష్ట్రాన్ని అవమానిస్తుంటే ఢిల్లీలో ఊడిగం చేస్తున్నారా అని మండిపడ్డారు. 'ఢిల్లీలో డప్పు కొట్టే ఎంపీలకు తెలంగాణ ఆత్మగౌరవం పట్టదా? తేజస్వి సూర్య అజ్ఞానసూర్యుడు. బలిదానాల చరిత్ర తెలంగాణ.. అది నీ బుర్రకెక్కితేనే నోరు తెరువు. మొరిగే ఎంపీలని ఆపండి.. లేదంటే తెలంగాణ గడ్డపై బీజేపీకి అడుగుపెట్టే అర్హత లేదు' అని సూర్య ప్రసంగంపై ఘాటుగా స్పందించారు. అటు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కూడా ఎంపీ తేజస్వి వ్యాఖ్యలపై మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా అవమానం జరిగిందని.. తెలంగాణ ఏర్పాటును పాకిస్థాన్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ సూర్య క్షమాపణలు చెప్పాలని హరీశ్ డిమాండ్ చేశారు.

# ఢిల్లీ ఎయిర్‌పోర్టులో తప్పిన ప్రమాదం

## రన్‌వేపై ఆగివున్న ఆకాశ్ విమానాన్ని ఢీకొన్న స్పైస్‌జెట్

న్యూఢిల్లీ,ఏప్రిల్16 : దేశ రాజధాని దిల్లీ ఎయిర్‌పోర్టులో స్వల్ప ప్రమాదం చోటుచేసుకుంది. రన్‌వేపై ఆగి ఉన్న ఆకాశ ఎయిర్ విమానాన్ని స్పైస్‌జెట్ విమానం పక్కనుంచి ఢీకొట్టింది. అయితే, ఈ ఘటనలో ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నట్లు విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. దిల్లీ నుంచి హైదరాబాద్ బయల్దేరేందుకు ఆకాశ ఎయిర్ విమానం రన్‌వేపై ఉంది. అదే సమయంలో పార్కింగ్ వైపు ప్రయాణిస్తున్న స్పైస్‌జెట్ విమానం.. ఆకాశ విమానాన్ని పక్కనుంచి తాకుతూ వెళ్లింది. ఈ ప్రమాదంలో స్పైస్‌జెట్ కుడివైపు రెక్క భాగం ధ్వంసమవ్వగా.. ఆకాశ ఎయిర్ విమానం ఎడమవైపు భాగం స్వల్పంగా దెబ్బతింది. ప్రమాదంపై ఆకాశ ఎయిర్ అధికార ప్రతినిధి స్పందించారు. ఈ ఘటనతో ప్రయాణికులు, సిబ్బందిని వెంటనే విమానం నుంచి కిందకు దింపాం. వారి భద్రత మా ప్రథమ ప్రాధాన్యం. ప్రయాణికులను హైదరాబాద్ పంపించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం అని వెల్లడించారు. అటు స్పైస్‌జెట్ కూడా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు.

# వడదెబ్బతో కొడుకు మృతి

## తట్టులోలేక తల్లి మరణం

జోగులాంబ గద్వాల,ఏప్రిల్16 : జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అప్పటివరకు కళ్ళముందే తిరిగిన కొడుకు అనంతలోకాలకు వెళ్లగా.. ఆ వార్త విన్న తల్లి గుండె తట్టుకోలేకపోయింది. కొడుకు మరణించిన గంటల వ్యవధిలోనే తల్లి కూడా కన్నుమూసింది. ఈ ఘటన అయిజ మండలం తూముకుంట గ్రామాన్ని శోకసంద్రంలో ముంచేసింది. గ్రామానికి చెందిన కుర్వ మల్లికార్జున్ తీవ్రమైన వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయాడు. కంటిపాపలా పెంచుకున్న కొడుకు ఇక లేడన్న వార్త విన్న తల్లి కురువ రంగమ్మ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకు మరణవార్తను ఆమె తట్టుకోలేక పోయింది. పుట్టెడు దుఃఖంతో ఆమె గుండె ఆగిపోయింది.

# డీలిమిటేషన్‌పై కుట్ర రాజకీయాలు

## ఉత్తరాది దక్షిణాది అంటూ విభజన రేఖలు

## మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



హైదరాబాద్,ఏప్రిల్16 : కాంగ్రెస్ మరోసారి దేశ విభజనకు కుట్రలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుఆరోపించారు. సౌత్, నార్త్ అంటూ కాంగ్రెస్ పెద్ద కుట్ర చేస్తోందన్నారు. డీలిమిటేషన్‌పై తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు పార్టీ కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు.గతంలో మహిళా బిల్లు అమలు చేయాలన్న రాహుల్‌గాంధీ.. ఇప్పుడెందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. నార్త్‌లో కాంగ్రెస్ పోయిందని.. త్వరలో సౌత్‌లో కూడా పోతుందంటూ వ్యాఖ్యానించారు. రేవంత్ ట్రాప్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రజలు పడరని.. సౌత్ ప్రజలు తెలివైన వారన్నారు. రేవంత్ రెడ్డి నార్త్ సౌత్ డివిజన్ రాజకీయాలు చేస్తున్నారంటూ టీబీజేపీ చీఫ్ మండిపడ్డారు. రీజినల్ పార్టీలు మాట్లాడుతున్నాయంటే ఏదో అనుకోవచ్చు.. కానీ కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీ ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు పేర్కొన్నారు. కేరళ కంటే తెలంగాణ జనాభా ఎక్కువ. కేరళలో 20 ఎంపీ సీట్లు ఉంటే.. తెలంగాణలో 17 మాత్రమే ఉన్నాయి. సీఎం రేవంత్ ముందు కేరళలో సీట్లు తగ్గించమని కోరాలి. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా జనాభా ఉన్న రాష్ట్రాల్లో తక్కువ సీట్లు ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ చేయాలని రాహుల్ గాంధీ కొత్త పార్లమెంట్ భవనంలోనే కోరారు. ఇప్పుడు 543 సీట్లలోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణ పాటించడం వల్ల జనాభా తగ్గింది.. ఉత్తరాదిన పాటించలేదని రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి వితండ వాదం చేస్తున్నారు. జీఎస్‌డీపీ మీద సీట్లు పెంచమనడం సరైంది కాదు. లోక్‌సభలో పెప్పర్ స్ప్రే చేయాలనే ప్లాన్‌లో కాంగ్రెస్ ఉంది. రాహుల్ గాంధీకి మించి రేవంత్ జాతీయ నాయకుడిగా ఎదుగుతున్నారు. రాహుల్ గాంధీకి సబ్జెక్ట్ తెలియక మాట్లాడటం లేదా? రేవంత్‌కు సబ్జెక్ట్ ఎక్కువ ఉండి మాట్లాడుతున్నారా? డీలిమిటేషన్‌ను ముందు వ్యతిరేకించింది స్టాలిన్. రేవంత్‌రెడ్డి మాత్రమే దక్షిణాది, ఉత్తరాది అని వైషమ్యాలు సృష్టిస్తున్నారు. తెలంగాణలో 50 శాతం సీట్లు పెరిగితే.. యూపీలో 50 శాతం పెరుగుతాయి. దక్షిణాదిలో సీట్లు గతంలోనే తగ్గాయి.. ఇప్పుడు తగ్గుతున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల గణన సక్రమంగా జరగలేదు. మా గల్లీలో ఎవరి ఇంటికీ ఎన్యూమరేటర్ రాలేదు. ఉత్తరాదిలో కాంగ్రెస్ లేదు.. దక్షిణాదిలో కూడా పోతుంది. దక్షిణాదిలో కాంగ్రెస్ కంటే భాజపాకే ఎక్కువ ఎంపీ సీట్లు ఉన్నాయి. దేశంలో ఎప్పుడూ ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఎన్నికల్లో లబ్ధి పొందడానికే అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ ఎన్నికల తర్వాత పెడితే యూపీ ఎన్నికలు అంటారు.. ఆ తర్వాత పెడితే తెలంగాణ ఎన్నికలు అంటారు. అందుకే వన్ నేషన్ వన్ ఎలక్షన్ వస్తే మంచిదని రామచందర్ రావు అన్నారు.

# దేశవ్యాప్తంగా మండుటెండలు

## అప్రమత్తంగా ఉండాలన్న ఐఎండి

న్యూఢిల్లీ,ఏప్రిల్16 : దేశ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు భగభగమండుతున్నాడు. మధ్యాహ్నం బయట తిరగాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశంలోని చాలా ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో 46 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. వడగాల్పుల కారణంగా జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ ప్రజలకు కీలక సూచనలు చేసింది. వడదెబ్బలు తగిలే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ గురువారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడగాడ్పులు తీవ్రతరం అవుతున్నాయి. వడదెబ్బల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండండి. వీలైనంత ఎక్కువ నీళ్లు తాగండి. ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో కష్టమైన పనులు చేయకండి. లైట్ కలర్ దుస్తులు ధరించండి. తరచుగా విశ్రాంతి తీసుకుంటూ ఉండండి. వడదెబ్బ తగిలితే .. వెంటనే ఆ వ్యక్తిని చల్లని ప్రదేశానికి తరలించండి. నేలపై పడుకోబెట్టండి. నీళ్లలో తడిపిన బట్టను కప్పండి. చల్లని నీళ్లు తాగించండి. నీటి శాతం ఎక్కువగా ఉన్న ఆహారాపదార్థాలను అతడికి తినిపించండి' అని సూచించింది. ఏప్రిల్ 20వ తేదీ వరకు తెలంగాణ, రాయలసీమ, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడా, ఉత్తర కర్ణాటక, మధ్య ప్రదేశ్, విదర్భ, ఒడిశా, జార్ఖండ్, వెస్ట్ రాజస్థాన్‌లలో అత్యంత తీవ్రంగా వడగాడ్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. కేరళ, తమిళనాడు, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని సముద్ర తీర ప్రాంతాల్లో వేడి, పొడి వాతావరణ పరిస్థితులు ఉంటాయని వెల్లడించింది.

# మరోమారు బిజెపి తెలంగాణ వ్యతిరేకత

## ప్రధాని మోడీ మొదలు తేజస్వీ వరకు అందరిదీ అదేతీరు

## మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,ఏప్రిల్16 : పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై భారతీయ జనతా పార్టీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్ -పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి అహంకార పూరిత, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు పదే పదే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమర వీరుల త్యాగాలను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని మండిపడ్డారు. స్వయంగా ప్రధానమంత్రి మోదీ నుంచి మొదలుకొని ఈరోజు పార్లమెంట్ సభ్యుడు తేజస్వి సూర్య వరకు ప్రతి ఒక్కరు తెలంగాణ వ్యతిరేకతను పదేపదే చాటుకుంటున్నారన్నారు. తెలంగాణ ఏర్పాటు పైన విషం కక్కుతూ బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గుర్తు పెట్టుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అనేది ఎవరి దయాదాక్షిణ్యాల వల్లనో, ఎవరి భిక్ష వల్లనో ఏర్పడింది కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటం, వేలాది మంది యువకుల బలిదానాల ఫలితంగా ఈ గడ్డ విముక్తి పొందిందని గుర్తు చేశారు. అస్తిత్వం కోసం ప్రజలు చేసిన ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని దేశ విభజన లాంటి విషాదకర సంఘటనలతో పోల్చడం ద్వారా బీజేపీ తన కుసంస్కారాన్ని బయటపెట్టు కుందని విమర్శించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని ఆయన హెచ్చరించారు. పార్లమెంటు సాక్షిగా తోటి ఎంపీ తెలంగాణపై విషం చిమ్ముతున్నా, అక్కడే ఉన్న ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండటం అత్యంత సిగ్గుచేటని కేటీఆర్ దుయ్యబట్టారు. కనీసం తెలంగాణ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఎంపీలు సైతం బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను ఖండించకుండా మౌనంగా ఉండడం దారుణం అన్నారు. తమ కళ్ల ముందే తెలంగాణను అవమానిస్తున్నా అడ్డుకోలేకపోయిన వీరు, ప్రజలకు ఏ ముఖం పెట్టుకుని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తున్న ఎంపీల వైఖరిని తెలంగాణ సమాజం గమనిస్తోందన్నారు. తెలంగాణను కించపరిచిన తేజస్వి సూర్య తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు బీజేపీ పార్టీ కూడా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని , లేకుంటే తేజస్వి సూర్య వ్యాఖ్యలే బీజేపీ అధికారిక విధానంగా భావించాల్సి వస్తుందన్నారు.

## తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణను అవమానించడమే

### మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్

హైదరాబాద్,ఏప్రిల్16 : తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. పార్లమెంట్ వేదికగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచిన తేజస్వి సూర్య వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల పోరాటం, వేలాది మంది యువతీ యువకుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణను, రక్తపాతంతో కూడిన దేశ విభజనతో పోల్చడం అమరవీరుల త్యాగాలను అవమానించడమేనని మండిపడ్డారు. ఇవాళ బీఆర్ఎస్ ఎంపీలే గనుక సభలో ఉండి ఉంటే తేజస్వి సూర్య సంగతి తేల్చిపారేసేవారని హరీష్‌రావు అన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ రాజ్యాంగబద్ధంగా జరిగిందని గుర్తుచేసిన హరీశ్ రావు.. ఈ రాష్ట్రం నేడు దేశానికే ఆదర్శంగా నిలవడాన్ని బీజేపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ఏర్పాటు భారత్-పాక్ విభజన వంటిదే అయితే, ఆనాడు పార్లమెంట్‌లో బీజేపీ ఈ బిల్లుకు ఎందుకు మద్దతు ఇచ్చిందని ప్రశ్నించారు. గతంలో ప్రధాని మోదీ కూడా రాష్ట్ర ఏర్పాటుపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఇప్పుడు తేజస్వి సూర్య అదేబాటలో నడుస్తూ విషం చిమ్ముతున్నారని హరీష్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల మౌనాన్ని హరీశ్ రావు తీవ్రంగా తప్పుబట్టారు. తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచి, ఢిల్లీ పెద్దల ముందు రాష్ట్ర గౌరవాన్ని తాకట్టు పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవంపై దాడిచేసే శక్తులను ఇక్కడి ప్రజలు ఎన్నడూ క్షమించరని, త్యాగాల చరిత్రను అగౌరవపరిస్తే సహించే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు.

# పక్కా ప్లాన్ ప్రకారమే సమావేశాలు

## లోక్‌సభ సీట్లు పెంచడంపైనే మీ దృష్టి

## మహిళా రిజర్వేషన్లను ఎవ్వరూ వ్యతిరేకించడం లేదు

## చాణుక్యుడు బతికుంటే మీ కుయుక్తికి ఆశ్చర్య పోయేవాడు

## లోక్‌సభలో ప్రియాంక సెటైర్లు...అమిత్‌షా నవ్వులు

న్యూఢిల్లీ,ఏప్రిల్16 : కేంద్రం ప్రతిపాదించిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎంపీ ప్రియాంకా గాంధీ మాట్లాడుతూ...చాణుక్యుడు కూడా ఇంత పక్కాగా ప్లాన్ చేసి ఉండలేదని అన్నారు. మహిళా కోటా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదని, అయితే దీనిని అమలు చేయడానికి డీలిమిటేషన్ చేస్తుండటంపైనే తమ అభ్యంతరాలు ఉన్నాయని లోక్‌సభలో ఆమె అన్నారు. ఎన్నికల్లో పైచేయి సాధించడానికి ఇది ఒక రాజకీయ అస్త్రం అని ఆమె ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని దెబ్బతీయడానికి బీజేపీ తన పార్టీ పునాదులను బలోపేతం చేసుకుంటోందని ఆమె అన్నారు. ఇదిలా ఉంటే, చాణక్యుడిని ప్రస్తావిస్తూ ఆమె వేసిన సెటైర్లు సభలో నవ్వులు పూయించాయి. కేంద్రం హోం మంత్రి అమిత్ షా కూడా ప్రియాంకా వ్యాఖ్యలకు నవ్వారు. మీరంతా పక్కా ప్లాన్‌తో వచ్చారు. ఈ రోజు గనుక చాణక్యుడు బతికి ఉంటే మీ కుయుక్తికి ఆయన ఆశ్చర్యపోయి ఉండేవారని ఆమె అన్నారు. రాష్ట్ర ఎన్నికల సమయంలో హఠాత్తుగా పార్లమెంట్ ఏర్పాటు చేయడం, ఎన్నికలకు ఒక రోజు ముందే ముసాయిదా ముందుకు తేవడం, మహిళా అభ్యున్నతి కోసం మోదీ అతిపెద్ద నిర్ణయం తీసుకున్నారని మీడియాలో చర్చ జరిపించడం, ప్రతీ ఒక్కరూ ఆయనకు మద్దతు ఇచ్చేలా చేయడం, ఇలా ప్రతిపక్షాలను సందిగ్ధంలో పడేయడం అంతా ప్లాన్ అంటూ ఆమె ఆరోపించారు. ఈ వ్యాఖ్యలుకే అమిత్ షాతో పాటు మంత్రులు కిరెన్ రిజిజు నవ్వారు. అంతకముందు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగాన్ని తప్పుపట్టిన ఆమె.. అందులో జవహర్‌లాల్ నెహ్రూ పేరు వినిపించకపోవడం గమనార్హం అని అన్నారు. మహిళల హక్కుల పట్ల బీజేపీ నేతలే ఛాంపియన్లుగా భావిస్తున్నారని ఆమె విమర్శించారు. మోదీ ప్రసంగంలో నెహ్రూ పేరు వినిపించకపోవడం ఆశ్చర్యం కలిగించింది. రిజర్వేషన్లపై 2018లోనే ప్రధాని నరేంద్ర మోదీకి రాహుల్ గాంధీ లేఖ రాశారు. 2019లోపే రిజర్వేషన్లు అమలు చేయాలని రాహుల్ కోరారు. ప్రధాని మోదీ సగం సమాచారం మాత్రమే వెల్లడించారు. ఇవాళ ప్రధానంగా రిజర్వేషన్ల కోటాపై చర్చ కాదు.. లోక్‌సభ సీట్లను 850కి పెంచడంపైనే. మోదీ ప్రభుత్వం లోక్‌సభ సీట్ల పెంపుపైనే ఆసక్తి కనబరుస్తోంది. ఆ విషయంలో ప్రభుత్వానికి అంత తొందరెందుకని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లను ఎవరూ వ్యతిరేకించలేదు. రాహుల్ స్వయంగా మోదీ దగ్గరకు వెళ్లి మరీ మద్దతు తెలిపారు. ఆ బిల్లుపై క్రెడిట్‌ను మోదీ.. కాంగ్రెస్‌కు ఇవ్వలేదు. దేశ మహిళలకు కాంగ్రెస్ ఎంతో సేవ చేసింది. బిల్లు విషయంలో మహిళలను బీజేపీ తప్పుదోవ పట్టిస్తోంది. మహిళా బిల్లును ఎవరు వ్యతిరేకిస్తున్నారో మోదీ చెప్పాలి. కులగణనకు మోదీ ఎందుకు భయపడుతున్నారు? ఓబీసీలకు న్యాయం జరగాలి.. వారి హక్కులను ఎవరూ కాలరాయలేరు' అని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు.

# తెలంగాణ అంటే అంత చులకనా తేజస్వీ

## వెంటనే క్షమాపణలు చెప్పాల్సిందే

## దీనిపై బిజెపి ఎంపిలు నోరు మెదపరా

## జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపాటు

హైదరాబాద్,ఏప్రిల్16 : తెలంగాణ ఉద్యమాన్ని ఇండియా-పాకిస్థాన్ విభజనతో పోల్చడంపై జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. మిస్టర్ తేజస్వీ సూర్య.. తెలంగాణ ప్రజల 6 దశాబ్దాల ఆకాంక్ష అంటే నీకు అంత చులకనా? ఎంత ధైర్యం ఉంటే ఇక్కడి పోరాటాన్ని అంతలా కించపరుస్తావు? అంటూ నిప్పులు చెరిగారు. ఆరు దశాబ్దాల వివక్షకు వ్యతిరేకంగా, ఆత్మగౌరవం కోసం చేసిన ఈ మహోద్యమాన్ని తక్కువ చేసి మాట్లాడటం అజ్ఞానానికి పరాకాష్ట అని విమర్శించారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను కూడా తేజస్వీ సూర్య తన వ్యాఖ్యలతో అవమానించారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదని, తెలంగాణ అస్తిత్వంపై జరిగిన దాడి అని ఆమె అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఎవరు మాట్లాడినా సరే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలపై కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ సమాజాన్ని అవమానించేలా మీ పార్టీ ఎంపీ మాట్లాడుతుంటే.. మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? ఈ వ్యాఖ్యలను మీరు సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు. వెంటనే తేజస్వీ సూర్యతో క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడే సత్తా లేకపోతే, ఎంపీలుగా కొనసాగే అర్హత మీకు లేదని, వెంటనే పదవులకు రాజీనామా చేయాలని ఘాటుగా వ్యాఖ్యానించారు.మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం కేంద్ర ప్రభుత్వ పెద్ద కుట్ర అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహిళల భుజాలపై తుపాకీ పెట్టి, డీలిమిటేషన్ బిల్లును కాల్చే ప్రయత్నం కేంద్రం చేస్తోందని ఆమె విమర్శించారు. డీలిమిటేషన్ బిల్లుపై ఢిల్లీ వేదికగా కవిత మాట్లాడుతూ.. 'మహిళ బిల్లుకు డీలిమిటేషన్ బిల్లును లింక్ చేయటం పెద్ద కుట్ర. మహిళల భుజాలపై తుపాకీ పెట్టి డీలిమిటేషన్ బిల్లును కాల్చే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణకు రాజకీయ ప్రాధాన్యం తగ్గిస్తే ఊరుకునేది లేదు. ఒకవేళ డీలిమిటేషన్ పేరుతో తెలంగాణ సీట్ల సంఖ్యను తగ్గిస్తే, రాష్ట్ర ప్రయోజనాల కోసం మరో ఉద్యమం తప్పదు. మహిళా రిజర్వేషన్లలో కచ్చితంగా బీసీ సబ్ కోటా ఉండాలి. అప్పుడే వెనుకబడిన వర్గాల మహిళలకు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం దక్కుతుంది' అని అన్నారు.



# సంపాదకీయం

## చట్టసభలు ఉన్నది కొందరి కోసమేనా ?

అంబేద్కర్ మహాశయుడి జయంతి జరుపుకున్న మరుసటి రోజే..పార్లమెంటులో మహిళా బిల్లు, డీలిడిటేషన్ బిల్లులు చర్చకు వచ్చాయి. నిజానికి ఈ విషయంలో పాపం అంబేద్కర్ గారు దూరదృష్టితో ఆలోచించి ఉంటే ఆనాడే ఈ అంశాలు రాజ్యాంగంలో ప్రస్తావనకు వచ్చేవి. కానీ ఆయన అందరినీ నమ్మి ఉంటారు. లేదా ఆయన ఆలోచనలను తొక్కిపెట్టి ఉంటారు. మహిళలకు ఆనాడే రిజర్వేషన్లు ప్రకటించి ఉంటే ఇవాళ ఇంతగా రాద్ధాంతం జరిగేది కాదు. ఇకపోతే బిల్లు ప్రవేశ పెట్టిన సందర్భంలో లోక్‌సభలో కేవలం 333 మంది మాత్రమే హాజరయ్యారు. మిగతా 210 మంది ఏమయ్యారన్నదే ప్రశ్న. చాలా ముఖ్యమైన బిల్లులు ప్రవేశ పెడతారని తెలిసీ ఈ 210 మంది లోక్‌సభకు రాకపోవడం తీవ్ర నేరంగా పరిగణించాలి. డివిజన్ జరిగితే కేవలం 333 మంది మాద్రమే లోక్‌సభలో ఉన్నట్లు లెకక తేలింది. ఇదొక అంశమైతే.. కొన్ని విషయాలు విన్నప్పుడు తీవ్ర అభ్యంతరం కూడా వ్యక్తం అవుతోంది. ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటా ఉండాలని సమాజ్‌వాది పార్టీ డిమాండ్ చేసింది. అంతేగాకుండా ఈ మహిళా బిల్లుకు తొందరెందుకని నిలదీసారు. బిల్లును గతంలోనే ప్రవేశ పెట్టారని, ఇప్పుడు మళ్లీ ప్రవేశ పెట్టడం ఎందుకని కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ ప్రశ్నించారు. ఇవన్నీ చూస్తుంటే..అసలు మహిళా బిల్లు పట్ల ఎవరి ఆక్రోశం వారిదే అన్నట్లుగా సభలో వ్యవహారం కనిపించింది. ఇకపోతే పార్లమెంట్ తీరును చూస్తే ఈ బిల్లులపై చర్చ కన్నా, అసలు సభ్యుల ఎంపికపై చర్చ జరగాల్సి ఉంది. కొన్ని పార్టీలు మాఫియాలా తయరయ్యాయా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలు వారి గుప్పిట్లోనే ఉంటున్నాయి. కొందరే నిరంతరం ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్నారు. ఇక కుటుంబాలకైతే వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇలా కొందరి గుప్పిట్లో చట్టసభలు ఉండడం వల్ల చట్టసభల్లో అసవరమైన చర్చలు జరగడం లేదు. ప్రజా సమస్యలు ప్రస్తావనకు రావడం లేదు. లక్షల్లో జీతాలు,విలాసవంతమైన భవనాలు, సెక్యూరిటీ వంటి అదనపు అట్టహాసాలతో వీరే చట్టసభల్లో జీవితాంతం ఊరేగుతున్నారు. కాంగ్రెస్‌లో వారి పరివారమంతా చట్టసభల్లో ఉంది. సోనియా, రాహుల్, ప్రియాంక వంటి వారు ఒకే కుటుంబం నుంచి ఉన్నారు. ఎంఐఎంలో ఓవైసీ నిరంతరాయంగా ఎన్నికవుతున్నారు. అఖిలేశ్ యాదవ్ కటుంబం అటు యూపి అసెంబ్లీ, ఇటు పార్లమెంటులో తిష్ట వేసింది. మోడీ, అమిత్‌షాలు మూడు పర్యాయాలు ఇక్కడే ఉంటున్నారు. రాజ్‌నాథ్ సింగ్, గడ్కరీ ఇలా చెప్పకుంటూ పోతే అన్ని పార్టీలది ఒక్కటే లక్ష్యం. నిరంతరాయంగా చట్టసభల్లో తిష్టవేయడం. ఇలాంటి వారున్నంత కాలం చట్టసభల్లో ప్రజానుకూల చట్టాలు ఎలా వస్తాయి. మహిళల బిల్లు ఎందుకు పాస్ అవుతుంది. మహిళల పట్ల వీరికి ఎందుకు అనుకూలత ఉంటుంది. ఎందుకంటే తమ సీట్లకు ఎసరు వస్తుందేమో అన్న భావనలో అన్ని పార్టీల నేతలు ఉన్నారు. చట్టసభల్లో కొందరే గబ్బిలాల్లా పట్టుకుని వేలాడే పద్దతి పోవాలి. ఒకరికి రెండు పర్యాయాలు మాత్రమే చట్టసభలో ఉండే అవకాశం ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న ఈ దేశంలో కొందరే చట్టసభల్లో నిరంతరంగా ఉండిపోయే కాలం పోవాలి. దీనిపై రాజ్యాంగ సవరణ జరగాలి. మోడీకి చిత్తశుద్ధ ఉంటే ఈ రకమైన చట్టసవరణకు పూనుకోవాలి. దీంతో చట్టసభలు ప్రక్షాళన జరుగుతాయి. కొత్తతరం చట్టసభల్లోకి వస్తుంది. మహిళా రిజర్వేషన్లను ముందుకు తీసుకువెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించి ఆమోదించేందుకే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నారు. పనిలోపనిగా డీలిమిటేషన్ పక్రియను ముందస్తుగా అమలు పరచడం అంటే..2029 ఎన్నికల్లో అమలు చేయడం లక్ష్యంగా బిల్లు ప్రవేశ పెట్టారు. డీలిమిటేషన్‌తో దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సరిహద్దుల మార్పు జరుగనుంది. సీట్ల సంఖ్య పెరగునంది. 2029 లోక్‌సభ ఎన్నికలలో ఈ పునర్విభజన జరిగేలా చట్టం తీసుకుని వచ్చేందుకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే సార్వత్రక ఎన్నికల నాటికి 'నారీ శక్తి వందన్ అధినియమ్' అమలును వేగవంతం చేసేందుకు ఉద్దేశించిన ఒక ముఖ్యమైన రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించే లక్ష్యంతో మూడు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. నిజానికి యూపిఎ పదేళ్ల కాలంలో మహిళా బిల్లును అటకెక్కించారు. కానీ వారు ఇప్పుడు మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. గతంలోనే ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నిస్తున్నారు. నిజంగానే గత ఎన్నికల్లోనే ఈ చట్టం అమలు చేసి ఉంటే పేచీ వచ్చేది కాదు. కానీ మోడీ ప్రభుత్వం తన రాజకీయాలను తాను ప్రదర్శిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజనను 2029 సార్వత్రక ఎన్నికలలోగానే పూర్తి చేసేందుకే చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపుదలకు మోదీ ప్రభుత్వం పూనుకున్నది. 2011 జనాభా గణన ఆధారంగా డీలిమిటేషన్ అమలును ఈ మహిళా రిజర్వేషన్‌తో ముడిపెట్టారు. లోక్‌సభ సభ్యుల సంఖ్యను 543 నుంచి 816కు పెంచడం ద్వారా ప్రస్తుతం పురుషులు కలిగివున్న మొత్తం సీట్ల సంఖ్యను తగ్గించకుండానే 33 శాతం, అంటే ఇంచుమించు 273 సీట్లను మహిళలకు రిజర్వ్ చేసేందుకు నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి చేసేలా చట్టసవరణకు పూనుకున్నారు. అంటే మోడీ కూడా రాజకీయ ఎత్తుగడలతోనే ఉన్నారు. ఇలా చేయడం వల్ల పాతవారే ఎన్నికవుతారు. అలాగే కొందరి నియోజకవర్గాలు గల్లంతవుతాయి. అయితే మహిళలకు ఎప్పుడో చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కాల్సి ఉంది. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందనే మన చిరకాల నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ సందర్భం మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైనది. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో మాత్రం అందరికీ ఏకాభిప్రాయం ఉన్నా, డీ లిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని సభలో సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. అయితే అలా చేయకుంటే ఇప్పుడున్న సీట్లతోనే మహిళలకు సీట్లు సర్దుబాటు చేయడానికి ఏ రాజకీయ పార్టీ సిద్ధంగా లేదు. ఇదంతా ఒక ఎత్తయితే చట్టసభలో సభ్యుల పదవీకాలాన్ని నిర్దేశించాలి. ఎన్ని పర్యాయాలు ఎంపిలుగా ఉండాలో, ఎమ్మెల్యేలుగా ఉండాలో నిర్ణయించాలి. కొందరే నిరంతరాయంగా చట్టసభలకు పరిమితం అయ్యే విధానం పోవాలి. ఇది జరిగితే తప్ప భారతప్రజాస్వామ్యానికి అర్థం లేదు.

# సమాఖ్య పరిపక్వతకు డీలిమిటేషన్ పరీక్ష



భారతదేశం ఐదు దశాబ్దాల తర్వాత తొలి ప్రధాన డీలిమిటేషన్ ప్రక్రియ అంచున నిలిచిన వేళ, దక్షిణ రాష్ట్రాలు ఒక రాజకీయ సవాలును ఎదుర్కొంటున్నాయి. ఇది దక్షిణాదికి అన్యాయం అనిపించడం సహజం. రాజ్యాంగం ప్రకారం జనాభా మార్పులను ప్రతిబింబించేలా పార్లమెంటు నియోజకవర్గాలను కాలానుగుణంగా పునర్విభజించాలి. ఒక మనిషి ఒక ఓటు అనే సూత్రాన్ని ఇది నిర్ధారిస్తుంది. అయితే, 1971 జనగణన ఆధారంగా 1976 నుంచి అమల్లో ఉన్న సీట్ల స్థిరీకరణ (ఫ్రీజ్) 2026 తర్వాత జరిగే మలిదశ జనగణన వరకు కొనసాగనుంది. దీని వల్ల దక్షిణ రాష్ట్రాలు తమ జనాభా నియంత్రణ విజయాల ప్రభావం తో నష్టపోయేలా ఉన్నాయి. ఇప్పుడు ఈ ఫ్రీజ్ ముగియడంతో పాటు లోక్‌సభ సీట్ల సంఖ్యను 543 నుంచి సుమారు 800కి పెంచే ప్రతిపాదనలు వస్తున్న నేపథ్యంలో ప్రశ్న స్పష్టంగా నిలుస్తోంది. దక్షిణ భారతం నిజంగా డీలిమిటేషన్ దెబ్బను ఎదుర్కోవాల్సి వస్తుందా? ఇది దాని రాజకీయ ప్రగతిని దెబ్బతీస్తుందా? ఈ ఆందోళనకు ఆధారాలున్నాయి. తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి దక్షిణ రాష్ట్రాలు జాతీయ జనాభా నియంత్రణ విధానాలను కట్టుదిట్టంగా అమలు చేశాయి. వీటి మొత్తం ఫెర్టిలిటీ రేటు 1.4 నుంచి 1.8 మధ్యలో ఉండగా, ఇది జాతీయ స్థాయి 2.1 కంటే చాలా తక్కువ. జాతీయ సగటుతో పోలిస్తే కూడా ఇది దిగువే. మరో వైపు బీహార్, ఉత్తరప్రదేశ్ వంటి ఉత్తర రాష్ట్రాల్లో జనాభా వృద్ధి ఇంకా ఎక్కువగానే ఉంది. దేశ జనాభాలో సుమారు 20 శాతం మాత్రమే ఉన్న దక్షిణ భారతం, జాతీయ జిడిపిలో అసమానంగా ఎక్కువ వాటాను అందిస్తోంది. ఉదాహరణకు తమిళనాడు జనాభాలో 6.5 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, దేశ ఉత్పత్తిలో దాదాపు 8.4 శాతం వాటాను కలిగి ఉంది. అయినప్పటికీ, జనాభా ఆధారిత డీలిమిటేషన్ అమలైతే దక్షిణ రాష్ట్రాల లోక్‌సభ సీట్ల వాటా తగ్గే అవకాశం ఉంది. తమిళనాడు వంటి రాష్ట్రాలు కొన్ని సీట్లను కోల్పోవచ్చు; ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలు మరిన్ని సీట్లను పొందవచ్చు. ఇది జనాభా నియంత్రణలో విజయానికి శిక్ష అన్న భావనను కలిగిస్తోంది. దశాబ్దాలుగా దక్షిణ రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ, మహిళా విద్య, ఆర్థిక ఆధునీకరణ వంటి కేంద్రం ప్రోత్సహించిన లక్ష్యాలను విజయవంతంగా అమలు చేశాయి. ఇప్పుడు అదే విజయాలు రాజకీయంగా నష్టంగా మారుతున్నాయనే భావన కలుగుతోంది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ వంటి నేతలు దీనిని డొమిషియల్స్ ఖడ్గంగా పేర్కొంటూ, ముందంజలో ఉన్న రాష్ట్రాలను శిక్షిస్తూ, వెనుకబడిన రాష్ట్రాలకు ప్రోత్సాహం ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దక్షిణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పార్టీలకు అతీతంగా ఐక్యంగా నిలిచి నిరసన వ్యక్తం చేస్తున్నారు. లోక్‌సభలో ప్రతినిధిత్వం తగ్గితే జాతీయ విధానాలపై, కేంద్ర నిధుల కేటాయింపులపై, రాజ్యాంగ సవరణలపై కూడా ప్రభావం పడుతుందనే భయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే ప్రాంతీయ అసమానతలతో ఒత్తిడిలో ఉన్న సమాఖ్య వ్యవస్థలో ఇది ఉత్తర-దక్షిణ విభేదాలను మరింత పెంచే ప్రమాదం ఉంది. ాశ్రీంశీ =ఖుఁ - యుద్ధం చేసిన గాయం.. శిథిలమైన బాల్యం ాఁజవతీఅంవఎవత్ మరిన్ని కనుగొనండి టెక్ గాడ్జెట్స్ రాజకీయ పార్టీ సభ్యత్వం ఎడిటోరియల్ సేవలు అయితే, డీలిమిటేషన్‌ను పూర్తిగా శిక్షగా చూడడం రాజ్యాంగ సూత్రాలను విస్మరించడం అవుతుంది. జనాభా ఆధారంగా సమాన ప్రతినిధిత్వం ప్రజాస్వామ్యానికి మూలసూత్రం. ఉత్తరాది రాష్ట్రాలు ఇప్పటివరకు తమ జనాభాకు తగిన ప్రతినిధిత్వాన్ని పొందలేదని వాదన ఉంది. బీహార్, ఉత్తరప్రదేశ్ ఎంపిలు ప్రస్తుతం దక్షిణ రాష్ట్రాల ఎంపిల కంటే చాలా పెద్ద నియోజకవర్గాలను ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీనికి కారణమైన 1971 ఫ్రీజ్‌ను నిరవధికంగా కొనసాగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అవుతుంది. అందువల్ల లోక్‌సభ సీట్లను పెంచడం ఒక మధ్యంతర పరిష్కారంగా కనిపిస్తోంది. మొత్తం సీట్ల సంఖ్య పెరిగితే, దక్షిణ రాష్ట్రాలు తమ ప్రస్తుత సీట్లను కొనసాగించుకునే అవకాశం ఉంది, అదే సమయంలో ఉత్తర రాష్ట్రాలకు అదనపు ప్రతినిధిత్వం లభిస్తుంది. కేంద్రం కూడా దక్షిణ రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడుతామని సంకేతాలు ఇస్తోంది. ఇది వ్యావహారిక రాజకీయ పరిష్కారానికి దారితీసే అవకాశం ఉంది. అయితే, సీట్ల పెంపు ఒక్కటే సరిపోదు. నిజమైన సమాఖ్య సమతుల్యత కోసం మరిన్ని సంస్కరణలు అవసరం. జనాభాతోపాటు ఆర్థికాభివృద్ధి సూచికలు, వ్యక్తిగత ఆదాయం, మానవ అభివృద్ధి సూచికలు, పన్ను వాటా వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఒక సూచన ఉంది. మరోవైపు జనాభా ఆధారంగా కాకుండా రాష్ట్రాలకు సమాన ప్రతినిధిత్వం కలిగించే రాజ్యసభను మరింత బలపరచడం కూడా ఒక మార్గం. తద్వారా జనాభా నియంత్రణను ప్రోత్సహించేలా రాజ్యాంగ సవరణలు చేయడం ద్వారా ముందుగానే చర్యలు తీసుకున్న రాష్ట్రాలను శిక్షించకుండా ప్రోత్సహించవచ్చు. దక్షిణ భారతం అసలు బలం దాని ఆర్థిక చైతన్యంలో ఉంది. ఐటి కేంద్రాలు, తయారీ రంగం, నైపుణ్యంతో కూడిన కార్మికశక్తి ఈ రాష్ట్రాల సొంతం. రాజకీయ ప్రభావం కేవలం లోక్‌సభ సీట్లతో మాత్రమే నిర్ణయించబడదు. మంచి పాలన, పెట్టుబడులను ఆకర్షించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం వంటి అంశాలు కూడా ప్రభావితాంశాలు. అయితే డీలిమిటేషన్ దక్షిణ రాష్ట్రాల రాజకీయ ప్రగతిని దెబ్బతీస్తుందనే వాదనలో వాస్తవం లేదు. దక్షిణ రాష్ట్రాల ప్రభావం ఎప్పుడూ వారి అభివృద్ధి నమూనా ద్వారానే వచ్చింది. ఆర్థిక స్వయం సమృద్ధి, సమాఖ్య ఆర్థిక సంస్కరణలు – పన్నుల పంపిణీ, జిఎస్‌టి పరిహారం, రాష్ట్ర స్వయంప్రతిపత్తి –ఇవి మరింత బలోపేతం అయితే, లోక్‌సభ సీట్లలో తాత్కాలిక మార్పులు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. మొత్తానికి, డీలిమిటేషన్ అనేది విపత్తు కాదు, రాజకీయ కుట్ర కూడా కాదు. ఇది ఒక రాజ్యాంగ అవసరం. ఇది భారత సమాఖ్య పరిపక్వతకు ఒక పరీక్ష. కేంద్రం పారదర్శకంగా దక్షిణ రాష్ట్రాలతో చర్చలు జరిపి, మహిళా రిజర్వేషన్ అమలు చేయడంతోపాటు సీట్ల విస్తరణ చేపట్టి, ఏ రాష్ట్రానికి కూడా అన్యాయం జరగకుండా చూడాలి. దక్షిణ రాష్ట్రాలు కూడా భావోద్వేగాలకే పరిమితం కాకుండా నిర్మాణాత్మక సూచనలు చేయాలి. డీలిమిటేషన్ రూపంలో దక్షిణ భారతం శిక్షను ఎదుర్కొనడం కాదు ఒక సవాలును ఎదుర్కొంటోంది. సమానత్వంతో, దూరదృష్టితో దీనిని నిర్వహిస్తే, ఇది విభేదాలకు దారి తీసే అంశంగా కాకుండా సమాఖ్యను మరింత పటిష్టవంతంగా తీర్చిదిద్దుతుంది. భారత ప్రజాస్వామ్యం గతంలో ఎన్నో పరీక్షలను జయించింది. ఈ సవాలును కూడా విజయవంతంగా అధిగమించాల్సిన అవసరం ఉంది. అది దక్షిణానికి నష్టం కలిగించకుండా.

## విపక్షాల ఐక్యతకు పరీక్షా కాలం

### మహిళా బిల్లుపై పరస్పర విరుద్ధ వాదనలు

### ఎన్నికల ప్రచారంలో బిజీగా టిఎంసి ఎంపిలు

న్యూఢిల్లీ : పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల నేపథ్యంలో విపక్ష కూటమిలో విభేదాలు బయటపడుతున్నట్లు తెలుస్తోంది. అలాగే వారి మధ్య ఐక్యత లేదని స్పష్టం అవుతోంది. బిల్లును వ్యతిరేకిస్తే తమకు పుట్టగతులు ఉండవన్న భయం కూడా వారిని వెన్నాడుతోంది. పార్లమెంట్‌లో ఈ కీలక బిల్లులపై ఓటింగ్‌కు ముందు జరిగిన సమావేశంలో వివిధ పార్టీలు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయడమే దీనికి కారణం. కేంద్రం తీసుకొస్తున్న ఈ బిల్లుల ద్వారా లోక్‌సభ, అసెంబ్లీలలో మహిళలకు రిజర్వేషన్ అమలును వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే.. ఈ పక్రియను డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడంపై విపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అందరూ పార్లమెంట్‌కు హాజరుకావడం కష్టమవుతోందని ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యురాలు సాగరికా ఘోష్ తెలిపారు. అయితే.. టీఎంసీ వైఖరిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. విపక్ష ఎంపీలు ఓటింగ్‌కు హాజరు కాకపోతే అది ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినట్లే అవుతుందని హెచ్చరించినట్టు సమాచారం. అన్ని పార్టీలు తప్పనిసరిగా హాజరై బిల్లును వ్యతిరేకించాలని ఆయన కోరారు. ఇదిలా ఉండగా.. తమిళనాడులోనూ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నప్పటికీ డీఎంకే ఎంపీలు పూర్తి స్థాయిలో హాజరవుతారని ఆ పార్టీ ప్రతినిధి టీఆర్.బాలు స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము వ్యతిరేకం కాదని కొందరు విపక్ష నేతలు ఇప్పటికే తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఏది ఏమైనా మహిళా రిజర్వేషన్ బిల్లు రాజకీయంగా కొత్త సమీకరణాలకు దారితీస్తుండగా.. విపక్ష ఐక్యతకు ఇది పరీక్ష కాలంగా మారింది. మహిళల రిజర్వేషన్ల అమలు, నియోజకవర్గ పునర్విభజన బిల్లులపై కాంగ్రెస్ నేత సోనియా గాంధీ తాజాగా స్పందించారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు స్పందిస్తూ తమ పార్టీ వైఖరిని ముందే తెలియజేశామని అన్నారు. ఈ విషయంలో అదనంగా తాను చెప్పాల్సిందేమీ లేదని పేర్కొన్నారు.ఇందుకు సంబంధించిన బిల్లులను గురువారం కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్‌వాల్, హోం మంత్రి అమిత్‌షా లోక్‌సభ ముందుకు తీసుకొచ్చారు. 131వ రాజ్యాంగసవరణ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను మంత్రి మేఘ్‌వాల్ ప్రవేశపెట్టగా, కేంద్రపాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాలకు సంబంధించిన బిల్లును అమిత్ షా సభ ముందు పెట్టారు. బిల్లులను అనుమతించాలా? వద్దా? అన్న అంశంపై ఓటింగ్ జరగ్గా మెజారిటీ సభ్యులు అనుకూలంగా ఓటు వేశారు.


## వేసవి రద్దీకి అనుగుణంగా రైళ్లు

### అనంత మీదుగా యశ్వంతపూర్-జల్పైగురి మధ్య రెండు ట్రైన్స్

అనంతపురం,ఏప్రిల్16 : వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని అనంతపురం మీదుగా యశ్వంతపూర్–జల్పైగురి మధ్య రెండు ట్రిప్పుల ప్రత్యేక రైలు నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. యశ్వంతపూర్–న్యూ జల్పైగురి ప్రత్యేక రైలు (నం. 06567) ఈనెల 17, 24 తేదీల్లో (శుక్రవారాల్లో) యశ్వంతపూర్‌లో ఉదయం 7 గంటలకు బయలుదేరి మూడోరోజు సోమవారం ఉదయం 7 గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం.06568) ఈనెల 20, 27 తేదీల్లో (సోమవారాల్లో) న్యూ జల్పైగురి స్టేషన్‌లో ఉదయం 8.30కి బయలుదేరి మూడో రోజైన గురువారం ఉదయం 9.55 గంటలకు బెంగళూరు కంటోన్మెంటు స్టేషన్‌కు చేరుకుంటుందన్నారు. ఈ రైలు యల్హంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుత్తి, డోన్, నంద్యాల, మార్కాపూర్ రోడ్, నరసరావుపేట, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, కొత్తవలస, విజయనదరం, శ్రీకాకుళం రోడ్డు, పలాస, బ్రహ్మపూర్, బాలుగావ్, ఖుర్దా రోడ్, భువనేశ్వర్, కటక్, జాజ్‌పూర్ కెయోంజహార్ రోడ్, భద్రక్, ఖరగ్‌పూర్, అందుల్, డాన్కుని, బర్ధమాన్, బోల్పూర్ (శాంతినికేతన్), రాంపూర్ హట్, న్యూ ఫరక్కా, మాల్డా టౌన్, కిష్ణగంజ్ స్టేషన్ల మీదుగా వెళు తుందన్నారు. ప్రయాణికుల రద్దీ నియంత్రణకు యశ్వంతపూర్–సహార్స మధ్య వయా గుత్తి మూడు ట్రిప్పుల ప్రత్యక వీక్లీ రైలును నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. సహార్స– యశ్వంతపూర్ ప్రత్యేక రైలు (నం. 05551)ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకూ గురువారాల్లో రాత్రి 10.25 గంటలకు సహార్సలో బయలుదేరి రెండు రోజుల తర్వాత శనివారం రాత్రి 10.30కి యశ్వంతపూర్‌కు చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 05552) ఈ నెల 19 నుంచి మే 3వ తేదీ వరకూ ఆదివారాల్లో ఉదయం 7 గంటలకు యశ్వంతపూర్‌లో బయలుదేరి రెండు రోజుల తర్వాత మంగళవారం ఉదయం 11 గంటలకు సహార్సకు చేరుతుందన్నారు.

## ధ్యానయోగం.. దైవమార్గం

ఆలోచనా ప్రవాహాన్ని ఒక ప్రత్యేకమైన వస్తువు మీద గానీ, ఒక భావం మీద గానీ,అవిచ్ఛిన్నమైన తైలధారగా స్థిరంగా ఉంచగలిగితే దానిని 'ధ్యానం' అంటారు.ధ్యానమంటే మనసు లోతును కొలిచే సాధనంగా నిర్వచిస్తారు తాత్త్వికులు. ఆలోచనల వెనుక అంతర్నిహితంగా దాగిఉన్న శక్తిని పరిశీలించటమే ధ్యాన లక్ష్యం. మరి ఈ ఆలోచనల వెనుక ఉన్నది ఏమిటి? అసలు ఎటువంటి ఆలోచనలు లేని మనసును ఊహించగలమా? ఎప్పుడూ మంచి చెడులు, తప్పు ఒప్పులనే పరస్పర విరుద్ధాలైన ద్వంద్వాల చుట్టూ పరిభ్ర మించే ఈ మనసు వెనుక ఉన్నది ఏమిటి? మనసును శోధించటం ద్వారా ఆలోచనలను పరిష్కరించటం, సమాధానపరచటం.. ఇదే ధ్యానం. క్రమక్రమంగా ధ్యానంలో పురోగమిస్తూ ఉన్నత స్థాయిని అందుకున్నప్పుడు ఈ మనసు మనం అనుకున్నంత చెడ్డదేమీ కాదని అవగతమవుతుంది. ధ్యానం సిద్ధించినప్పుడు మనసు నుంచి విషయవాసనలన్నీ తొలగిపోతాయి. అప్పుడు మనసు శుద్ధమై ఆధ్యాత్మిక పరిధిలోకి వస్తుంది. 'ధ్యానం చేసేవారికి దేహాభిమానం తొలగుతుంది. భగవంతుని సాక్షాత్కారం కలుగుతుంది. ఈ జన్మలోనే ముక్తిని పొందుతారు' అంటోంది వేదాంత పంచదశి. హృదయంలో బొటనవేలు పరిమాణంలో ఆత్మ ఉందని కఠోపనిషత్తు చెబుతుంది. నిరాకార నిర్గుణ పరమాత్మ ధ్యానం ఈ హృదయంలో చేయాలి. ఈ హృదయాకాశంలో జ్యోతిని పరమాత్మగానూ, ఆ జ్యోతి మధ్యలో ఉన్న చిన్న జ్యోతిని తన ఆత్మగానూ ధ్యానించాలని స్వామి వివేకానంద ఉద్బోటించారు. అలాంటి మహాత్ములు ఆత్మ, పరమాత్మలు ఒకటని చెప్పారు. అందుకే ఏకత్వాన్ని ధ్యానించాలి. హృదయాకాశంలో ద్వాదశ దళాల కమలంపై ఇష్టదేవత చిన్మయమూర్తి ఆసీనుడై ఉన్నట్లుగా భావించి ధ్యానించాలి.



ఆధ్యాత్మికం

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడానికి

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

● రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కలిసి కట్టుగా పని చేయాలి ● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ● మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సహా పలు సంక్షేమ పథకాల అమలు ● ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజల సూచనలతో మెరుగైన పాలన





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు చేరవేయడానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజల సూచనలతో మెరుగైన పాలన, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సహా పలు సంక్షేమ పథకాల అమలు అమలవుతున్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు.గురువారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని ఎంబీ గార్డెన్స్ లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలన పేరిట పాలన కొనసాగుతుందని, ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పింఛన్లు, గృహ జ్యోతి, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, ఇందిరా మహిళా శక్తి పేరిట వడ్డీ లేని రుణాలు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజల నుండి సూచనలు స్వీకరించి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ వార్డుల్లో ప్రజలకు ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికమవు తున్నాయని పేర్కొన్న కలెక్టర్, తీవ్రవాద దాడులు లేదా ఘోర రోగాల కంటే రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు ఎక్కువగా ఉండటం



ఆందోళనకరమని అన్నారు. ప్రమాదాల నియంత్రణకు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం "ఏరైవ్–ఏలైవ్" కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణ, ఓవర్ స్పీడింగ్ తగ్గించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వంటి ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌లోపు బాధితులను ఆసుపత్రికి తరలిస్తే రహ వీర్ పథకం కింద రూ.25,000 ప్రోత్సాహకం అందిస్తామని, అలాగే బాధితులకు సమీప ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు మార్గదర్శనం

● టైమ్ స్కూల్‌లో అవగాహన కార్యక్రమం...



**నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 16, (ది క్రైమ్ న్యూస్):** నల్లగొండ జిల్లా హాలియా పట్టణంలోని టైమ్ స్కూల్లో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల పాలన కార్యక్రమంలో భాగంగా ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ నియమాలపై విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్సై. సాయి ప్రశాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ సతీష్ రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్లనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎస్సై. సాయి ప్రశాంత్ మాట్లాడుతూ రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గమనించడం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపకూడదని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, సమాజానికి కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్ సేఫ్టీపై లేఖా రచన, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని తమ ఆలోచనలు వ్యక్తం చేశారు. అదనంగా, రోడ్డు భద్రతను ప్రోత్సహించేందుకు పాఠశాల బస్సు డ్రైవర్లకు హెల్మెట్లు పంపిణీ చేశారు. హెల్మెట్ వినియోగం ప్రాణరక్షణలో కీలకమని అవగాహన కల్పించారు. పాఠశాల డైరెక్టర్లు మంద నరేందర్ రెడ్డి, కత్తి కోటి రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు సామాజిక బాధ్యతలపై అవగాహన కలిగి ఉండటం అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను పాటించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



# సిబియస్ఈ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పారమిత విద్యార్థుల ప్రభంజనం

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్16(ది క్రైమ్ న్యూస్):** సెంట్రల్ బోర్డు సి.బి.ఎస్.ఈ విడుదల చేసిన పదవ తరగతి సిబిఎస్సి వార్షిక ఫలితాల్లో స్థానిక నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాల, పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఇట్టి ఫలితాలలో ఆప్షనల్ సబ్జెక్టులు కాకుండా,మెయిన్ సబ్జెక్టులలో 500 మార్కులకు 492 మార్కులతో చెన్న శ్రీశాంత్ జిల్లా లో మొదటి స్థానం సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.గోపికృష్ణ తెలిపారు.. ఈ ఫలితాల్లో మొత్తం 347 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 100 శాతం ఉత్తీర్ణతో పారమిత విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిశీచారని వీరిలో యం. శ్రీ వర్షిణి 487, కె. అగస్త్య 486, యం. పంజ్వాని 485, గంప సహస్ర 485, యం. రాహుల్ 485 , సి. హెచ్. వెంకట మోక్షిత్ 485, దియా బుల్డాక్ 483 , యం. సాయి అక్షర 481, యం. డి. అబ్దుల్ అరహాన్ లతీఫ్ 481, పి. రిధి 480 సాదించగా, సబ్జెక్టుల వారీగా 100 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు గణితం లో 3, ఆంగ్లం లో 2, తెలుగు లో 17 , సామాన్య శాస్త్రం లో 1, సాంఘీక శాస్త్రంలో 99 శాతం మార్కులు 4 గురు విద్యార్థులు సాధించారు.పారమిత విద్యాసంస్థలలో నైపుణ్యాలకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను అన్నిరంగాలలో తీర్చిదిద్దడం జరుగుతుంది. ఈ పద్ధతిలో ఎక్కడా కూడా అధిక మార్కులు సాధించడానికి విద్యార్థులను బట్టి విధానానికి ప్రోత్సహించడం జరగదు. అత్యధిక విద్యార్థులు అత్యుత్తమ శాతాలతో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డా.ఇ. ప్రసాద రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు



ప్రసూన,అనుకర్ రావు, వినోదరావు, రశ్మిత, రాకేష్, వి.యు. ఎం. ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాధ్యాయులు పి.గోపికృష్ణ సమన్వయకర్తలు రవీంద్ర పాత్రో, నాగరాజు, రాము, ఉపాధ్యాయలు పాల్గొన్నారు. పాఠశాలకు ఉత్తమ సహకారాన్నందిచిన తల్లిదండ్రులకు చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాద రావు కృతజ్ఞతలు తెలియజేశారు.



# సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో నల్గొండ జిల్లా టాపర్‌గా నడ్డి జతిన్ యాదవ్



**నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 16, (ది క్రైమ్ న్యూస్):** సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాల్లో నల్గొండ జిల్లా, అనుముల మండలం హాలియా పట్టణానికి చెందిన నడ్డి జతిన్ యాదవ్ అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా టాపర్‌గా నిలిచాడు. తల్లిదండ్రులు నడ్డి బాలరాజ్, అంజలి దంపతులకు ఇది గర్వకారణంగా నిలిచింది. మొత్తం 500 మార్కులకు గాను 493 మార్కులు సాధించిన జతిన్ యాదవ్, తన ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నాడు. నార్కెట్‌పల్లి లోని శ్రీ విద్యాపీఠ్ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన ఆయన అన్ని విషయాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిభ చాటుకున్నాడు. చదువుతో పాటు క్రీడలలోనూ రాణిస్తున్న జతిన్ యాదవ్, పలు పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచాడు. అతని ఈ విజయానికి గురువుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణమని పేర్కొంటూ వారికి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, స్నేహితులు జతిన్ యాదవ్‌ను అభినందించారు.

# సొంత గ్రామస్తులచే కార్పొరేటర్ బాలసాని తిరుపతి గౌడ్‌కి ఘన సన్మానం



**సుల్తానాబాద్, ఏప్రిల్ 16(ది క్రైమ్ న్యూస్):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 59వ డివిజన్ కార్పొరేటర్‌గా ఎన్నికైన బాలసాని తిరుపతి గౌడ్‌ని ఆయన సొంత గ్రామమైన సుల్తానాబాద్ మండలం సుద్దాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుద్దాల గ్రామ పంచాయతీ ఒకటో వార్డు సభ్యులు ముత్యాల శ్రీనివాస్, ముఖ్య నాయకులు ఓజ్జగట్టయ్య, బాలసాని సదయ్య, మరియు దూడం శ్రీనివాస్ , తిరుపతి గౌడ్ ని శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న తిరుపతి గౌడ్ కార్పొరేటర్‌గా గెలవడం చాలా సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో 59వ డివిజన్, పరిసర ప్రాంతాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని వారు ఆకాంక్షించారు. తమ గ్రామ బిడ్డ ప్రజాసేవలో ఉన్నత శిఖరాలకు చేరుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

**మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ**





**సుల్తానాబాద్, ఏప్రిల్ 15(ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, పట్టణ , మండల పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల మరమ్మతులు, తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎంపీడీఓ దివ్య దర్శన్ రావు, సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్ర కుమార్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, మండల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త కోర్టు ప్రారంభంతో ప్రజలకు వేగవంతమైన న్యాయ సేవలు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల
- నేడు వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవం....

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు నూతనంగా ఏర్పాటు చేయబడిన సందర్భంగా, శుక్రవారం నేటి ఉదయం 9.30 గంటలకు వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబడనుందని ప్రధాన జిల్లా సెషన్స్ న్యాయమూర్తి సునీత కుంచాల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలిశెట్టి లక్ష్మీ నారాయణ (పెద్దపల్లి అడ్మినిస్ట్రేటివ్ జడ్జి) ముఖ్య అతిథిగా వర్చువల్ విధానంలో కోర్టును ప్రారంభించనున్నారని, ఇతర గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ నూతన కోర్టు ప్రారంభంతో ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా, వేగవంతంగా అందుబాటులోకి వస్తాయని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రమాదాల్లో గోల్డెన్ అవర్ అత్యంత కీలకం

## ● పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** ప్రమాదాల్లో గోల్డెన్ అవర్ అత్యంత కీలకం అని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి తెలిపారు. గురువారం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ఎస్.ఐ రమేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ బి. రామ్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రమాదాల అనంతరం తక్షణ వైద్య సహాయం ప్రాముఖ్యతపై దృష్టి సారించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని వివరించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్ అత్యంత కీలకమని, ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంటలో సరైన వైద్యం అందితే ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. వైద్య సిబ్బంది వేగవంతమైన స్పందన, అత్యవసర చికిత్స అందించడం, బాధితులను సమయానికి రిఫర్ చేయడం వంటి అంశాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల తీవ్రతను తగ్గించడంలో ట్రాఫిక్ నియమాల పాటింపు అత్యవసరమని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మితిమీరిన వేగం నివారణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే విషయాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ విషయంలో వైద్య సిబ్బంది కూడా ప్రజలకు సూచనలు ఇవ్వడం ద్వారా సమాజంలో చైతన్యం తీసుకురావాలని కోరారు. సబఇన్‌స్పెక్టర్ రమేష్, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది పరస్పర సహకారంతో రోడ్డు ప్రమాదాల సమయంలో సమర్థవంతంగా స్పందించే విధానాలపై చర్చించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్, వైద్య విభాగాల మధ్య సమన్వయం ఎంత ముఖ్యమో వివరించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నియమాలు పాటించడం ద్వారా మాత్రమే ప్రమాదాలను నివారించవచ్చని, సమాజంలోని ప్రతి వర్గం కలిసి పనిచేస్తే అరైవ్ అలైవ్ లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎమ్.ఓ, ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, సబఇన్‌స్పెక్టర్ రమేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, సుమారు 80 మంది వైద్య సిబ్బంది హాజరయ్యారు.

# ఈనెల 20న జగిత్యాలలో కెసిఆర్ బహిరంగ సభ....

● రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పే మహాసభను విజయవంతం చేయాలి ● మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు తలపెట్టిన ఈనెల 20న జగిత్యాలలో జరగబోయే కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పెద్దపల్లి పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని సూచించారు. కేసీఆర్ సభ రాష్ట్ర రాజకీయాలలో కీలక మలుపు తిప్పే సభగా నిలుస్తుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఈ సభ వేదికగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. అందువల్ల పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్, కౌన్సిలర్ వెన్నం సుజాత -రవీందర్, మాజీ ఎంపీపీలు సంపత్ యాదవ్, స్రవంతి మోహన్ రావు, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, పిఎసిసి మాజీ చైర్మన్ సందీప్ రావు, ఓదెల మండల అధ్యక్షుడుద ఐరెడ్డి వెంకట్ రెడ్డి, బోయిని రాజమల్లు, మాజీ కౌన్సిలర్ పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, గోపి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం అధ్యక్ష నూతన కార్యవర్గ ప్రమాణాస్వీకార మహోత్సవం

- కుల సంఘాల్లో సభ్యుల ఐకమత్యం, ఏకాభిప్రాయం చాలా ప్రధానం - నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు





**కరీంనగర్ టౌన్, ఏప్రిల్16(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ లో శుక్రవారం రోజున భగత్ నగర్ పెద్దమ్మ దేవాలయ ఆవరణలో పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్ష నూతన కార్యవర్గ ప్రమాణాస్వీకార మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సంఘం కార్యవర్గ సభ్యులకు డిప్యూటీ మేయర్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ను సంఘ సభ్యులు శాలువాలతో గౌరవంగా సన్మానించారు. ఈ సంధర్భంగా డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ పట్టణ ముదిరాజ్ సంఘం బలోపేతానికి సంఘ సభ్యులు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ముదిరాజ్ సామాజిక వర్గం ఐక్యంగా ఉండి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. సంఘం బలోపేతానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి సంఘంలో ఐకమత్యం, ఏకాభిప్రాయం చాలా ముఖ్యమైందని అన్నారు. సంఘ సభ్యుల ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీస్కోని సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. పెద్దమ్మ తల్లి దయతో రాజకీయంగా అనుకూలత లబించిందని అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. గతంలో పెద్దమ్మ తల్లి దేవాలయంలో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణంకు 30 లక్షల నిధులు కేటాయించి, నిర్మాణం చేపట్టామని తెలిపారు. సంఘం సభ్యుల కోరిక మేరకు అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణం పనులను పూర్తి చేసేందుకు మా వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముదిరాజ్ కులస్తుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి నూతన కార్యవర్గం అంకితభావంతో పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు చొప్పరి జయశ్రీ వేణు, పొన్నం లక్ష్మీమొండయ్య ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోలకాని నర్సయ్య, ప్రధాన కార్యదర్శి పండగ నాగరాజు, గౌరవ అధ్యక్షులు పిట్టల లింగయ్య, నర్సయ్య, ఉపాధ్యక్షులు కంకటి కనకయ్య, కీర్తి అంజయ్య, రాగిళ్ళ లక్ష్మణ్, కార్యదర్శులు మహెంధర్, రాజయ్య, కనకచంద్రం, శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారిశక్తి వందన్ పాదయాత్ర

- మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా బీజేపీ నేతల కృతజ్ఞతలు




**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును ప్రవేశపెడుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీకి, బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నారిశక్తి వందన్ పాదయాత్ర నిర్వహించారు. చందానగర్ డివిజన్ మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహం నుంచి బి.హెచ్.ఈ.ఎల్ చౌరస్తా వరకు జరిగిన ఈ పాదయాత్రలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ అంశాన్ని ఎన్నో సంవత్సరాలుగా ఇతర పార్టీలు కేవలం మాటలకే పరిమితం చేశాయని, కానీ దాన్ని అమలు చేయడానికి ధైర్యం చూపిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీయేనని కొనియాడారు. మహిళలను గౌరవించే దేశమే నిజమైన అభివృద్ధిని సాధిస్తుందని పేర్కొన్నారు. నారీ శక్తి వందన్ అధినియం కేవలం ఒక చట్టం మాత్రమే కాదని, కోట్లాది మహిళల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపమని తెలిపారు. ఈ బిల్లుతో భారత రాజకీయాల్లో కొత్త యుగానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పార్లమెంట్‌లో మహిళల ప్రాతినిధ్యం సుమారు 14 శాతం మాత్రమే ఉందని, రాబోయే లోక్‌సభ ఎన్నికల నాటికి 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలనే స్పష్టమైన లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ చట్టం ద్వారా లోక్‌సభలో మహిళలకు భారీగా అవకాశాలు కల్పించబడతాయని, ఎస్సీ, ఎస్టీ మహిళలకు కూడా రిజర్వేషన్‌లో భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. మహిళలు చట్టసభల్లో ఉంటే మహిళలపై జరిగే నేరాలపై కఠినమైన చట్టాలు రావడంతో పాటు న్యాయవ్యవస్థలో వారికి త్వరితగతిన న్యాయం అందుతుందని అభిప్రాయపడ్డారు. మహిళా సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బేటీ బచావో బేటీ పడావో, సుకన్య సమృద్ధి యోజన, ఉజ్వల యోజన, ఆవాస్ యోజన వంటి పథకాలు మహిళల అభివృద్ధికి దోహదపడుతున్నాయని చెప్పారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో మహిళలను శక్తివంతం చేయడం ద్వారానే వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, సీనియర్ నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రవీంద్రరావు, వసంత్ యాదవ్, పద్మ, రాధాకృష్ణ యాదవ్, అనిల్ గౌడ్, లలిత రెడ్డి, విజయలక్ష్మి, కాంచన కృష్ణ, గోవర్ధన్ గౌడ్, జితేందర్ మహేష్ యాదవ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## నోయిడా కార్మికులపై నిర్బంధం అన్యాయం: సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

- సుల్తానాబాద్ కెనాల్ వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన
- కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని డిమాండ్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 16(ది క్రైమ్ న్యూస్):** గ్రేటర్ నోయిడా, గురుగ్రామ్ పారిశ్రామిక ప్రాంతాల్లో గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులకు మద్దతుగా, ప్రభుత్వం చేస్తున్న అణచివేత చర్యలను నిరసిస్తూ సుల్తానాబాద్ కెనాల్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ.. న్యాయమైన వేతనాల కోసం, చట్టబద్ధమైన సౌకర్యాల కోసం పోరాడుతున్న కార్మికులపై ఉత్తరప్రదేశ్, హర్యానా బిజెపి ప్రభుత్వాలు అణచివేత చర్యలకు పాల్పడటం దుర్మార్గమన్నారు. రోజుకు 13 గంటలు పని చేయించుకుంటూ, కేవలం ?10,000 నుండి ?12,000 వేతనం మాత్రమే ఇస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. కార్మికులకు కనీస వేతనం ?26,000 చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కడుపు కాలిన కార్మికులు రోడ్డెక్కితే తప్పుడు ప్రచారాలు చేస్తూ, ఇప్పటికే 400 మంది కార్మికులను, సిఐటియు నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా కార్మికులపై మగ పోలీసుల చేత భౌతిక దాడులు చేయించడం ప్రభుత్వాల నిరంకుశత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. తక్షణమేకార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, గుమస్తాల సంఘం అధ్యక్షులు మాతంగి రాజమల్లు, బండారి స్వామి, కల్లేపల్లి ప్రసాద్, వీరగోని కిరణ్, రాజమౌళి, శీను, ప్రశాంత్, సంపత్, శంకర్, సదయ్య, రవీందర్, ఎల్లయ్య, దుర్గయ్య, రమేష్, గణేష్, రాకేష్, విలాస్, అబ్బాస్, సుధాకర్‌రావు,లక్ష్మణ్, కుమార్, మల్లేష్,యాకూబ్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనప్రియ వెస్ట్ సిటీ కాలనీ నూతన కార్యవర్గ సభ్యుల భేటీ



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మియాపూర్ డివిజన్ పరిధిలోని జనప్రియ వెస్ట్ సిటీ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు గురువారం మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ని వారి నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేసిన ఉప్పలపాటి శ్రీకాంత్, కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనప్రియ వెస్ట్ సిటీ కాలనీ అభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక వసతుల కల్పన కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కాలనీలో ఉన్న చిన్నా పెద్ద సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గ సభ్యులు కాలనీ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, సమస్యలపై స్పందిస్తూ, సమిష్టిగా పనిచేసి కాలనీని ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేసి, అభివృద్ధికి పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మూర్తి, మహేష్ కుమార్, గోవర్ధన్, రామలింగం గౌడ్, బ్రహ్మాచారి, నర్సింలు, శంకర్ రావు, శ్రీకాంత్, శర్మ, హరికృష్ణ రెడ్డి, బాబు, శ్రీనివాస్, రామలింగం, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల గదులకు తాళాలు..... ఇద్దరిపై కేసు నమోదు

**ఇల్లంతకుంట, ఎప్రిల్16, (ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల ప్రభుత్వ పాఠశాలలోని మూడు తరగతి గదులు, భోజనశాలకు తాళం వేసి విద్యార్థులు, ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేసిన మాజీ సర్పంచ్ కేతిరి అనసూయ ఆమె భర్త వెంకట నరసింహారెడ్డిపై ప్రధానొపాధ్యాయుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

## ప్రభుత్వ జాయింట్ సెక్రటరీగా పరికిపండ్ల...చెంజర్లలో సంబరాలు



**మానకొండూర్, ఎప్రిల్ 16(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం చెంజర్లలో భారత ప్రభుత్వ జాయింట్ సెక్రటరీగా ఆలయ ఫౌండేషన్ చైర్మన్ పరికిపండ్ల నరహరి నియామకం పట్ల పోటు రజినీకాంత్ ఆధ్వర్యంలో కేకును కోసి మిఠాయిలు పంచి గ్రామస్తులు సంబరాలు జరుపుకున్నారు. రజినీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.... మధ్యప్రదేశ్ లో విధులు నిర్వహిస్తున్నా పుట్టిన గడ్డపై మమకారంతో ఆలయ ఫౌండేషన్ ద్వారా గ్రామాల్లో ఉచిత వైద్యం, యువతకు ఉపాధి కల్పనతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న నరహరి సేవలను గుర్తించిన బారత ప్రభుత్వం కేంద్రంలో కీలక అధికారిగా నియమించడం ఎంతో గర్వంగా ఉందంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. నరహరిని తమ గ్రామానికి ఆహ్వానించే ఆలోచనలో ఉన్నామని త్వరలోనే ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ హోదాలో నరహరి చెంజర్లకు రానున్నట్లు రజినీకాంత్ రెడ్డి తెలిపారు. పంచాయితీ పాలకవర్గ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు సంబరాల్లో పాల్గొన్నారు.

# అతివేగం ఆపై నిర్లక్ష్యపు డ్రైవింగ్.....

● ట్రాఫిక్ నియమాలు పాటించని మూలంగానే రోడ్డు ప్రమాదాలు: డీసీపీ భూక్య రామ్ రెడ్డి ● "అరైవ్ - అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం







**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ట్రాఫిక్ నియమాలు పాటించని మూలంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి పట్టణంలోని ఆర్.కే ఫంక్షన్ హాల్‌లో గురువారం పెద్దపల్లి రూరల్ ఎస్సై బి. మల్లేష్ ఆధ్వర్యంలో "అరైవ్ - అలైవ్" రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్ రెడ్డి, ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, మితిమీరిన అతి వేగం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా మాత్రమే ప్రమాదాలను తగ్గించవచ్చని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువతలో బాధ్యతాయుత డ్రైవింగ్ అలవాట్లు పెంపొందించడం అత్యవసరమని పేర్కొన్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ యొక్క ప్రాముఖ్యతను వివరించి, రోడ్డు పై పరిసరాలను గమనిస్తూ ఇతరుల పొరపాట్లను కూడా ముందుగానే అంచనా వేసుకుని జాగ్రత్తగా వాహనం నడపడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. అలాగే హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం నివారించడం వంటి ప్రాథమిక భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అధికారులు మితిమీరిన వేగం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలు ప్రాణాలకు ప్రమాదకరమని హెచ్చరించారు. కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రతి ఒక్కరు ఈ అవగాహనను ఇతరులకు చేరవేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ (ఓత్) చేయించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం, మితిమీరిన వేగాన్ని నివారించడం, ఇతరులకు కూడా అవగాహన కల్పించడం వంటి అంశాలపై కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖ, ప్రభుత్వ విభాగాలు, ప్రజలు, యువత మధ్య సమన్వయం పెంపొందించి, రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడం లక్ష్యంగా చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపీడీఓ, ఎంఏఓ, సంబంధిత శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు, యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ చెరువు సుందరికరణ పనుల పురోగతిని పరిశీలించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులను గురువారం పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. రూ. 2 కోట్ల 74 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న ఈ పనుల్లో భాగంగా చెరువులోకి మురుగు నీరు చేరకుండా మళ్లింపు (యూజీడీ) పైప్‌లైన్ నిర్మాణం, అలాగే చెరువు సుందరీకరణ పనులను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులో కలుషిత నీరు చేరకుండా చేపడుతున్న డ్రైనేజీ మళ్లింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న పైప్‌లైన్ నిర్మాణ పనులకు వేగం పెంచి, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. చెరువు చుట్టుపక్కల కాలనీల నుండి వచ్చే మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పనులను నిర్వహించాలని పేర్కొన్నారు. చెరువును సస్యశ్యామలంగా, ఆహ్లాదకర వాతావరణంతో అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు ఉపయోగకరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. సుందరికరణ పనుల్లో భాగంగా చెరువు కట్ట బలోపేతం, అలుగు మరమ్మత్తులు, యూజీడీ పైప్‌లైన్ నిర్మాణం, ఫెన్సింగ్ ఏర్పాటు, వాకింగ్ ట్రాక్ నిర్మాణం వంటి పనులు చేపడుతున్నామని వెల్లడించారు. పనులు ప్రణాళికాబద్ధంగా, నాణ్యతతో పూర్తిచేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. చెరువులో పేరుకుపోయిన మురుగు, చెత్త కారణంగా దోమల పెరుగుదలతో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ఇప్పటికే చెరువును శుభ్రపరిచే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో తామర పువ్వులతో చెరువును అందంగా తీర్చిదిద్దుతూ, కలుషితం కాకుండా సంరక్షిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని చెరువులను సుందరీకరించి, కబ్జాలకు గురికాకుండా పూర్తి స్థాయిలో రక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఈఈ రామకృష్ణ, డిఇ వీరారెడ్డి, ఏఈ సర్వేషం, నాయకులు నాయి నేనీ చంద్రకాంత్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జిల్లా గణేష్, మారేళ్ల శ్రీనివాస్, ఎం.డి. ఇబ్రహీం, కాశినాథ్ యాదవ్, గుడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించిన సిఐ రామ్ నర్సింహారెడ్డి





**ధర్మపురి, ఎప్రిల్ 16, (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా గురువారం ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని ఆటో డ్రైవర్లకు, కారు డ్రైవర్లకు, గూడ్స్ వాహనాల డ్రైవర్ల అందరికీ ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి కంటి వైద్య నిపుణుడు డాక్టర్ తిరుపతి, ఆసుపత్రి సుపరిండెంట్ డాక్టర్ రవి మరియు ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. రామ నర్సింహారెడ్డి, మరియు ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్లు జి. మహేష్, ఎం. రవీందర్ ధర్మపురి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గడప శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించడం జరిగినదని తెలిపారు. ఈ సందర్భంగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామ నర్సింహారెడ్డి మాట్లాడుతూ వాహనం నడిపే వ్యక్తుల అందరికీ కంటిచూపు అనేది ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమంలో సిఐ డ్రైవర్ లకు తెలియజేశారు. కంటి చూపు సమస్యల తో వాహనాలు నడిపితే వచ్చే అనర్థాల గురించి సిఐ వివరించారు. కంటిచూపు సమస్య ఉన్న వ్యక్తి దానికి సంబంధించిన అద్దాలను ఉపయోగించాలని తద్వారా ప్రమాదాలను అరికట్టే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. రాత్రిపూట వాహనాలు నడిపే వ్యక్తులకు కంటికి సంబంధించిన జాగ్రత్తలను తెలిపినారు. డ్రైవర్ల కంటి చూపు మీద వారి యొక్క జీవితంతో పాటు ఆ వాహనంలో ప్రయాణించే వ్యక్తుల యొక్క జీవితాల ం కూడా ఆధారపడి ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పలువురు డ్రైవర్లు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కిసాన్ నగర్ హిందూ సమ్మేళనం...






**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 16(ది క్రైమ్ న్యూస్):** నగరంలోని కిసాన్ నగర్ బస్తీలో ఛత్రపతి శివాజీ హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు. గోపూజతో కార్యక్రమం అనంతరం హిందూ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళన కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ కరినగర్ విభాగ ప్రచార ప్రముఖ్ తడి గొప్పుల శంకరయ్య మాట్లాడుతూ సమాజంలో కులాల పేరుతో పెరుగుతున్న విభజన తో హిందువులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, హిందూ సమాజం ఐక్యంగా ఉన్నప్పుడే దేశం, ధర్మం సుస్థిరంగా ఉంటుందన్నారు. ఐకమత్యత లేని కారణంగా నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. హిందువులు ఐక్యంగా, సంఘటితశక్తిగా మారాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. హిందూ ధర్మం ఎంతో గొప్పదని,. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరు దేశభక్తి, జాతీయభావం పెంపొందించుకోవాలని సూచించారు. హిందూల ఐక్యతను బలోపేతం చేయడమే లక్ష్యంగా హిందూ సమ్మేళనాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని తెలిపారు. సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆర్ఎస్ఎస్ పిలుపునిచ్చిన మేరకు హిందూ సమ్మేళనాలు విజయవంతంగా కొనసాగు తున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్లు దేశం, ధర్మం, సంస్కృతి , సాంప్రదాయాల పరిరక్షణ కోసం నిరంతరయంగా పని చేసిందన్నారు. నేడు శతాబ్ది ఉత్సవాలలో భాగంగా పంచ పరివర్ధన్ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు. సంఘం దేశహితం కోసం ఎల్లవేళలా పనిచేస్తూ ముందు కొనసాగు తుందన్నారు. రాష్ట్ర సేవికాసమితి ప్రాంత శారీరక్ ప్రముక్ లెక్కల రమ మాట్లాడుతూ హిందూ ధర్మం ఎంతో పురాతనమైనదని, హిందూ ధర్మం విశిష్టమైన చరిత్ర కలిగి ఉందన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. సనాత ధర్మ పరిరక్షణ మనందరికీ శ్రీరామరక్ష లాంటిదన్నారు. అనంతరం. ముఖ్యఅతిథిగా హాజరైన మంగళంపల్లి శ్రీనివాస్ శర్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సమ్మేళనము కార్యనిర్వహణ సమితి అధ్యక్షుడు పసుల మహిపాల్ ప్రధాన కార్యదర్శి, గాజుల కృష్ణ జన జాగరణ సమితి అధ్యక్షుడు, ఎన్నం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మేంగని రాజయ్య, ఉపాధ్యక్షులు ఉప కార్యదర్శులు, బస్తీ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అభిప్రాయాలకే ప్రాధాన్యం

### - ఎస్టీపీపై 18న అవగాహన సమావేశం- ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు, ఏప్రిల్ 16(ది క్రైమ్ న్యూస్):** ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే అమీన్పూర్ పరిధిలో సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు పై తుది నిర్ణయం తీసుకుంటామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమృత్ 2.0 పథకం కింద పటాన్చెరు నియోజకవర్గంలోని ఏడు చెరువుల పరిధిలో సుమారు రూ.1100 కోట్ల వ్యయంతో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ క్రమంలో అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 993లో 10 ఎకరాల విస్తీర్ణంలో ప్లాంట్ ఏర్పాటు పనులు ప్రారంభమైనట్లు చెప్పారు. అయితే ప్లాంట్ వల్ల దుర్వాసన, అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని సమీప కాలనీల ప్రజలు ఆందోళన వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 18వ తేదీ శనివారం ఉదయం ప్లాంట్ స్థలంలోనే సంబంధిత శాఖల అధికారులు, కాలనీ ప్రజలతో కలిసి అవగాహన సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రజల సందేహాలకు అధికారులతో కలిసి సమాధానాలు ఇవ్వడంతో పాటు, అవసరమైతే హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న ఎస్టీపీ ప్లాంట్లను కూడా చూపించనున్నట్లు చెప్పారు. ఎస్టీపీ ఏర్పాటుపై ప్రజల అభిప్రాయాలకే ప్రాధాన్యం ఇస్తామని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమావేశానికి కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఎమ్మెల్యే కోరారు.

## పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి పూర్తి సహకారం

### - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్చెరు(జిన్నారం),ఏప్రిల్ 16,(ది క్రైమ్ న్యూస్):** జిన్నారం మున్సిపల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయనికి పూర్తి సహకారం అందిస్తానని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు కలిసి ఎమ్మెల్యేను గుడి నిర్మాణానికి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, ఆలయ నిర్మాణాలకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. తల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ, ఆలయ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఏ విధమైన సహాయం అవసరమైనా వెంటనే తనకు తెలియజేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నేత వెంకటేశం గౌడ్, భోజిరెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మంద రమేష్, ఏర్పుల లింగం, శ్రీధర్ గౌడ్, తోట నర్సింగరావు, బ్రహ్మేందర్ గౌడ్, అశోక్, ఏర్పుల భాస్కర్, ఏర్పుల శేఖర్, కుమార్, ఎల్లయ్య, దుర్గేష్, మోహన్, వెంకటేష్, వినేష్, భూములు వీరేష్, నర్సింలు, నిఖిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం ఓఆర్ఆర్ బ్రిడ్జ్ కింద గుర్తు తెలియని వ్యక్తి మృతి

### - గుర్తింపు కోసం ప్రయత్నాలు



**పటాన్చెరు(బొల్లారం), ఏప్రిల్ 16(ది క్రైమ్ న్యూస్):** బొల్లారం గ్రామ శివారులోని ఓఆర్ఆర్ బ్రిడ్జ్ క్రింద గురువారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతుని వయస్సు సుమారు 30 నుండి 35 సంవత్సరాల మధ్యగా అంచనా వేస్తున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఆ వ్యక్తి ఫిట్స్ లేదా ఇతర అనారోగ్య సమస్యల కారణంగా మరణించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న బొల్లారం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి, పటాన్‌చేరు కు తరలించి మార్చురీలో భద్రపరిచారు. మృతుని ఫోటో ఆదారంగా ఎవరైనా గుర్తుపట్టిన వారు లేదా అతనికి సంబంధించిన వారు వెంటనే బొల్లారం పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవలసిందిగా పోలీసులు కోరుతున్నారు.

## మాసశివరాత్రి పర్వదినశీ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు



**ధర్మపురి, ఎప్రిల్ 16, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునశీలో మాసశివరాత్రి పర్వదినశీ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఆలయంలోని అనుబంధ దేవాలయం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానములో మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రుద్ర నమకం చమకం, మన్య సూక్తం, లక్ష్మీ సూక్తం పురుష సూక్తం తో మహా లింగార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడిందని ఆలయ అధికారులు తెలిపారు. తదనంతరం హారతి మంత్రపుష్పం తీర్థం ప్రసాదం వితరణ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్, వేద పండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, స్థానిక వేదపండితులు పణతుల వెంకటరమణ శర్మ, మదు రామశర్మ, పెండ్యాల చంద్రశేఖర శర్మ, అర్చకులు ద్యావళ్ల సాయి శర్మ, విశ్వనాథ శర్మ, బొజ్జ రాజగోపాల్ శర్మ, సిబ్బంది అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# ధర్మపురి ప్రభుత్వ కళాశాలలో మెరిసిన విద్యా కుసుమాలు

**ధర్మపురి (ది క్రైమ్ న్యూస్):** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరంలో 84% మరియు ద్వితీయ సంవత్సరంలో 86% ఉత్తీర్ణత శాతం నమోదైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రూపుల వారీగా ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రథమ సంవత్సరం టాపర్స్ గా ఎం.పి.సి. గ్రూప్ లో1వ స్థానంలో వీరవేని హంసిక 419 మార్కులు సాధించగా 2వ, స్థానంలో కాశెట్టి నాగరుత్రాక్ష్ 411 మార్కులు సాధించారని, బై.పి.సి గ్రూప్ లో 1వ, స్థానంలో పోలవేని వైష్ణవి 374ం మార్కులు సాధించగా 2వ, స్థానంలో రామెల్ల కృష్ణవేణి 353 మార్కులు సాధించిందని తెలిపారు. సి.ఈ.సీ గ్రూప్ లో 1వ స్థానంలో జక్కుల వర్షిత్ 372 మార్కులు సాధించగా 2వ, స్థానంలో కట్కం వివేక్ 335 మార్కులు సాధించినట్లు తెలిపారు. హెచ్.ఇ.సి. గ్రూప్ లో 1వ స్థానంలో మడిగెల నవ్య 342 మార్కులు సాధించగా 2వ స్థానంలో రామెల్ల రేవంత్ 316 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే ద్వితీయ సంవత్సరం టాపర్స లో ఎం.పి.సి. గ్రూప్ లో 1వ స్థానంలో పుట్టపాక అంజలి 953 మార్కులు సాధించగా 2వ, స్థానంలో శ్రీపాద ఆశ్రిత 937 మార్కులు సాధించిందని, బై.పి.సి లో గ్రూప్ లో1వ స్థానం కల్యాడపు అశ్విత 822 మార్కులు సాధించినట్ల 2వ స్థానంలో దగ్గు అక్షిత 814 మార్కులు సి.ఈ.సీ. గ్రూప్ 1వ స్థానం పాదం సాత్విక 871 మార్కులు సాధించగా 2వ స్థానంలో శనిగరపు సాయి విఘ్నేష్ 823 మార్కులు సాధించారని, హెచ్.ఈ.సి గ్రూప్ 1వ స్థానంలో నలువాల విజయలక్ష్మి 883 మార్కులు, 2వ స్థానంలో కర్నాటకపు గణేష్ 565 మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.




ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపకులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు ఆమె తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరింత శ్రమించి రెట్టింపు విజయాలు సాధించాలని ప్రిన్సిపల్ ఈ సందర్భంగా విద్యార్థులను ఆకాంక్షించారు.

# జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరడం శుభపరిణామం




**ధర్మపురి, ఎప్రిల్ 16, (ది క్రైమ్ న్యూస్):** జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరడం శు భపరిణామశీ అని ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు అన్నారు. ఈ నెల 20 న కెసిఆర్ బహిరంగ సభ సందర్భంగా ధర్మపురి మండలానికి విచ్చేసిన ఆయనకు ధర్మపురి నియోజకవర్గ నాయకులు శాలువా కప్పి స్వాగతం పొందారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో బహిరంగ సభపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెడుతున్న సమయంలో తన జీవితాంతం కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన అధికార పార్టీ నాయకుడు జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలోకి చేరడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ఈ సభను లక్ష మంది సమక్షంలో నిర్వహిస్తామని, ధర్మపురి నియోజకవర్గం నుంచి 15 వేల మంది పాల్గొనేలా లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలోకి బిఆర్ఎస్‌లో చేరే నాయకులు పెరగడం శుభపరిణామమని, నాయకులు సకాలంలో మీటింగ్‌లకు చేరుకోవాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిఅరెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తులసి నీళ్లు రోజూ తాగితే అమృతం తాగినట్లే..! అందం, ఆరోగ్యంతో పాటు బోలెడు ప్రయోజనాలు!

యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు నిండివున్న తులసి రోగనిరోధక వ్యవస్థను పునరుద్ధరించడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. ఈ వేడి సీజన్‌లో తులసి నీటిని తాగడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయం టున్నారు ఆరోగ్య నిపుణులు. ఖాళీ కడుపుతో తులసి నీటిని తాగడం వల్ల జీర్ణ సమస్యలు, కడుపునొప్పి, గ్యాస్, అసిడిటీ వంటి అసౌకర్యాల నుండి ఉపశమనం పొందవచ్చు. ఈ పానీయం శరీరాన్ని శుభ్రపరచడంలో, ఆరోగ్యకరమైన జీర్ణ ప్రక్రియను ప్రారంభించడంలో సహాయపడుతుంది. దాని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్ లక్షణాలతో, తులసి నీరు దగ్గు, జలుబు లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. శ్వాసకోశ ఆరోగ్యాన్ని సమర్థవంతంగా బలోపేతం చేస్తుంది. తులసి ఆకులు సహజమైన డిటాక్సిఫైయర్. ఉదయాన్నే పరగడుపున తులసి నీటిని తాగడం వల్ల డిటాక్సిఫికేషన్ జరుగుతుంది. ముఖ్యంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో తులసి నీటిని తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్, క్రిములు బయటకు వెళ్లిపోతాయి. జీర్ణ సంబంధ వ్యాధులు దూరంగా ఉంటాయి. తులసి నీటిని తాగడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. ఇందులోని యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు చర్మ పరిస్థితులకు చికిత్స చేయడానికి ఉపయోగపడతాయి. తులసి నీటిని తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. తులసి నీరు కార్టిసాల్ హార్మోన్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది శరీరంలో ఒత్తిడిని కలిగించే ఒత్తిడి హార్మోన్ అని కూడా పిలుస్తారు. తులసి నీటిని తాగడం వల్ల



కార్టిసాల్ స్థాయిలు తగ్గుతాయి. అలాగే మీరు ఒత్తిడి లేకుండా ఉండేందుకు సహాయపడుతుంది.

## తెల్లగా ఉన్నాయ్ ఇవేం చేస్తాయిలే అనుకునేరు.. ఆ సమస్యలకు దివ్యౌషధం..



ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదంటారు.. ఎందుకంటే.. ఉల్లిపాయల్లో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే, ఉల్లిపాయను ఆరోగ్యానికి నిధిగా భావిస్తారు.. వాస్తవానికి ఉల్లిపాయలు లేకుండా ఏ కూరగాయల రుచి కూడా బాగుండదు.. సాధ్యమైనంత మేరకు ఉల్లి లేకుండా కూరనే వండరు.. అందుకే.. ఏదిఏమైనప్పటికీ.. ఇంట్లో ఉల్లి ఉండాల్సిందే.. ఇంకా ఉల్లిపాయను సలాడ్‌లో కూడా ఉపయోగిస్తారు. వాస్తవానికి అందరి ఇళ్లల్లో ఎర్ర ఉల్లిపాయను ఉపయోగిస్తుంటారు.. ఎర్ర ఉల్లిపాయల వలే తెల్ల ఉల్లిపాయల్లో కూడా ఎన్నో పోషకాలు దాగున్నాయి. తెల్ల ఉల్లిపాయలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకోండి.. తెల్ల ఉల్లిపాయలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు.. జీర్ణవ్యవస్థ బలపడుతుంది : తెల్ల ఉల్లిపాయ అనేక సమస్యలను దూరం చేస్తుంది. ఈ ఉల్లిపాయను తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థను బలంగా ఉంచుతుంది. ఎందుకంటే ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ ఆరోగ్యాన్ని బలపరుస్తుంది. ఇది కాకుండా, ఉల్లిపాయలో ప్రీబయోటిక్ ఉంటుంది. ఇది పొట్టను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. జుట్టు సమస్యలు దూరం: తెల్ల ఉల్లిపాయ మీ జుట్టుకు చాలా మేలు చేస్తుంది. మీకు చుండ్రు సమస్య ఉంటే తెల్ల ఉల్లిపాయ రసాన్ని వినియోగించాలి. రసాన్ని తలపై అప్లై చేసి కొంత సేపటి తర్వాత తలను శుభ్రం చేసుకోవాలి. ఇంకా తెల్ల జుట్టు సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు ప్రతిరోజూ తెల్ల ఉల్లిపాయలను తింటే మంచిదని నిపుణులు చెబుతున్నారు. కొలెస్ట్రాల్ తగ్గుతుంది: తెల్ల ఉల్లిపాయలో చాలా పోషకాలు ఉన్నాయి. ఇవి మీ శరీరం నుంచి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడతాయి. మీకు కూడా చెడు కొలెస్ట్రాల్ సమస్య కూడా ఉంటే, మీరు ప్రతిరోజూ తెల్ల ఉల్లిపాయలను తినడం ప్రారంభించాలి. ఇది మీ కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. గుండెకు మేలు చేస్తుంది: తెల్ల ఉల్లిపాయను తీసుకోవడం వల్ల గుండె సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీలు ఉన్నాయి.. ఇది మీ రక్తపోటును పెరగకుండా చేస్తుంది.. ఇంకా రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుంది. అందువల్ల, మీకు గుండె సంబంధిత సమస్యలు ఉంటే, మీరు తెల్ల ఉల్లిపాయలను తీసుకోవడం మంచిదని పేర్కొంటున్నారు.

## కేవలం రూ.20తో యూరిక్ యాసిడ్ సమస్య నుంచి బయటపడొచ్చు.. ఎలాగో తెలుసా?



శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు రోగనిరోధక వ్యవస్థ సరిగా పనిచేయదు. దీంతో రకరకాల సమస్యలు మొదలవుతాయి. యూరిక్ యాసిడ్ స్ఫటికాలుగా మారి వేళ్ల కీళ్లలో ఇరుక్కుపోయి తీవ్రమైన నొప్పిని కలిగిస్తాయి. అంతేకాకుండా దీని వల్ల అనేక ఇతర సమస్యలు తలెత్తుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో శరీరం నుంచి యూరిక్ యాసిడ్‌ను తొలగించడానికి కొన్ని ఆహార అలవాట్లు మార్చుకుంటే ఈ సమస్య నుంచి తేలికగా బయటపడొచ్చు. యూరిక్ యాసిడ్‌ను తగ్గించగల 5 ప్రభావవంతమైన హోమ్ రెమెడీస్ ఇవే.. ఉసిరికాయలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలో ఇన్‌ఫ్లమేటరీని నివారించడమే కాకుండా, ఆక్సీకరణ ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. ఇది యూరిక్ యాసిడ్ స్థాయిని కూడా తగ్గిస్తుంది. కాబట్టి ప్రతి రోజూ కనీసం ఒక ఉసిరికాయను తినడం అలవాటు చేసుకోవాలి. ఎండిన కొత్తిమీర ఆకులు శరీరం నుంచి యూరిక్ యాసిడ్ స్ఫటికాలను తొలగించడంలో సహాయపడతాయి. కొత్తిమీర ఆకుల్లో యూరిక్ యాసిడ్ ను మూత్రంతో తొలగించే గుణాలు ఉంటాయి. యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగిన వ్యక్తులు కొత్తిమీర టీ లేదా కొత్తిమీర నీటిని తీసుకుంటే మంచిది. యూరిక్ యాసిడ్ స్ఫటికాలను తొలగించడంలో వేప ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది. వేపలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇది వాపును తగ్గిస్తుంది. అలాగే యూరిక్ యాసిడ్ సమస్యను నయం చేస్తుంది. వేప శరీరం మొత్తం నిర్విషీకరణలో కూడా బాగా పనిచేస్తుంది. రోజువారీ ఆహారంలో చేపలు తినడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గించుకోవచ్చు. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. ఇవి మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడానికి కూడా సహాయపడుతుంది. దీని కారణంగా టాక్సిన్స్ తొలగిపోతాయి. ఫలితంగా యూరిక్ యాసిడ్ శరీరం నుంచి సులభంగా బయటికి పోతుంది. ఆయుర్వేదంలో కరక్కాయ (మైరోబాలన్)కు ప్రత్యేక స్థానం ఉంది. ఇందులో నిర్విషీకరణ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలోని టాక్సిన్స్, యూరిక్ యాసిడ్‌లను సులువుగా బయటకు పంపుతుంది. మైరోబాలన్ తీసుకోవడం జీర్ణక్రియకు కూడా మంచిది. దీని సహాయంతో యూరిక్ యాసిడ్ సమస్య నుంచి తేలికగా బయటపడొచ్చు. అలాగే గట్ సమస్యలు కూడా నయమవుతాయి.

## ప్రమాద బాధితులను ఆదుకుంటే 'రహ వీర' కింద రూ.25వేల నగదు బహుమతి

**- పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రోడ్డు ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలను కాపాడిన వారికి ప్రభుత్వం రూ. 25,000 ప్రోత్సాహకం అందిస్తుందని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ" కార్యక్రమంలో భాగంగా గురువారం గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కెమిస్ట్ భవన్‌లో మెడికల్ షాప్స్ అసోసియేషన్, ఐఎంఏ వైద్య సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు. గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డీసీపీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ ఎం. రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన మొదటి గంట (గోల్డెన్ అవర్) అత్యంత కీలకమని, ఆ సమయంలో వైద్యం అందితే ప్రాణాలు నిలుస్తాయని పేర్కొన్నారు. మెడికల్ షాపుల యజమానులు, హాస్పిటల్ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించి బాధితులకు తక్షణ సహాయం అందించాలని పిలుపునిచ్చారు. ఏసీపీ ఎం. రమేష్ మాట్లాడుతూ బాధితులను ఆసుపత్రికి తరలిస్తే కేసుల్లో చిక్కుకుంటామనే భయం వద్దని, సహాయం చేసిన వారికి 'రహ వీర' పథకం ద్వారా రూ. 25 వేల రివార్డుతో పాటు గుర్తింపు ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్, ఎస్సై రమేష్, ఐఎంఏ అధ్యక్షుడు డా. క్యాడా శ్రీనివాస్, మెడికల్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్ మరియు సుమారు 200 మంది సభ్యులు పాల్గొన్నారు.

## దేవరకొండలో ఏసీబీ వలలో ఏ.డి సైదులు రూ.30 వేల లంచం తీసుకుంటూ పట్టుబాటు



**నల్గొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16, (ది క్రైమ్ న్యూస్):** నల్లగొండ జిల్లా దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో అవినీతి నిరోధక శాఖ ( ఏసీబీ ) అధికారులు వలపన్నడంతో దేవరకొండకు చెందిన అసిస్టెంట్ డైరెక్టర్ ( ఏడి ) సైదులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. విద్యుత్ కాంట్రాక్టర్ నుంచి రూ.30,000 లంచం స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి సైదులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో దేవరకొండ ప్రాంతంలో కలకలం రేగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

## టీపీసీసీ డాక్టర్స్ సెల్ చైర్మన్‌గా మహేష్ కుమార్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** టీపీసీసీ డాక్టర్స్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ విభాగం పెద్దపల్లి జిల్లా చైర్మన్‌గా వైద్యులు ఇటుకల మహేష్ కుమార్ నియమితులయ్యారు. హైద్రాబాదు గాంధీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాజీవ్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## న్యాయస్థానం తీర్పు ఉల్లంఘనపై కలెక్టరుకు ఫిర్యాదు...

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పి ఆర్ టి యూ తెలంగాణ సంఘంలో అక్రమంగా పదవుల్లో కొనసాగుతూ, ప్రభుత్వ సెలవులు దుర్వినియోగానికి పాల్పడుతున్న జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న గండు కృష్ణమూర్తి, కానుగంటి శ్రీనివాస్ పై చర్యలు తీసుకుంటూ, పిఆర్టియూటిఎస్ ప్రాతినిధ్యాలను పరిగణనలోకి తీసుకోవద్దని కోరుతూ ఆ సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు కర్రు సురేష్ గురువారం కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. సంఘ నియమావళిని ఉల్లంఘిస్తూన్నరననే నెపంతో, సహజ న్యాయ సూత్రాలను పాటించకుండా ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగించారని, దీనిని సవాలు చేస్తూ హైద్రాబాదు సిటీసివిల్ కోర్టును ఆశ్రయించగా విచారణ పూర్తయ్యే వరకు తొలగింపు ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసిందని పేర్కొన్నారు. అయినప్పటికీ అధికారులను మోసం చేస్తూ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న గండు కృష్ణమూర్తి, కానుగంటి శ్రీనివాస్ అక్రమంగా స్పెషల్ క్యాజువల్ సెలవులు వాడుకోవడం, జిల్లాలో ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో అధికారికంగా పాల్గొనడం, పత్రిక ప్రకటనలు, ప్రాతినిధ్యాలు వంటివి చేయడం చేస్తున్నారని ఇది ముమ్మాటికి న్యాయస్థాన ధిక్కారమేనని ఫిర్యాదులో వివరించారు. వారిపై తగు విచారణ చేసి బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాధికారిని కోరారు.

# సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌కు ధోనీ దూరం!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఈ లీగ్‌లో ఏకంగా 5 సార్లు ట్రోఫీ ని గెలుచుకొని..మోస్ట్ సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీగా నిలిచింది. కానీ, గత రెండు సీజన్లుగా చెన్నై సూపర్ కింగ్స్ లీగ్ దశలో మ్యాచ్ గెలిచేందుకే తీవ్రంగా శ్రమిస్తోంది. కొన్ని సందర్భాల్లో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగుభాగన ఉండి ట్రోల్స్‌కు గురవుతోంది. అయితే చెన్నై గెలుపులోనూ ధోనీ ఉండగా.. ఇప్పుడు టీమ్‌లో ధోనీ లేకపోవడమే జట్టు వైఫల్యానికి ప్రధాన కారణమని ఫ్యాన్స్ అంటున్నారు. ఈ సీజన్‌లో గాయం కారణంగా రెండు వారాల పాటు దూరమైన మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ.. లేకపోవడం చెన్నై టీమ్ వైఫల్యానికి కారణంగా తెలుస్తోంది. దీంతో ధోనీ ఎప్పుడొస్తాడని సీఎస్కే టీమ్ సహా అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే శనివారం ఏప్రిల్ 18న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగనున్న మ్యాచ్‌లో ధోనీ ఆడబోతున్నాడనే వార్తలు వచ్చాయి. కానీ, ఈ మ్యాచ్‌కు కూడా ధోనీ అందుబాటులో ఉండడం లేదని సమాచారం. సీఎస్కే మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ.. ఏప్రిల్ 23న వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగే ఐపీఎల్ 2026 మ్యాచ్‌లో అందుబాటులో ఉంటాడని తాజా సమాచారం. పిక్క కండరాల గాయం కారణంగా ఆరంభ మ్యాచ్‌లకు దూరమైన సంగతి తెలిసిందే. ధోనీ లేకుండా చెన్నై ఆడిన మ్యాచ్‌ల్లో 2 విజయాలు, 3 ఓటములతో సతమతమవుతోంది. అయితే సీఎస్కే తరువాతి మ్యాచ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) ఏప్రిల్ 18న జరగనుంది. అయినా కూడా ఏప్రిల్ 23న ముంబై ఇండియన్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఆడనున్నాడని తెలుస్తోంది. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం.. సీఎస్కే వర్గాల నుంచి వచ్చిన సమాచారం ప్రకారం ధోనీ పూర్తి ఫిట్‌నెస్‌కు దగ్గరగా ఉన్నాడు. 2011 వన్డే ప్రపంచ కప్ టైటిల్‌ను భారత్‌కు అందించిన వాంఖడే మైదానంలో జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఉంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో ఐదు మ్యాచ్‌లలో రెండు విజయాలతో సీఎస్కే ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో ఉంది. ఇటీవలే కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో మ్యాచ్‌కు ముందు, ధోనీ సీఎస్కే బ్యాటింగ్ కోచ్ మైఖేల్ హస్సీతో కలిసి శిక్షణ తీసుకున్నాడు. కానీ, అతను మైదానంలోకి రాలేదు. అదే విధంగా స్పిన్నర్ నూర్ అహ్మద్‌తో కలిసి ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడు. మహేంద్ర సింగ్ ధోనీ చివరిసారిగా ఏప్రిల్ 20, 2025న వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సీఎస్కే తరపున ఆడాడు. ఆ మ్యాచ్‌లో అతను ఆరు బంతుల్లో 4 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో ధోనీ లేకపోవడంతో.. సంజు సామ్సన్ సీఎస్కే తరపున వికెట్ కీపర్–బ్యాటర్ గా ఉన్నాడు. ధోనీ తిరిగి వచ్చిన తర్వాత, శాంసన్ స్పెషలిస్ట్ బ్యాటర్‌గా ఆడతాడని, ధోనీ వికెట్ కీపింగ్ బాధ్యతలు చేపడతాడని భావిస్తున్నారు. అంతేకాకుండా మాజీ సీఎస్‌కే కెప్టెన్‌ను కేవలం బ్యాటింగ్ కోసమే బరిలోకి దించే ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఉపయోగించుకునే అవకాశం కూడా ఉంది.

# స్పోర్ట్స్



## చెన్నై సూపర్ కింగ్స్‌కు భారీ ఎదురుదెబ్బ

### పేసర్ ఖలీల్ అహ్మద్ టోర్నీ నుంచి ఔట్

వరుసగా రెండు విజయాలతో ఇప్పుడిప్పుడే ట్రాక్?లో పడ్డ చెన్నై సూపర్ కింగ్స్??కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. సీనియర్ ప్లేయర్ మహేంద్రసింగ్ ధోనీ రాకముందే ఆ జట్టు స్టార్ పేసర్ ఖలీల్ అహ్మద్ గాయం కారణంగా టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. రీసెంట్?గా కోల్?కతా నైట్?రైడర్స్?తో జరిగిన మ్యాచ్?లో ఖలీల్ గాయపడ్డాడు. అతడు పూర్తిగా కోలుకోవడానికి 10– 12 వారాలు పట్టొచ్చని తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఖలీల్ టోర్నీకి దూరం అయ్యాడు. ప్రస్తుతం సీఎస్కే జట్టు పేస్ భారాన్ని మోస్తున్న ఖలీల్ అహ్మద్ రీసెంట్?గా కేకేఆర్?తో మ్యాచ్?లో గాయపడ్డాడు. ఈ మ్యాచ్‌లో కేకేఆర్ ఇన్నింగ్స్? 17వ ఓవర్ బౌలింగ్ చేస్తున్నప్పుడు ఖలీల్ అహ్మద్ గాయపడ్డాడు. తన కుడి కాలి తుంటి భాగంలో నొప్పితో విలవిల్లాడిపోయాడు. ఫిజియోలు వచ్చి చూసినా, మళ్లీ బౌలింగ్ చేయలేకపోయాడు. దీంతో ఆ ఓవర్?లో ఒక బంతి మిగిలి ఉండగానే మైదానం వీడాడు. అప్పటికి ఖలీల్ 3.5 ఓవర్లలో 24 పరుగులిచ్చి 1 వికెట్ పడగొట్టాడు. ముఖ్యంగా పవర్ ప్లేలో బౌలింగ్ చేయడంలో ఖలీల్ స్పెషాలిటీ. అయితే ఈ గాయం నుంచి కోలుకోవడానికి అతడికి 10 నుంచి 12 వారాల సమయం పడుతుందని తెలుస్తోంది. దీంతో అతడు లీగ్?కు దూరమైనట్లు మేనేజ్?మెంట్ వెల్లడించింది. అయితే ఖలీల్ స్థానంలో రిప్లేస్?మెంట్?గా ఎవరిని తీసుకుంటారనేది సీఎస్కే ఇంకా వెల్లడించలేదు. 2026లో ఇప్పటివరకు జరిగిన ఐదు మ్యాచ్‌లలోనూ ఖలీల్ అహ్మద్ చెన్నై తరపున ప్రాతినిధ్యం వహించాడు. ఈ ఐదు మ్యాచ్‌ల్లో బరిలోకి దిగిన అతను సగటున 73 పరుగులిచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. అతని ఎకానమీ రేటు 8.67గా ఉంది. గతేడాది మనీవేలానికి ముందే, చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఖలీల్ అహ్మద్‌ను రూ.4.8 కోట్లకు రిటైన్ చేసుకుంది. అతని గైర్హాజరీలో సీఎస్కే పేస్ బౌలింగ్ బాధ్యత ఇప్పుడు గుర్జప్‌నీత్ సింగ్, అన్షుల్ కాంబోజ్, జెమీ ఓవర్‌టన్‌పై పడుతుంది! కాగా, సీఎస్కే తమ తదుపరి మ్యాచ్ ఏప్రిల్ 18న సన్?రైజర్స్ హైదరాబాద్?తో ఆడనుంది. తొలుత హ్యాట్రిక్ ఓటముల తర్వాత ఇప్పుడు వరుసగా రెండు విజయాలు నమోదు చేసి ఊపుమీదున్న సీఎస్కేకు ఖలీల్ దూరమవ్వడం కోలుకోలేని దెబ్బ! కాగా, 2018లో ఖలీల్ ఐపీఎల్? అరంగేట్రం చేశాడు. తొలి సీజన్?లో సన్?రైజర్స్ హైదరాబాద్ తరఫున ప్రాతినిధ్యం వహించాడు. ఆ లీగ్?లో ఒకే మ్యాచ్?లో ఆడే అవకాశం వచ్చింది. ఆ తర్వాత 2019లో 19 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్?కు ఆడాడు. ఇక గతేడాది చెన్నై తరపున బరిలో దిగిన అతడు 15 వికెట్లు నేలకూల్చాడు. ఇక ఖలీల్ ఇప్పటిదాకా ఐపీఎల్?లో 76 మ్యాచ్?లు ఆడాడు. ఇందులో 91 వికెట్లు పడగొట్టాడు. ముంబయి ఇండియన్స్ జట్టునూ ఆటగాళ్ల గాయాలు వేధిస్తున్నాయి. ఇటీవల గాయం కారణంగా అథర్వ అంకోలేకర్ జట్టుకు దూరమయ్యాడు. అయితే అతడి స్థానంలో యువ ప్లేయర్ క్రిష్ భగత్?ను జట్టులోకి తీసుకున్నారు. పంజాబ్?కు చెందిన క్రిష్ భగత్?ను ముంబయి బేస్ ప్రైజ్? రూ.30 లక్షలకు దక్కించుకుంది. అతడు లోయార్డర్?లో బ్యాటింగ్ చేయగలడు. ఇక రీసెంట్?గా ఆర్సీబీతో మ్యాచ్?లో సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ గాయపడ్డాడు. అతడు గురువారం పంజాబ్?తో జరగనున్న మ్యాచ్?లో దిగేది అనుమానంగా మారింగి.

## బీసీసీఐకి ఫిర్యాదు చేసిన చెన్నై సూపర్ కింగ్స్!

ఐపీఎల్ చరిత్రలో చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఉండే వైరం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మైదానంలో ఆటగాళ్ల మధ్య ఉండే పోటీ, మైదానం బయట అభిమానుల మధ్య ఉండే సోషల్ మీడియా వార్ ఎప్పుడూ హాట్ టాపిక్‌గానే ఉంటుంది. అయితే, ఇప్పుడు ఈ వివాదం సరికొత్త స్థాయికి చేరుకుంది. మైదానం దాటి ఏకంగా భారత క్రికెట్ నియంత్రణ మండలి గడప తొక్కింది. బెంగళూరు వేదికగా జరిగిన మ్యాచ్ సందర్భంగా ఆర్సీబీ ప్రదర్శించిన ఒక పాటపై సీఎస్‌కే మేనేజ్‌మెంట్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ అధికారికంగా ఫిర్యాదు చేసింది. నివేదికల ప్రకారం, చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ మరియు సీఎస్‌కే తలపడిన సమయంలో, స్టేడియం స్పీకర్లలో ఒక వ్యంగ్య గీతాన్ని ప్లే చేశారు. అందులో దక్షిణ భారత ఆహార పదార్థాలైన 'దోశ–ఇడ్లీ'లను ప్రస్తావిస్తూ చెన్నై జట్టును, అక్కడి సంస్కృతిని తక్కువ చేసి చూపేలా పదప్రయోగాలు ఉన్నాయని సీఎస్‌కే వాదిస్తోంది.

## వరల్డ్ టైటిల్ రేసులో వైశాలి

చెస్ ప్రపంచంలో భారత యువ కెరటం వైశాలి రమేష్ బాబు సరికొత్త చరిత్ర సృష్టించింది. ఉత్కంఠభరితంగా సాగిన మహిళల కాండిడేట్స్ టోర్నమెంట్ 2026లో విజేతగా నిలిచి ప్రపంచ ఛాంపియన్ టైటిల్ కోసం జూ వెన్‌జున్‌తో తలపడే అవకాశాన్ని దక్కించుకుంది. ఆఖరి రౌండ్లో రష్యా క్రీడాకారిణి కటెరినా లగ్నోపై అద్భుత విజయం సాధించిన వైశాలి రమేష్ బాబు.. మొత్తం 14 రౌండ్లలో 8.5 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. దీంతో ప్లే–ఆఫ్స్ అవసరం లేకుండానే ఆమెను విజేతగా ప్రకటించారు. టోర్నీ ఆరంభంలో తక్కువ రేటింగ్ కలిగిన క్రీడాకారిణిగా బరిలోకి దిగిన వైశాలి, అసాధారణ ప్రతిభను కనబరిచింది. చివరి రౌండ్ మొదలయ్యే సమయానికి ఆరుగురు క్రీడాకారిణులు రేసులో ఉండటంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే వైశాలి తన ప్రత్యర్థి లగ్నోను తెలివిగా ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ విజయంతో ఆమె తన రేటింగ్‌ను 26 పాయింట్ల వరకు పెంచుకోవడమే కాకుండా, తన కెరీర్‌లో అత్యుత్తమ మైలురాయిని చేరుకుంది. మరోవైపు బిబిసార అసౌబాయేవా తన చివరి గేమ్‌లో దివ్య దేశ్‌ముఖ్‌తో డ్రా చేసుకుని రెండో స్థానంతో సరిపెట్టుకుంది. ఝూ జిన్నర్, అలెగ్జాండ్రా గోర్యాచ్కినా సంయుక్తంగా మూడో స్థానంలో నిలిచారు. వైశాలి గెలుపుపై భారత చదరంగ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. "వైశాలి అద్భుతమైన సన్నద్ధతను, పట్టుదలను ప్రదర్శించింది. కష్టాలను ఎదుర్కొని విజయాన్ని అందుకుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఇద్దరు భారతీయులు ఉండటం గర్వకారణం" అని ఆయన ప్రశంసించారు. వెస్ట్‌బ్రిడ్జ్ ఆనంద్ చెస్ అకాడమీలో శిక్షణ పొందిన వైశాలికి ఈ విజయం చాలా ప్రత్యేకం. గతంలో గ్రాండ్ స్విస్ టైటిళ్లను గెలుచుకున్న వైశాలి, ఇప్పుడు ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌షిప్ బెల్టుపై కన్నేసింది. చెన్నైకి చెందిన ఈ యువ గ్రాండ్ మాస్టర్, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ కీర్తిని మరోసారి ఇనుమడింపజేసింది. రాబోయే టైటిల్ పోరులో ఆమె జూ వెన్‌జున్‌కు గట్టి పోటీనిస్తుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.





## ముకుల్ చౌదరికి కృనాల్ పాండ్యా వార్నింగ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో నిన్న బుధవారం జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో ఆర్సీబీ గెలుపొంది.. ఐపీఎల్ పాయింట్ల పట్టికలో తొలిస్థానానికి ఎగబాకింది. అయితే ఈ మ్యాచ్ జరుగుతున్న తొలి ఇన్నింగ్స్ అనగా లక్నో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో మైదానంలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య వాగ్వాదం జరిగింది. లక్నో బ్యాటర్ ముకుల్ చౌదరితో ఆర్సీబీ లెగ్ స్పిన్నర్ కృనాల్ పాండ్యా మధ్య వివాదం చెలరేగింది. కృనాల్ పాండ్యా బౌలింగ్‌లో ముకుల్ చౌదరి ఓ పవర్ ఫుల్ షాట్ కొట్టగా.. అదే సమయంలో వారిద్దరి మధ్య మాటలు జారినట్లు తెలుస్తోంది. అయితే కెమెరాలో ఆర్సీబీ స్పిన్నర్ కృనాల్ పాండ్యా కోపంతో అరుస్తున్నట్లు చూపించారు. కానీ, వారిద్దరి మధ్య ఏం జరిగిందనే విషయం తెలియరాలేదు. అయితే పిచ్‌లో ఉండే వికెట్ మైక్స్ వారి మాటలను రికార్డు చేశాయి. బౌండరీ తర్వాత కృనాల్ పాండ్యా స్లెడ్జింగ్‌కు పాల్పడినట్లు తెలిసింది. ముకుల్ చౌదరి మొదట కొట్టిన భారీ షాట్ తర్వాత.. కృనాల్ పాండ్యా ఆ బ్యాటర్‌ను స్లెడ్జింగ్ చేస్తూ, మరోసారి అదే షాక్ ఆడమని సవాలు విసిరాడు. క్రీజ్‌లో మానసిక ఒత్తిడిని కలిగించే ప్రయత్నంలో, పాండ్యా తర్వాతి బంతినే కొట్టమని చౌదరిని స్పష్టంగా సవాలు చేశాడు. అదే విధంగా తన తర్వాతి బాల్‌లో కూడా బౌండరీతో ముకుల్ అలరించాడు. ఆ షాట్ తర్వాత ముకుల్ పాండ్యాతో నేరుగా కళ్ళలోకి చూస్తూ, తాను సవాలును స్వీకరించానని చెప్పాడు. తన తర్వాతి ఓవర్‌లో బ్యాటర్ వికెట్ తీస్తానని పాండ్యా శపథం చేయడంతో ఈ వాగ్వాదం కొనసాగింది. టీ20 క్రికెట్ మ్యాచ్ టెన్షన్ వాతావరణంలో స్లెడ్జింగ్ లేదా ఇరు టీమ్స్ సవాళ్లు సాధరణమైనా.. అయితే అందుకు కొంత హద్దు ఉంది. ప్రస్తుతం వీరిద్దరి వాగ్వాదం ఇప్పుడు ఐపీఎల్ నిర్వహణ అధికారుల వద్దకు చేరింది. క్రికెట్ స్ఫూర్తిని కాపాడేందుకు ఆటగాళ్ల ప్రవర్తన మరియు మైదానంలో దూకుడుకు సంబంధించి ఐపీఎల్ పాలక మండలి కఠినమైన మార్గదర్శకాలను పాటిస్తుంది. పరిస్థితి శారీరక ఘర్షణగా మారకుండా నివారించడానికి, స్టేడియంలో ఉన్న అంపైర్లు ఆటగాళ్లను నిశితంగా గమనిస్తూ కనిపించారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి మ్యాచ్ రిఫరీ నుండి వచ్చే ఏవైనా తదుపరి నివేదికల వల్ల, సంబంధిత ఆటగాళ్లకు జరిమానాలు లేదా అధికారిక హెచ్చరికలు విధించే అవకాశం ఉంది.

## ముంబై ఇండియన్స్ లోకి క్రిష్ భగత్?

ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుస ఓటములతో సతమతమవుతున్న ముంబై ఇండియన్స్ జట్టు కీలక నిర్ణయం తీసుకుంది. గాయం కారణంగా టోర్నీకి దూరమైన యువ ఆటగాడు అథర్వ అంకోలేకర్ స్థానంలో క్రిష్ భగత్ అనే కొత్త కుర్రాడిని జట్టులోకి తీసుకుంది. సీజన్ ప్రారంభానికి ముందే అంకోలేకర్ మోకాలి గాయంతో తప్పుకోగా, నాలుగు మ్యాచ్‌ల తర్వాత ముంబై మేనేజ్‌మెంట్ ఈ రీప్లేస్‌మెంట్‌ను అధికారికంగా ప్రకటించింది. నేడు పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న కీలక మ్యాచ్‌కు ముందే ఈ మార్పు చోటుచేసుకోవడం విశేషం. 21 ఏళ్ల క్రిష్ భగత్ రైట్ హ్యాండ్ ఆల్‌రౌండర్. ఇతడు దేశవాళీ క్రికెట్‌లో పంజాబ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. క్రిష్ ఒక మంచి పేస్ బౌలర్ మాత్రమే కాదు, లోయర్ ఆర్డర్‌లో వచ్చి భారీ షాట్లు ఆడగల సమర్థుడు. గత రెండేళ్లుగా ఇతడు ముంబై ఇండియన్స్ ట్రయల్స్‌లో పాల్గొంటున్నాడు. ఈ ఏడాది జరిగిన డివై పాటిల్ టీ20 కప్‌లో రిలయన్స్ జట్టు తరపున ఆడి తన ప్రతిభను చాటుకున్నాడు.

## రిషబ్ పంత్ ఎడమ మోచేతికి గాయం



ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా బుధవారం ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్‌లో ఒక ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఎల్ఎస్‌జీ కెప్టెన్ రిషబ్ పంత్ బ్యాటింగ్ చేస్తూ తీవ్రంగా గాయపడ్డాడు. మూడవ ఓవర్‌లోనే ఎయిడెన్ మార్క్రమ్ అవుట్ అవ్వడంతో క్రీజులోకి వచ్చిన పంత్, జోష్ హాజిల్‌వుడ్ వేసిన నాలుగో ఓవర్‌లో ఇబ్బంది పడ్డాడు. హాజిల్‌వుడ్ సంధించిన ఒక షార్ట్ డెలివరీని భారీ షాట్ ఆడబోయిన క్రమంలో బంతి నేరుగా పంత్ ఎడమ మోచేతికి బలంగా తగిలింది. ఆ దెబ్బకు పంత్ విపరీతమైన నొప్పితో మైదానంలోనే విలవిలలాడిపోయాడు. ఫిజియో వచ్చి ప్రాథమిక చికిత్స చేసినప్పటికీ పంత్ నొప్పి తగ్గలేదు. ఆ బాధ భరించలేక అతను కన్నీళ్లు పెట్టుకోవడం అక్కడున్న వారందరినీ కలిచివేసింది. బ్యాటింగ్ కొనసాగించలేక రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగే ముందు, తన వాచిన మోచేతిని బౌలర్ హాజిల్‌వుడ్‌కు చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేశాడు. పంత్ మైదానాన్ని వీడటంతో లక్నో క్యాంప్‌లో ఆందోళన మొదలైంది. అయితే, తన జట్టు కోసం పంత్ అద్భుతమైన పోరాట పటిమను కనబరిచాడు. 16వ ఓవర్‌లో ఆయుష్ బదోని అవుట్ అయిన తర్వాత, తన ఎడమ చేతికి భారీగా బ్యాండేజ్ కట్టుకుని మళ్ళీ క్రీజులోకి వచ్చాడు. తన ఆరోగ్యం కంటే జట్టు ప్రయోజనాలే ముఖ్యమని పంత్ నిరూపించాడు. అయితే ఒక్క పరుగుకే వెనుదిరగడం ఫ్యాన్స్ కు నిరాశ కలిగించినా, అతని ఫైటింగ్ స్పిరిట్ ను అంతా మెచ్చుకుంటున్నారు. ఈ మ్యాచ్‌కు ముందు లక్నో ఓపెనర్ మిచెల్ మార్ష్ బ్రాడ్‌కాస్టర్లతో మాట్లాడుతూ టీ20 క్రికెట్ మారుతున్న తీరుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుత పరిస్థితుల్లో 200ం పరుగుల స్కోరు కూడా సురక్షితం కాదని, ఒకప్పుడు 200 పరుగులు చేస్తే గెలుస్తామనే నమ్మకం ఉండేదని గుర్తు చేశాడు. కానీ ఇప్పుడు అంత స్కోరు చేసినా ఇంకా కావాలా? అనే సందేహం కలుగుతోందని మార్ష్ పేర్కొన్నాడు. ముఖ్యంగా పవర్ ప్లే ఓవర్లలో ఓపెనర్లు దూకుడుగా ఆడటం ఇప్పుడు అనివార్యంగా మారిందని అభిప్రాయపడ్డాడు. గతంలో 6 ఓవర్లలో 65 నుండి 70 పరుగులు చేస్తే మంచి స్కోరు అనుకునేవారని, ఇప్పుడు కుర్రాళ్లు 90 పరుగుల వరకు చేస్తున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఇండియన్ యువ ఆటగాళ్లు పవర్ ప్లేలో ఆడుతున్న తీరు చూస్తుంటే తాము కూడా ఇంకా వేగంగా ఆడాలనిపిస్తుందని మార్ష్ చెప్పాడు. ఎయిడెన్ మార్క్రామ్‌తో తన భాగస్వామ్యం గురించి చెబుతూ, ఓపెనర్లు మంచి ఆరంభాన్ని ఇవ్వడం జట్టు విజయానికి ఎంతో కీలకం అని అన్నాడు. బెంగళూరు వంటి చిన్న స్టేడియాల్లో పరుగుల వరద పారడం సహజమని, అందుకే భారీ స్కోర్లు నమోదవుతాయని అంచనా వేశాడు. పంత్ గాయం గురించి నెట్టింట ప్రార్థనలు వెల్లువెత్తుతున్నాయి. రిషబ్ పంత్ త్వరగా కోలుకుని పూర్తి ఫిట్‌నెస్‌తో తదుపరి మ్యాచ్‌లు ఆడాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఈ సీజన్‌లో పంత్ నాయకత్వం లక్నో జట్టుకు ఎంతో కీలకం కానుంది.



## ఎండాకాలం ఫ్రిడ్జ్‌లో ప్లాస్టిక్ వాటర్ బాటిల్ పెట్టేవారికి షాకింగ్ న్యూస్..

### వారికైతే మరణం గ్యారెంటీ!

ఈ రోజుల్లో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల వాడకం విపరీతంగా పెరిగింది. సీసా బాటిళ్లతో కూడిన వాటర్ బాటిళ్లు మార్కెట్లో చాలా రకాలుగా అందుబాటులో ఉన్నప్పటికీ, ఎక్కువమందీ ఇంట్లో ఫ్రిజ్‌లో ప్లాస్టిక్ బాటిళ్లనే ఎక్కువగా వాడతారు. దీనికి కారణం, సీసా బాటిళ్లను తీసుకోవడం చాలా ఖరీదైనది. అలాగే వాటిని తీసుకున్న తరువాత కూడా చాలా జాగ్రత్తగా చూసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే అవి పగిలిపోతాయి. కానీ ప్లాస్టిక్ బాటిళ్ల ధర చౌకగా ఉంటుంది. కింద పడ్డ కూడా అంత సులభంగా పగలవు. అందుకే ఎక్కువ మంది వీటిని వినియోగించడానికి ట్రై చేస్తుంటారు. కానీ ఈ ప్లాస్టిక్ బాటిళ్ల వాడకం కొన్ని ఆరోగ్య ప్రమాదాలకు దారితీస్తుంది. అవి మన ఆరోగ్యంపై ప్రతికూలమైన ప్రభావాన్ని చూపిస్తాయి. అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం రండి. ప్లాస్టిక్ బాటిళ్ల వాడకం వల్ల వచ్చే ప్రమాదాలు ప్లాస్టిక్ బాటిళ్లను ప్రస్తుత కాలంలో ఎన్నో రసాయనాలు వాడి తయారు చేస్తున్నారు. వాటి మనం ప్రతిరోజూ వాడే విధానం, వాటిలోని రసాయనాలు కరిగి మన శరీరంలోకి చేరే అవకాశం ఉంటుంది. అలాగే అందులోని బ్యాక్టీరియా, ప్రమాదకరమైన ప్లాస్టిక్ కణాలు అంతా మన శరీరంలోకి చేరి.. ప్రమాదకరమైన క్యాన్సర్, ఇతర రోగాల బారిన పడే అవకాశాన్ని సృష్టిస్తాయి. అందుకే ప్లాస్టిక్ బాటిళ్లను వాడడం అనేది అత్యంత జాగ్రత్తగా చేయాల్సిన ప్రక్రియ. ఈ రెండు తప్పులు చేయకుండా ఉంటే, మట్టి కుండలోని నీళ్లు చల్లగా మారుతాయి!" ప్లాస్టిక్ బాటిళ్లను వాడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు: బాటిళ్లను తరచూ మార్చడం: ఫ్రిజ్‌లోని ప్లాస్టిక్ బాటిళ్లను ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలి. ఒకే బాటిల్‌ను చాలా కాలం వాడడం వల్ల, అది మురికితో నిండిపోతుంది. అలాగే అందులో బక్టీరియా పెరుగుతుంది. అలాగే, ప్లాస్టిక్ బాటిళ్లలోని రసాయనాలు నీటిలోకి లీక్ అవటం వల్ల.. అందులోని ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలు శరీరంలోకి ప్రవేశించవచ్చు. "తరచుగా శృంగారంలో పాల్గొంటే ఈ అరుదైన వ్యాధి వస్తుందట.. లక్షణాలు ఎలా ఉంటాయంటే?" ఎన్ని రోజుల్లో ప్లాస్టిక్ బాటిళ్లు మార్చాలంటే సాధారణంగా, ప్లాస్టిక్ బాటిళ్లను 6 నెలలలోపు మార్చడం మంచిది. కొన్ని అధిక నాణ్యత కలిగిన ప్లాస్టిక్ బాటిళ్లు 12 నెలల వరకు వాడొచ్చు. అయితే, బాటిల్ పగిలిపోయినట్లయితే, దుర్వాసన వచ్చిందని గమనిస్తే వెంటనే మార్చాలి. గ్లాస్ మరియు స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లు గ్లాస్ వాటర్ బాటిళు, సాధారణంగా, 2-3 సంవత్సరాల పాటు ఉపయోగించవచ్చు. స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లు కూడా 2 సంవత్సరాల తర్వాత కచ్చితంగా మార్చాల్సిన అవసరమైతే ఉంటుంది. ఇవి స్థిరమైన పదార్థాలతో తయారు కావడంతో పాటు తొందరగా పాడవకపోవడంతో వాటిని ఎక్కువగా కాలం వినియోగించుకునేందుకు ఆస్కారం ఉంటుంది. ప్రతిరోజూ శుభ్రం చేయడం బాటిళ్లను సరైన పద్ధతిలో శుభ్రం చేయడం చాలా ముఖ్యం. ప్రతి రోజు వాటిని వేడి నీటి మరియు సబ్బుతో శుభ్రం చేయడం వల్ల అందులో బక్టీరియా పెరుగుదలను నివారించవచ్చు. శుభ్రతను పాటించడం వలన బాటిల్ శుభ్రంగా ఉండడంతో పాటు అందులో పోసే నీరు కూడా పరిశుభ్రంగా ఉంటుంది. ప్లాస్టిక్ బాటిళ్లకు ప్రత్యామ్నాయాలు: గ్లాస్ బాటిళ్లు: గ్లాస్ బాటిళ్లను ఉపయోగించడం చాలా మంచి ప్రత్యామ్నాయం. ఇవి లీకేజి సమస్య లేకుండా, ఆరోగ్యానికి ప్రమాదకరం కాని పదార్థాలను విడుదల చేయవు. స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లు: ఇవి కూడా మంచి ఆప్షన్. ఇవి దృఢంగా ఉండి, ఎక్కువ కాలం వాడటానికి సరైనవి. ఇవి పగిలిపోవడం లేదా లీక్ అవడం చాలా అరుదు. తగిన జాగ్రత్తలు ప్లాస్టిక్ బాటిళ్లలో నీటి నిల్వ చేయడానికి, మంచి నాణ్యత కలిగిన బాటిళ్లను మాత్రమే తీసుకోవడం మంచిది. బాటిళ్లను మూసివేసి ఉంచుకోవడం వల్ల బయట జంతువులు, ధూళి, కురుపులు వాటిలో చేరకుండా ఉంటాయి. సీసా లేదా స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లలోనే నీటి నిల్వ చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిది.

## రంగురంగుల ఆహారాలతో ఆరోగ్యం పదిలం..!

మనం తినే ఆహారంలో వివిధ రకాల పోషకాలు సమతుల్యంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా జీవించగలుగుతాం. అందుకే పోషకాహార నిపుణులు మనం తినే ఆహారంలో అన్ని రంగుల్లోని పండ్లు, కూరగాయలు ఉండాలంటున్నారు. ముఖ్యంగా రెయిన్‌బో(ఇంద్ర ధనుస్సు) డైట్ ఫాలో అవ్వాలని చెబుతున్నారు. ఏంటీది అనేకదా..!. ఏం లేదండీ ఇంద్రధనుస్సులోని ఏడు రంగుల్లో ఉండే కూరగాయాలు, పండ్లు తీసుకుంటే అన్ని రకాల పోషకాలు శరీరానికి అందడమే గాక చక్కటి ఆరోగ్యం కూడా మన సొంతం అవుతుందని చెబుతున్నారు. ఈ డైట్ వల్ల జీవితకాలాన్ని పొడిగించుకోవచ్చని అంటున్నారు. అలాంటి ఈ రెయిన్‌బో డైట్‌లో రంగుల వారీగా ఉండే కూరగాయాలు, పండ్లు వర్గీకరణ, వాటి ప్రయోజనాలు గురించి సవివరంగా తెలుసుకుందామా..! ఇంద్రధనుస్సులో ఏడు రంగులు ఉంటాయని మనకు తెలుసు. అలాగే రెయిన్‌బో డైట్ అంటే ఎరుపు, పసుపు, ఊదా, ఆకుపచ్చ, నారింజ వంటి వివిధ రంగుల్లో పండ్లు, కూరగాయలను కలిగి ఉంటుంది. అందులోని ప్రతి రంగుతో కూడిన కూరగాయాలు, పండ్లు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అవేంటో చూద్దామా..! రెడ్ ఫుడ్స్: ఇవి లైకోపీన్ వంటి యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. అందువల్ల ఇవి గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడమే గాక కేన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఈ రంగు కూరగాయలు, పండ్లు ప్రోస్టేట్, మూత్ర నాళం, డీఎన్ఏ ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి. అందువల్ల ఎరుపు రంగులో ఉండే యాపిల్స్, చెర్రీస్, నారింజ, బెర్రీలు, పుచ్చకాయలు, ఎర్ర ద్రాక్ష, బీట్‌రూట్‌లు, టమోటాలు మొదలైనవి తప్పక తినమని నిపుణులు చెబుతున్నారు. గ్రీన్ ఫుడ్స్: క్లోరోఫిల్ పుష్కలంగా ఉండటం వల్ల అవి శరీరాన్ని నిర్విషీకరణ చేసి జీర్ణక్రియకు తోడ్పడతాయి. అలాగే శరీరానికి కావాల్సిన రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఈ ఆహారాలు కంటి, ఊపిరితిత్తులు, కాలేయం, కణాల ఆరోగ్యానికి తోడ్పడతాయి. త్వరగా గాయాలు నయం అవ్వడంలో, చిగుళ్ల ఆరోగ్యంలో సహాయపడతాయి.

## మైగ్రేన్ తలనొప్పి వేధిస్తుందా?

# అయితే ఈ జాగ్రత్తలు తీసుకోండి



మైగ్రేన్ ఇది ఒక విపరీతమైన తలనొప్పి. మైగ్రేన్ తో బాధ పడేవారు మరే ఇతర పనులపైనా ఫోకస్ పెట్టి పని చెయ్యలేరు. అసలు మైగ్రేన్ తలనొప్పి ఎందుకు వస్తుంది? మైగ్రేన్ తలనొప్పి సాధారణంగా ఒకవైపున గుచ్చుకున్నట్టు, కొట్టుకున్నట్టు ఒక రకమైన బాధను కలిగిస్తూ వచ్చే తలనొప్పి. ఏదైనా కాంతిని చూసినా, శబ్దాన్ని విన్నా భరించలేని సున్నితత్వం తో కూడిన తలనొప్పి. వికారం, వాంతులు వంటి లక్షణాలతో కూడినటువంటి తలనొప్పి. మైగ్రేన్ తలనొప్పికి కారణాలు ఎన్నో మైగ్రేన్ తలనొప్పి తో బాధపడే వారికి కళ్ళ చుట్టూ నొప్పి, దృష్టిలో మార్పులు కూడా చోటు చేసుకుంటాయి. ఒత్తిడి వల్ల, నిద్రలేమి సమస్యల వల్ల, హార్మోన్లలో జరిగే మార్పుల వల్ల, జన్యుపరమైన అంశాల వల్ల కూడా మైగ్రేన్ వచ్చే అవకాశం ఉంది. మైగ్రేన్ రావడానికి ఇది అని పర్టిక్యులర్ గా కారణాన్ని చెప్పలేము. మైగ్రేన్ దీర్ఘకాలంగా ఉంటే, అది మానసిక ఒత్తిడిని పెంచి పనిసామర్థ్యాన్ని తగ్గిస్తుంది. మైగ్రేన్ నియంత్రించకపోతే నరాల సమస్యగా మారే అవకాశం దీర్ఘకాలిక మైగ్రేన్ గల వ్యక్తులు తరచుగా మానసిక, శారీరక అనారోగ్యానికి గురవుతారు. మైగ్రేన్ నియంత్రించకపోతే, అది నరాల సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉంటుంది. ఈ తలనొప్పికి తగినంత నీరు తాగకపోవడం, అనారోగ్యకరమైన ఆహారం, మితిమీరిన కాఫీ లేదా ఆల్కహాల్ తీసుకోవడం వంటి అనేక కారణాలు కూడా ఉంటాయి. స్మోకింగ్, బహుళ రకాల రసాయనాలతో తయారైన ప్రాసెస్డ్ ఫుడ్ కూడా మైగ్రేన్ తలనొప్పికి కారణం అవుతుంది. ఆహారపు జాగ్రత్తలు మైగ్రేన్ ఉన్నవారు గ్లుటెన్, ప్రాసెస్డ్ ఫుడ్, ఆల్కహాల్, కాఫీ, చాక్లెట్, ఎక్కువ ఉప్పు, కారంగా ఉండే ఆహారం ఎక్కువ తినకూడదు. బదులుగా ఆకుకూరలు, పండ్లు,కూరగాయలు తీసుకోవాలి తగినంత నీరు, పొటాషియం అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం మంచిది. తరచుగా ఆహారాన్ని మానేయకుండా ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యానం లంచ్ ,అలాగే రాత్రికి పళ్ళు తింటే మైగ్రేన్‌ను తగ్గించే అవకాశం ఉంది. మైగ్రేన్ నివారణ మార్గాలు నియంత్రిత జీవనశైలి, ఆరోగ్యకరమైన ఆహారం, సమయానికి నిద్రపోవడం, ఒత్తిడిని తగ్గించడం వంటి మార్పులు మైగ్రేన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ప్రతిరోజూ యోగాసనాలు, ధ్యానం చేయడం వల్ల మైగ్రేన్ తీవ్రత తగ్గే అవకాశం ఉంది. ఎక్కువ నీరు తాగడం,తొందరగా జీర్ణం అయ్యే తేలికపాటి ఆహారం తీసుకోవడం మంచిది , రాత్రి సమయంలో ఆలస్యం చేయకుండా తొందరగా భోజనం చేసే తగినంత విశ్రాంతి తీసుకోవడం కూడా మైగ్రేన్ ను తగ్గించడానికి దోహదం చేస్తుంది.

## లెమన్‌గ్రాస్ టీతో ఎన్ని లాభాలో తెలుసా..!



మనం ఎన్నో రకాల టీల గురించి విన్నాం. వాటిలో కొన్ని ఆరోగ్యకరమైన గ్రీన్ టీ వంటి పలు పానీయాలు గురించి కూడా విన్నారు. అలాంటి కోవకు చెందిన నిమ్మగడ్డి టీ గురించి విన్నారా. దీని వల్ల కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబతున్నారు నిపుణులు. జీర్ణక్రియ దగ్గర నుంచి బరువు తగ్గడం, రోగ నిరోధక శక్తి వరకు ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందించగలదు ఈ టీ. అలాంటి ఈ లెమన్‌గ్రాస్ టీని ఎలా తయారు చేస్తారు? దీని వల్ల కలిగే లాభలేంటో సవివరంగా తెలుసుకుందామా..! లెమన్ గ్రాస్ టీ తయారీ విధానం..కావాల్సినవి:నీళ్లు: నాలుగు కప్పులు, నిమ్మగడ్డి: మూడు కాడలు (పచ్చివి), తేనె: మూడు చెంచాలు (బెల్లం కూడా వేసుకోవచ్చు) తయారీ: ముందుగా గిన్నెలో నీళ్లు పోసి స్టౌ మీద ఉంచి బాగా మరిగించుకోవాలి. అందులో నిమ్మగడ్డి వేసి మరో పది నిమిషాలు మరిగించి, ఆవిరి బయటికి రాకుండా మూతపెట్టేయాలి. కప్పులో తేనె వేసుకొని, తేనీటిని అందులోకి వడకట్టుకోవాలి. చక్కటి పరిమళంతో పసందైన నిమ్మగడ్డి టీ రెడీ!. మధుమేగ్రస్తులు బెల్లం ఉపయోగించొచ్చు లేదా వేయకుండా తీసుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాలు..దీనిలో ఉండే సిట్రల్ జెరేనియల్ గుండె జబ్బులు, స్ట్రోక్‌లు వంటివి రాకుండా కాపాడుతుంది. యాంటీ కేన్సర్ సామర్థ్యాలను కలిగి ఉంది. లెమన్ గ్రాస్‌లో ఉండే ఔషధ గుణాలు కేన్సర్‌తో పోరాడటంలో సహాయపడతాయి. సెల్ డెత్‌కు కారణమయ్యే వాటిని నివారించేలా రోగ నిరోధక శక్తిని పెంచి కేన్సర్‌తో పోరాడగలిగే శక్తిని ఇస్తుంది. గ్యాస్ట్రిక్ అల్సర్లకు వ్యతిరేకంగా ప్రభావవంతంగా ఉంటుంది. రక్తపోటుని తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేగాదు ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల నిమ్మరసం మూత్ర ఉత్పత్తిని పెంచి రక్తపోటును తగ్గిస్తుంది.కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడుతుందిబరువు తగ్గడంలో సహాయపడుతుంది, జీవక్రియను నియంత్రిస్తుంది. శరీరం నుంచి అదనపు వ్యర్థాలను తొలగించి జీవక్రియను వేగవంతం చేస్తుంది. రుతుక్రమంలో ఎదురయ్యే అధిక రక్తస్రావం వంటి అసౌకర్యాలను తగ్గిస్తుంది. ఇది ఎంత సురక్షితమైనదైనప్పటికీ అతిగా తాగితే దుష్ప్రభావాలను ఎదుర్కొనక తప్పదు. అవేంటంటే..తల తిరగడం, ఆకలి పెరగటం, నోరు పొడిబారడం, తరుచుగా మూత్రవిసర్జన, అలసట, దద్దుర్లు, దురద, శ్వాస ఆడకపోవడం, వేగవంతమైన హృదయ స్పందన వంటి అలర్జీలు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఒకవేళ గర్భవతిగా ఉన్నట్లయితే, వాళ్లలో తక్కువ హృదయ స్పందన రేటు లేదా తక్కువ పొటాషియం స్థాయిని కలిగి ఉంటే ఎట్టిపరిస్థితుల్లో లెమన్‌గ్రాస్ టీని తాగకూడదు.

### రాజసాన్ని ఒలకబోస్తున్న క్రిస్టల్.. మార్బుల్ టీ పాట్ సెట్లు

నూరిన పచ్చడి తీసి పెట్టాలన్నా, పులుసు కాచిపెట్టాలన్నా ఒకప్పుడు రాతిచిప్ప ఉండేది. గల్లుప్పు ఇల్లూ అదే. ఈ తరం మరిచిపోయిన ఆ రాతి వస్తువు తరహాలోనే క్రిస్టల్, మార్బుల్ టీ పాట్ సెట్లు వస్తున్నాయిప్పుడు. రకరకాల రాళ్లతో చేసిన ఇవి రంగుల్లో, ఆకర్షణీయంగా కనిపించడమే కాదు%ా% ఘనంగా రాజసాన్నీ ఒలకబోస్తున్నాయి. వీటిలో టీ తాగడం మనసుకు ఉత్సాహాన్నే కాదు, సాంత్వననీ ఇస్తుందని నమ్మేవాళ్లూ ఉన్నారు. ఆ సంగతులేంటో మనమూ చూద్దాం. కొత్తతరం ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని కోరుకుంటూనే ఉంటుంది. అయితే నేల విడిచి సాము చేయకుండా, పాత కొత్తల మేళవింపుగా ముందుకు వెళ్లడం అన్నది ఇంటీరియర్ నుంచి ఇంట్లో వస్తువుల దాకా అన్నింటా ట్రెండుగా మారింది. ఆ కోవలోనే క్రిస్టల్, మార్బుల్ టీ పాట్ సెట్‌లని చెప్పుకోవచ్చు. సహజ రాళ్లతో తయారైన ఇవి మామూలు పింగాణీ కప్పులతో పోలిస్తే చూసేందుకు భిన్నంగా, అందంగా కనిపిస్తాయి. నేలలో దొరికే విభిన్న రంగుల రాళ్లూ, ఉపరత్నాలతో ఈ టీ పాట్‌లు, కప్పు సాసర్ సెట్‌లను తయారు చేస్తున్నారు. తెలుపు, లేత గులాబీ మొదలు నారింజ, నీలంలాంటి నిండైన రంగుల దాకా ఉంటున్నాయిందులో. రాయి అంతా గీతలు ఉన్నట్టు కనిపించి, వివిధ వర్ణాల్లో దొరికే ఒక రకం సహజ రాయి ఆనిక్స్ కూడా ఈ కోవలో ఉంది. అంతేకాదు, క్వార్ట్ క్రిస్టల్లతోనూ, గ్రీన్ మార్బుల్‌తోనూ కూడా ఈ టీ సెట్లను తయారు చేస్తున్నారు.

## ఈ ఆహారాలతో ఈజీగా బరువు తగ్గుతారు.. ట్రై చెయ్యండి!

చాలామంది బరువు తగ్గడానికి విపరీతంగా కృషి చేస్తూ ఉంటారు. డైట్ కంట్రోల్, వ్యాయామం వంటివి చేసి కాస్త బరువు తగ్గుతారు. ఇక బరువు తగ్గినట్టే తగ్గి బరువు పెరుగుతూ ఉంటారు. దీంతో బరువు విషయంలో తీవ్ర అసహనానికి గురవుతూ ఉంటారు. అయితే బరువు తగ్గాలని భావించేవారు ఆహారం విషయంలో ఎప్పటికీ కొన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటే ఈజీగా బరువు తగ్గుతారు. తగ్గిన బరువును అదేవిధంగా మెయింటైన్ చేయడానికి కూడా వీలవుతుంది. ఈ ఆహారాలతో బరువు తగ్గుతారు ముఖ్యంగా ఆహారం విషయంలో ఏమి తినాలి.. ఏమి తినకూడదు అనేది కచ్చితంగా తెలుసుకోవాలి. బరువు తగ్గాలని భావించేవారు ముఖ్యంగా ఆహారంలో ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకునేలా చూడాలి. ఆకుకూరలు, కొన్ని రకాల కూరగాయలు బరువు తగ్గడానికి బాగా దోహదం చేస్తాయి. పాలకూర, బచ్చలి కూర, చుక్క కూర వంటి ఆకుకూరలే కాకుండా, సొరకాయ, బీరకాయ, చిక్కుళ్ళు వంటి కూరగాయలు బరువు తగ్గడానికి ఉపయోగపడతాయి.

బరువును కంట్రోల్ చేసే ఆహారాలు ఇవే ఆహారంలో ఓట్స్ ను భాగంగా చేసుకుంటే కూడా బరువు తగ్గుతారు. గుడ్లలో కూడా పోషకాలు పుష్కలంగా ఉంటాయి. గుడ్లు మంచి ప్రోటీన్ ఆహారం. గుడ్లను మన ఆహారంలో భాగం చేసుకుంటే బరువు తగ్గొచ్చు. ఇవి మాత్రమే కాకుండా ప్రతిరోజు చియా సీడ్స్ నానబెట్టుకొని ఆ నీటిని తాగడం వల్ల కూడా బరువు తగ్గడానికి ఆస్కారం ఉంటుంది. తృణధాన్యాలు ఆహారంగా తీసుకోవడం కూడా బరువును కంట్రోల్ చేస్తుంది.

ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తింటే బరువుకు చెక్

డ్రై ఫ్రూట్స్ ను ఆహారంగా తీసుకోవడం కూడా ఆరోగ్యకరంగా బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మాత్రమే కాకుండా, సమతుల ఆహారాన్ని తీసుకోవడం, ముఖ్యంగా ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల బరువు ఈజీగా తగ్గుతారు. ఇక అవకాడో, బెర్రీలు వంటివి ఆహారంలో భాగంగా చేసుకోవడం కూడా మన బరువు తగ్గడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం అయితే బరువు తగ్గాలని భావించేవారు ఎప్పటికీ ప్రోటీన్ ఉండే ఆహారాలనే ఎక్కువ తీసుకోవాలి. కార్బోహైడ్రేట్స్ ఎక్కువ ఉన్న ఆహారాలు తీసుకుంటే బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. కనుక ఆహారం విషయంలో జాగ్రత్త బరువు విషయంలో కీలకంగా పని చేస్తుంది.





# ఆంధ్రప్రదేశ్

## రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా కుట్ర

### జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి జనార్ధన్ రెడ్డి

అమరావతి,ఏప్రిల్16 : ప్రతిపక్ష నాయకుడు రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేస్తాడా అంటూ వైఎస్ జగన్‌పై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. పరిశ్రమలు రాష్ట్రానికి రాకుండా చేయాలనే ఉద్దేశంతో జువ్వలదిన్నె వద్దకు వెళ్లి అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి వచ్చిన వారిని లేపేస్తాం, పంపేస్తా, చంపేస్తా' అంటూ జగన్ బెదిరింపులకు దిగుతున్నారని మంత్రి ఆరోపించారు. లూలు వంటి పెద్ద కంపెనీలు కూడా జగన్ దెబ్బకు భయపడి వెనక్కి వెళ్లిపోయాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే జగన్ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. జువ్వలదిన్నె ప్రాజెక్టును తన పాలనలో ఎందుకు అమలు చేయలేదని మంత్రి ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, అయినప్పటికీ ప్రతి నెలా ఏదో ఒక కార్యక్రమం పెట్టి జగన్ భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజావేదికను కూల్చివేశాడని, పూర్తి కాకముందే ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ చేయడం గత ప్రభుత్వ అలవాటని విమర్శించారు. సరైన ప్రణాళిక లేకుండా డీపీఆర్‌లు తయారు చేసి పంపించారని, దీంతో అనేక ల్యాండ్ ఇష్యూలు తలెత్తాయని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక వాటిని పరిష్కరించి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళు తున్నామని చెప్పారు. తన హయాంలో జువ్వలదిన్నె ప్రాజెక్టు పనులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. పీపీపీ మోడల్‌లో విద్యాసంస్థలపై వచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని, జగన్ చెప్పిన లెక్కలు తప్పని ప్రజల ముందు నిరూపిస్తామని అన్నారు. మత్స్యకారుల సమస్యలపై స్పందిస్తూ వారి హక్కులను గౌరవిస్తామని, అవసరమైతే ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందని తెలిపారు. తమిళనాడు నుంచి వచ్చిన మత్స్యకారులు మెకనైజ్డ్ బోట్లతో వచ్చి ఇబ్బందులు సృష్టించారని, ఆ బోట్ల స్వాధీనంపై కూడా వివాదాలు ఉన్నాయని పేర్కొన్నారు. కళ్లు మూసుకుంటేనే మూడేళ్లు అయిపోతాయని చెప్పే జగన్, అయిదేళ్లు కళ్లు మూసుకుని రాష్ట్రాన్ని నాశనం చేశాడని మంత్రి మండిపడ్డారు. ఇప్పుడు మళ్లీ కళ్లు మూసుకుంటే రాజకీయంగా జగన్ కనిపించకుండా పోతాడంటూ బీసీ జనార్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## సెల్ఫ్ ఎమ్యూనరేషన్‌లో పాల్గొన్న స్పీకర్

### స్వగృహంలో ప్రక్రి పూర్తి చేసిన అయ్యన్నపాత్రుడు

అనకాపల్లి,ఏప్రిల్16 : భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన-2027 ప్రక్రియలో భాగంగా ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలోని తన నివాసంలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. దేశవ్యాప్తంగా గురువారం నుంచి ప్రారంభమైన ఇళ్ల జాబితా, ఇళ్ల గణన తొలి విడత కార్యక్రమంలో భాగంగా ఆయన అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ గణనలో పాల్గొని దేశాభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రజలే తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునేలా కేంద్ర ప్రభుత్వం కల్పించిన ఈ 'స్వీయ గణన' అద్భుతమైన అవకాశమన్నారు. దీనివల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా కచ్చితమైన వివరాలు నమోదవుతాయని పేర్కొన్నారు. ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు అందుబాటులో ఉండే ఈ డిజిటల్ విధానాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నమోదు పూర్తి చేసిన తర్వాత వచ్చే ఐడీ (ఎఆ)ని భద్రపరుచుకోవాలని సూచించారు.

## పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన

### పనులను ఎస్ఎమ్‌సీలకు అప్పగించాలి

### స్కూళ్లలో ప్రవేశాల పెంపునకు డోర్ టు డోర్ క్యాంపెయిన్

### మంత్రి నారా లోకేశ్ ఆదేశాలు

అమరావతి,ఏప్రిల్16 : పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులను ఎస్ఎమ్‌సీలకు అప్పగించాలని అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను 3 స్టార్‌కు చేర్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాల పెంపుదలకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించాలని చెప్పారు. ప్రభుత్వ కాలేజీల్లో అత్యుత్తమ మార్కులపై ప్రచారం కల్పించాలని అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులతో మంత్రి నారా లోకేశ్ ఉండవల్లిలోని నివాసంలో గురువారం సమీక్ష నిర్వహించారు. నాణ్యమైన విద్యా బోధనకు ముఖ ఆధారిత హాజరు ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. ఉన్నత విద్యా సంస్థల్లో మరింత పారదర్శకత కోసం వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్న ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ విషయంలో పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ డిగ్రీ, ఇంజనీరింగ్ తదితర ఉన్నత విద్యా సంస్థల వివరాలతో పాటు సిబ్బంది, విద్యార్థుల ముఖ ఆధారిత గుర్తింపు కోసం ఇప్పటివరకు చేపట్టిన చర్యలపై మంత్రి ఆరా తీశారు.

## కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో క్షతగాత్రులు

### బాధితులను పరామర్శించిన కలెక్టర్ సిరి

కర్నూలు,ఏప్రిల్16 : కర్నూలు జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోడ్డు ప్రమాద బాధితులను జిల్లా కలెక్టర్ సిరి పరామర్శించారు. ఈ ప్రమాదంలో గాయపడి.. ఎమ్మిగనూరు ఆసుపత్రిలో చికిత్స పొందిన నలుగురు క్షతగాత్రులు డిశార్చ్ అయ్యారన్నారు. మిగిలిన వారు.. కర్నూలు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. మంత్రాలయం మండలం చిలకలడోన సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం జరిగిన స్థలాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు. బొలెరో వాహనం డ్రైవరు నిద్ర మత్తులో ఎదురుగా వస్తున్న ట్యాంకర్‌ను ఢీకొనడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆయన వివరించారు.

## చెల్పూర్ కేటీపీపీ లో అగ్నిప్రమాదం

జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్16 : చెల్పూర్ కేటీపీపీ లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ప్లాంట్ ఆవరణలో నిల్వ ఉంచిన రిజెక్ట్ కోల్ నిల్వల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఎండ తీవ్రత కారణంగా బొగ్గు నిల్వల్లో వేడి పెరిగి ఈ మంటలు అంటుకున్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనతో కిలోమీటర్ల మేరకు నల్లని పొగ వ్యాపించింది, దీంతో పరిసర ప్రాంతాల ప్రజల్లో భయాందోళన నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే ఎ÷-లాంట్ అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టారు. పరిస్థితిని కంట్రోల్‌లోకి తెచ్చేందుకు అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారు.

# మత్స్యకార భేటీ అద్భుత విజయం సాధించింది

### జువ్వలదిన్నె రాకుండా జగన్‌కు ఆంక్షలు

### మత్స్యకారులను బెదిరించినా వచ్చారు

### జిల్లా వైసిపి అధ్యక్షుడు కాకాణి చక్రపాణి



నెల్లూరు,ఏప్రిల్16 : కావలి నియోజకవర్గంలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వేదికగా వైఎస్ జగన్ నిర్వహించిన మత్స్యకార భేటీ అద్భుత విజయం సాధించిందని, ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టినా గంగపుత్రులు నీరాజనం పట్టారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు. వైఎస్ జగన్ పర్యటనకు లభించిన భారీ స్పందన చూసి ఓర్వలేకనే కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టులతో డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర లేపిందని కాకాణి స్పష్టం చేశారు. జువ్వలదిన్నెలో వైఎస్ జగన్ పర్యటనను అడ్డుకోవడానికి కూటమి ప్రభుత్వం నీచ రాజకీయాలకు పాల్పడింది. హెలికాప్టర్ ల్యాండింగ్ అనుమతిని ఆఖరి నిమిషం వరకు పెండింగ్‌లో పెట్టారు. రవాణా శాఖ అధికారులతో వాహనాలను నిలిపివేసి, బారికేడ్లు పెట్టినా జనం ఆగలేదు. వేట సాగనివ్వమని, పథకాలు ఆపేస్తామని స్థానిక నేతలు మత్స్యకారులను బెదిరించినా, 4 వేల మందికి పైగా తరలివచ్చి వైఎస్ జగన్‌కి నీరాజనం పట్టారు. అది చూసి ఓర్చుకోలేకనో పచ్చ మీడియా రోత రాతలు రాస్తోంది. ఆ మీడియాల సర్టిఫికేట్లు మాకవసరం లేదు. జువ్వలదిన్నెలో వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా జిల్లా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలు గర్హనీయం. 2011లో సోంపేట మత్స్యకారులపై కాల్పులు జరిగినప్పుడు ఆనం మంత్రిగా ఉన్నారు. ఆ విషయం ఆయన మర్చిపోయినట్లు ఉన్నారు. మత్స్యకారుల రక్త చరిత్ర జగన్‌ది కాదు. మీ హయాంలో జరిగిన కాల్పులది. సోంపేటలో థర్మల్ ఎ÷-లాంట్ వద్దు అన్నదే వైఎస్ జగన్. కానీ, మీరు మాత్రం అన్నీ మర్చిపోయారు. చంద్రబాబులా మతిమరుపుతో మాట్లాడుతున్నారు. ఇంకా తమ ప్రాంతానికి వచ్చి, తమ వలలు తెంపి చేపలు వేటాడుతున్న పొరుగు రాష్ట్ర మెకనైజ్డ్ బోట్లను స్థానిక మత్స్యకారులు స్వాధీనం చేసుకుంటే, వాటిని విడిచిపెట్టింది టీడీపీ నేతలు. ఈ విషయం ఆనంకు తెలియదా? జువ్వలదిన్నె హార్బర్ పనులు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే 2019-24 మధ్య జరిగాయి. అందుకే ఇకనైనా వాస్తవాలు మాట్లాడాలని అదే పనిగా అబద్దాలు వ్లలె వేయొద్దని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంత్రి ఆనంకు హితవు చెప్పారు. వైఎస్ జగన్ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పర్యటనకు రావడం మత్స్యకారులకు భరోసానిచ్చింది. కావలి నియోజకవర్గంలో దురాయి వేసినా, ఎన్ని అంక్షలు పెట్టినా, మండుటెండను సైతం లెక్క చేయకుండా తరలి వచ్చిన వారందరికీ పార్టీ తరపున ధన్యవాదాలు. మత్స్యకారులకు ఆస్తిగా ఇచ్చిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రైవేటీకరణ చర్య సరికాదు. దీన్ని గట్టిగా వ్యతిరేకిస్తున్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ దాన్ని అడ్డుకునేలా చూస్తాం. మత్స్యకారులకే హార్బర్ చెందేలా చేస్తాం. పొరుగు రాష్ట్రాల మెకనైజ్డ్ బోట్లు ఇక్కడ చేపల వేటకు వచ్చి ఇబ్బంది పెడుతున్నాయని, అవి వలలను తెంపి, తమ బోట్లను కూడా ధ్వంసం చేస్తున్నాయని స్థానిక మత్స్యకారులు మొర పెట్టుకుంటే జగన్ హామీ ఇచ్చారు. మరో వైపు పోలీసులు, మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉన్న బోట్లను దొంగచాటుగా ఎత్తుకుని పోతే వాటిని తీసుకుని రాకుండా ప్రభుత్వం, అధికార పార్టీ మీన మేషాలు లెక్కిస్తోంది. ఇప్పటికైనా ఆ బోట్లను వెనక్కి తీసుకుని రావాలి. మత్స్యకారులకు వైఎస్ జగన్ ఎప్పటికీ అండగా ఉంటారు. మత్స్యకారులకు తోడుగా నిల్చేలా వైఎస్ జగన్ 10 పిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టారు. ఆయన ఏ మంచి పని చేసినా కూటమి ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసే పనిలో పడింది. ఆ దిశలోనే జువ్వలదిన్నె హార్బర్‌కు చెందిన భూమిని ఒక ప్రైవేటు డిఫెన్స్ అకాడమీకి ఇవ్వడం దారుణం. మరో చోట భూమి ఇచ్చే అవకాశం ఉన్నా ఫిషింగ్ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ భూమి కేటాయించం తప్పని అన్నారు. నాడు సూళ్లూరుపేటలో జగన్‌ని కలిసిన మత్స్యకారులు చేపల వేట నిషేధ సమయంలో తమను ఆదుకోవాలని కోరారు. తమిళనాడు ప్రభుత్వం అక్కడి మత్స్యకారులకు రూ.5 వేలు ఇస్తోందని వారు చెప్పగా, తాము అధికారంలోకి వస్తే, రూ.10 వేలు ఇస్తామని వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే మాట నిలబెట్టుకున్నారు. మత్స్యకార భరోసా కింద వారికి ఆర్థిక సాయం చేశారని కిలివేటి సంజీవయ్య అన్నారు. వైఎస్ జగన్‌ది జువ్వెలదిన్నె పర్యటన సందర్భంగా ఎన్ని అడ్డంకులు పెట్టినా పెద్ద సంఖ్యలో హాజరైన మత్స్యకారులు తమకు కేవలం ఆయన వల్లే మేలు జరుగుతుందని గట్టి విశ్వాసం వ్యక్తం చేశారు. అదే వారు బలంగా నమ్ముతున్నారు కూడా. అదే నిజం. వైఎస్ మాట మీద నిలబడతారు. రేపు అధికారంలోకి వచ్చాక, జువ్వెలదిన్నె హార్బర్‌ను మత్స్యకారులకు అప్పగిస్తారని అన్నారు.

## మంత్రాలయం ప్రమాద ఘటన

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం

### ప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేసిన మంత్రులు

అమరావతి,ఏప్రిల్16 : మంత్రాలయం వద్ద చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో 8 మంది మృతి చెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. మంత్రాలయం క్షేత్రం దర్శనం కోసం వస్తున్న కర్ణాటకకు చెందిన భక్తులు ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయారని అధికారులు వివరించారని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించామన్నారు. కర్ణాటకలోని ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుని బాధిత కుటుంబాలకు తగిన సహాయం చేయాలని కూడా సూచించామన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో కర్ణాటకకు చెందిన 8 మంది మృతి చెందడం అత్యంత విషాదకరమని ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. బొలెరో వాహనం రెడీమిక్స్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రాలయం జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్స్ గుర్తించి మున్ముందు ఈ తరహా ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటామని కర్నూలు ఎమ్మెల్యే, మంత్రి టీజీ భరత్ గుప్తా ప్రకటించారు. కర్నూలు జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోడ్డు ప్రమాద బాధితులను ఆయన పరామర్శించారు. చికిత్స పొందుతున్న వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించినట్లు మంత్రి భరత్ గుప్తా తెలిపారు. కర్నూలు జిల్లా మంత్రాలయం మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై హోం మంత్రి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో 8 మంది మృతి చెందడం అత్యంత విచారకరమన్నారు. ట్యాంకర్‌ను ?బొలెరో వాహనం ఢీకొనడం వల్ల ఈ ప్రమాదం చోటు చేసుకోవడం దురదృష్టకరమని తెలిపారు. ఘటనలో తీవ్రంగా గాయపడిన బాధితులకు తక్షణమే మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. కర్నూలు రోడ్డు ప్రమాదం బాధాకరమని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. బొలెరో వాహనం - ట్యాంకర్ ఢీ కొన్న ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోవడం విషాదకరమన్నారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## దేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో సాగాలి

### మహిళా బిల్లు నేపథ్యంలో పవన్ కళ్యాణ్ పోస్ట్

అమరావతి,ఏప్రిల్16 : భారతదేశం ఈరోజు నారీ శక్తిని గౌరవిస్తూ దేశంలోని మహిళలు వివిధ రంగాల్లో సాధిస్తున్న అసాధారణ విజయాలను వేడుక చేసుకుంటోందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లును కేంద్రం ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పవన్ ఎక్స్ వేదికగా స్పందించారు. చెస్ బోర్డు నుంచి ఒలింపిక్ పోడియం వరకు భారతీయ మహిళలు దేశానికి స్ఫూర్తిని అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల సైప్రస్‌లో జరిగిన మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో ఆర్.వైశాలి చరిత్ర సృష్టించారని అన్నారు. ఈ టోర్నమెంట్ గెలుచుకుని, మహిళల ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో పోటీపడే అర్హత సాధించిన తొలి భారతీయ మహిళగా నిలిచారన్నారు. ఈ విజయం భారత మహిళల ప్రపంచ స్థాయి ప్రతిభను మరోసారి నిరూపించిందన్నారు. గౌరవనీయ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీ బలోపేతం చేసిన పరిపాలన, ప్రజా సేవ నుంచి నారీ శక్తి ప్రయాణం.. భారత అంతరిక్ష యాత్రల్లో రితు కరిధాల్ ప్రదర్శించిన శాస్త్రీయ నైపుణ్యం వరకు విస్తరించిందన్నారు. అలాగే ప్రపంచ బాక్సింగ్ వేదికపై ఆధిపత్యం చెలాయించి దేశ గౌరవాన్ని నిలబెట్టిన నిఖత్ జరీన్ క్రీడా నైపుణ్యం కూడా.. ఈ సాధికారత ప్రయాణం భారతదేశ రాజ్యాంగ పునాదులలో లోతుగా పాతుకుపోయిందని చెప్పారు. దాక్షాయణి వేలాయుధన్, హంసా మెహతా, దుర్గాబాయి దేశ్‌ముఖ్, విజయలక్ష్మి పండిట్, రాజకుమారి అమృత్ కౌర్ వంటి రాజ్యాంగ వ్యవస్థాపక మాతృమూర్తులు ఈ పునాదులను తీర్చిదిద్దారన్నారు. వారి కృషి తరతరాల భారతీయ మహిళలకు న్యాయం, సమానత్వాన్ని అందించిందని పవన్ పేర్కొన్నారు. ప్రతిభకు అవకాశం లభిస్తే మహిళలు నాయకత్వం వహిస్తారని, రాణిస్తారని, దేశాలకు స్ఫూర్తినిస్తారని చరిత్ర చెబుతోందని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ స్ఫూర్తితోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 'నారీ శక్తి వందన అధినియమ్' సవరణ బిల్లు 2026ను ప్రవేశపెట్టారని తెలిపారు. శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా పరిపాలనలో వారికి న్యాయమైన స్థానం కల్పించే దిశగా ఇది చరిత్రాత్మక అడుగుగా నిలుస్తుందన్నారు. జనసేన పార్టీ మహిళా సాధికారత కోసం కేవలం మాటలతో కాకుండా చేతలతో ఎప్పుడూ దృఢంగా నిలబడిందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే నిబద్ధత, సమాన అవకాశాలు, న్యాయమైన ప్రాతినిధ్యం పట్ల జనసేనకు ఉన్న నమ్మకాన్ని ఇది ప్రతిబింబిస్తుందని తెలిపారు. మహిళలే సమాజానికి పునాది అని... కుటుంబాలను పోషించడం నుంచి దేశాన్ని తీర్చిదిద్దడం వరకు వారి పాత్రకు ప్రత్యామ్నాయం లేదని అన్నారు. ఒక మహిళ ఉన్నత స్థాయికి ఎదిగితే దేశం కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇది కొత్త హక్కులు ప్రసాదించడం కాదని.. మహిళలకు న్యాయబద్ధంగా చెందాల్సిన వాటిని పునరుద్ధరించడమే అని స్పష్టం చేశారు. బలమైన మహిళలు బలమైన కుటుంబాలను, కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయన్నారు. ఇకపై 'నారీ శక్తి' కేవలం నినాదంగా మిగిలిపోదని.. అది మన నాగరికతకు బలమైన శక్తిగా నిలుస్తుందన్నారు. న్యాయబద్ధమైన, సమానమైన, సాధికారత కలిగిన భారతదేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో ముందుకు సాగాలి అంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## బిసిలకు పెద్దపీట వేసిన జగన్

### వైసిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల

అమరావతి,ఏప్రిల్16 : బిసిల సాధికారతకు వైఎస్ జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని వైసిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన బిసి సెల్ సమావేశంలో సజ్జల మాట్లాడారు. జగన్ బిసిల కోసం విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. సమాజంలో వెనుకబడిన తరగతుల జీవితాల్లో వెలుగులు నింపాలనే తాపత్రయంతో పనిచేశారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో అవినీతి వ్యవస్థీకృతంగా మారిందన్నారు. ప్రతిచోటా రాజకీయ జోక్యం ఉంటోందని, రాజధాని పేరుతో మోయలేనంత భారం, వ్యతిరేకించిన వారంతా దేశద్రోహులు అనే ముద్ర వేస్తున్నారని తెలిపారు. అమరావతి భారం రాష్ట్రమంతా భరించాలంటున్నారని, జనాన్ని మభ్యపెట్టి మాటలతో కోటలు కడుతున్నారని అన్నారు. కాంట్రాక్టర్లకు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చారని తెలిపారు. హైరైజ్ పేరుతో 40 అంతస్తులు, 50 అంతస్తులు కట్టాలనుకోవడం మోయలేని భారమని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరిని అందులో భాగంగానే అరెస్టు చేశారని అన్నారు. నరసరావుపేటలో టిడిపి ఎమ్మెల్యే.. ఎస్పి ఆఫీసులోనే హడావుడి చేస్తే కనీసం కేసు కూడా లేదని అన్నారు. ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ మాట్లాడుతూ.. జగన్ కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా వెనుకడుగు వేయబోమని అన్నారు.

## జగన్ పాలనలో మహిళలకు పెద్దపీట

### ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

అమరావతి,ఏప్రిల్16 : మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మరోసారి స్పష్టం చేశారు. జగన్ పాలనలో మహిళలకు 'గోల్డెన్ పిరియడ్' అనే విషయం అందరికీ తెలిసిందేనన్నారు. 'జగన్ పాలనలో మహిళల భద్రత కోసం దిశ చట్టం, యాప్, ప్రత్యేక పోలీస్ స్టేషన్లు తీసుకువచ్చారు. ప్రతి పథకంలో మహిళలకే ప్రాధాన్యం. అమ్మ ఒడి, చేయూత, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉదాహరణలు. స్థానిక సంస్థల్లో 50? కంటే ఎక్కువగా మహిళలకు అవకాశం కల్పించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిది. మహిళా బిల్లుకు వైఎస్సార్‌సీపీ సంపూర్ణ మద్దతు. టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి వ్యాఖ్యలు అభ్యంతరకరం. కూటమి పాలనే మహిళలకు డార్క్ పిరియడ్. సాక్షాత్తు ఎంపీగా ఉన్న శబరినే సీఎంవో అధికారి అవమాస్తే సీఎం చంద్రబాబు ఖండించలేదు. మహిళలపై అవమానకర వ్యాఖ్యల చేసిన చరిత్ర టీడీపీదే. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని చంద్రబాబును మహిళా ఎంపీ శబరి నిలదీయాలి. సోషల్ మీడియాలో మహిళలను అవమానిస్తున్నది టీడీపీనే. మహిళల గౌరవం గురించి మాట్లాడే ముందు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మంత్రాలయం ప్రమాద ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు 2లక్షల పరిహారం ప్రకటన

న్యూఢిల్లీ,ఏప్రిల్16 : కర్నూలు జిల్లాలోని మంత్రాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతితి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలతోపాటు క్షతగాత్రులకు ఆయన నష్ట పరిహారాన్ని ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ. 50 వేలు చొప్పున నష్టపరిహారాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి ఈ నష్ట పరిహారాన్ని అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రధాని మోదీ స్పందించారు. మంత్రాలయంలో కొలువుదీరిన శ్రీరాఘవేంద్ర స్వామి వారిని దర్శించుకునేందుకు కర్ణాటక వాసులు బొలెరో వాహనంలో వెళ్తున్నారు. ఈ వాహనం ఎదురుగా వస్తున్న ట్యాంకర్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మరణించారు. 13 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మరణించగా.. మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, బాలికలు ఉన్నారు. వీరంతా కర్ణాటకలోని చిక్‌మంగళూరు వాసులని జిల్లా ఉన్నతాధికారులు తెలిపారు. ఘటనపై ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## పూడి శ్రీహరికి బెయిల్ మంజూరు

కుప్పం,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): అక్రమ కేసును బనాయించి అరెస్టు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరికి బెయిల్ మంజూరైంది. శ్రీహరికి కుప్పం కోర్టు బెయిల్ మంజూరు చేసింది, 33 గంటల పాటు అక్రమంగా నిర్బంధించిన తర్వాత కోర్టులో హాజరుపరిచిన పూడి శ్రీహరికి బెయిల్ మంజూరు చేసింది కుప్పం కోర్టు. బుధవారం పూడి శ్రీహరిని ఉదయం 8 గంటలకు అరెస్టు చేయగా, గురువారం, ఉదయమే వైద్య పరీక్షలు చేశారు.




## సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ.. ఏక్‌దిన్


స్టార్ బ్యూటీ సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న చిత్రం 'ఏక్ దిన్'. అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. హీరోయిన్ (సాయి పల్లవి) ఇందులో ఒక అరుదైన వ్యాధితో బాధపడుతుంటుంది. అయితే తనను ప్రేమించిన హీరో (జునైద్) అమెతో ఒక్కరోజు అయిన ప్రేమతో గడపాలని కోరుకుంటాడు. అయితే ఆ ఒక్క రోజు వారి జీవితాలను ఎలా మార్చేసింది అనేది కథాంశం. తెలుగులో ఈ చిత్రం ఒక రోజు అనే పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా.. అమీర్ ఖాన్, మన్సూర్ ఖాన్, అపర్ణ పురోహిత్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రామ్ సంపత్ సంగీతం అందిస్తున్నాడు. సాయి పల్లవి హిందీలో నటిస్తున్న మొదటి సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి.




## రమేశ్‌బాబు తనయుడు తెరంగేట్రం

### జయకృష్ణ హీరోగా శ్రీనివాసమంగాపురం


మంగ లేకపోతే తిరుపతి వదిలివెళ్లే ప్రసక్తే లేదు అంటున్నాడు శ్రీను. ఎంతగానో ప్రేమించిన మంగ తనది కాదు అని తెలిసిన క్షణం శ్రీను ఏ నిర్ణయం తీసుకున్నాడో తెలియాలంటే 'శ్రీనివాస మంగాపురం' చూడాల్సిందే. సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, మహేశ్‌బాబు సోదరురుడ రమేశ్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని కథానాయకుడిగా పరిచయం అవుతున్న చిత్రమిది. రవీనా టాండన్ కుమార్తె రషా థడానీ కథానాయిక. మోహన్‌బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. అజయ్ భూపతి దర్శకుడు. అగ్ర నిర్మాత సి.అశ్వనీదత్ సమర్పణలో... చందమామ కథలు పిక్చర్స్ పతాకంపై పి.కిరణ్ నిర్మిస్తున్నారు. బుధవారం ఈ సినిమా టీజర్‌ని ప్రముఖ కథానాయకుడు మహేశ్‌బాబు సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు. 'ఈ క్షణం ఇప్పటికిప్పుడు నీకేమనిపిస్తుంది... నేనస్సలు నీ ఫ్రెండ్ లిస్ట్‌లో ఉన్నానా?' అంటూ కథానాయకుడు అడగ్గా, టాప్ టెన్‌లో ఉంటావులే... అంటూ కథానాయిక ఇచ్చే సమాధానంతో టీజర్ మొదలవుతుంది. శ్రీను, మంగా అనే యువ జంట చుట్టూ అల్లుకున్న కథతో ఈ చిత్రం రూపొందుతున్నట్టు తెలుస్తోంది. 'అందమైన జంట, ఆకట్టుకునే ప్రేమకథ, హత్తుకునే భావోద్వేగాలు, అత్యున్నత నిర్మాణ విలువలతో తెరకెక్కుతోన్న చిత్రమిది. తిరుపతి నేపథ్యం సినిమాకి మరింత కొత్తదనాన్ని తీసుకొచ్చింద'ని సినీవర్గాలు చెప్పాయి. ఈ చిత్రానికి సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్, ఛాయాగ్రహణం: జయకృష్ణ, కూర్పు: మాధవ్ కుమార్ గుళ్లపాటి, ప్రొడక్షన్ డిజైన్: సాహి సురేశ్.




## స్వయంభూ నుంచి రారా ధీవర పాట ప్రోమో విడుదల

టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ'. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రాగా, ఇప్పుడు ఈ చిత్రం మ్యూజికల్ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది చిత్రయూనిట్. ఇందులో భాగంగా ఈ సినిమాలోని మొదటి పాట 'రా రా ధీవర' పాటకి సంబంధించిన ప్రోమోను విడుదల చేసింది. దీనికి సంబంధించిన ఫుల్ పాటను ఈరోజు సాయంత్రం 6.03 గంటలకు విడుదల చేయబోతున్నట్లు తెలిపింది. ఒక యోధుడి స్ఫూర్తిని చాటిచెప్పే విధంగా సాగే ఈ గీతం ప్రేక్షకులను ఆకట్టుకోనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మినన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ వేసవిలో 'స్వయంభూ' వెండితెరపై భారీ స్థాయిలో సందడి చేయనుంది.



## కురుప్పులో త్రిషను ఒప్పించా

### దర్శకుడు ఆర్జె బాలాజీ వెల్లడి

నటుడిగా ప్రేక్షకులకు వినోదం పంచిన ఆర్జే బాలాజీ దర్శకుడిగానూ విజయం అందుకున్న సంగతి తెలిసిందే. 'మూకుతి అమ్మన్' (అమ్మోరు తల్లి), 'వీట్ల విశేషం' తర్వాత ఆయన తెరకెక్కించిన చిత్రం 'కరుప్పు' . తెలుగు టైటిల్ 'వీరభద్రుడు' సూర్య హీరోగా నటించిన ఈ సినిమా మే 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న బాలాజీ.. ఈ మూవీ హీరోయిన్, సంగీత దర్శకుడి ఎంపిక గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. నేను గతంలో త్రిషతో ఓ సినిమా చేయాలని అనుకున్నా. కానీ, అది సాధ్యపడలేదు. అందుకే 'కరుప్పు' కోసం సంప్రదించా. స్క్రిప్టు వినగానే ఆమెకు బాగా నచ్చడమే కాక, కథానాయిక పాత్రనూ ఇష్టపడటంతో నటించేందుకు ఆమె అంగీకరించారు. తన క్యారెక్టర్‌కు సంబంధించిన షూటింగ్ పూర్తయినా.. మాతో కలిసి సెట్‌కు వచ్చేవారు. 'ఆరు' తర్వాత 22 ఏళ్లకు మళ్లీ సూర్య- త్రిష కలిసి ఈ మూవీలో నటించారని పేర్కొన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ గురించి మాట్లాడుతూ.. 'మూకుతి అమ్మన్' విడుదలయ్యాక నేను, ఏఆర్ రెహమాన్ మీట్ అయ్యాం. ఆ సమయంలోనే మేం కలిసి వర్క్ చేయాలని అనుకున్నాం. కొన్నాళ్ల విరామం తర్వాత 'కరుప్పు' కోసం ఆయన్ను కలిశా. వ్యక్తిగత కారణాల వల్ల ఈ సినిమాకి పని చేయలేకపోయారు. 'ఈ చిత్రానికి నేను పూర్తిస్థాయిలో వర్క్ చేయగలనని అనుకోవడం లేదు. పైగా సినిమా షూటింగ్ మొదలైంది. ఇప్పుడేం చేద్దాం' అని ఆయన అంటుంటే నాకు బాధ కలిగింది. అప్పటికే ఓ పాట అత్యవసరం కావడంతో.. సాయి అభ్యంకర్‌ను తీసుకున్నా' అని తెలిపారు.

## సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో

# శ్రీచైతన్య రికార్డుల ప్రభంజనం

### ఆలిండియా నెం.1గా నిలిచిన విద్యార్థులు

హైదరాబాద్ : దేశవ్యాప్తంగా నిర్వహించిన 2025-26 విద్యా సంవత్సరపు సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య స్కూల్ కళ్ళు చెదిరే విజయాలను నమోదు చేసి సంచలనం సృష్టించింది. శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ఇద్దరు 500 మార్కులకు గాను 499 మార్కులు సాధించి ఆలిండియా స్థాయిలో నెం.1 ర్యాంకును కైవసం చేసుకోవడం విశేషం. కల్వి జయీత (ఎస్‌సిఎస్680764), బాపతు తారుణ్య (ఎస్‌సిఎస్1330210) అనే విద్యార్థులు ఈ అసాధారణ ప్రతిభను చాటి విద్యా సంస్థకు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు. శ్రీచైతన్య స్కూల్ టెక్నో కరిక్యులమ్ విద్యార్థులు టాప్ స్కోర్ల విభాగంలో తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. ఫలితాల గణాంకాలను పరిశీలిస్తే, 9 మంది విద్యార్థులు 498 మార్కు లు అంతకంటే ఎక్కువ మార్కులు సాధించగా, 19 మంది 497 మార్కులు, 41 మంది 496 మార్కులు, 59 మంది 495 మార్కులు మరియు ఏకంగా 268 మంది విద్యార్థు లు 490 కంటే ఎక్కువ మార్కులు సాధించి సత్తా చాటారు. ముఖ్యంగా ఆరాధ్య స్వామి, లాస్య మెక్కల, లీలా మానుష్, నక్షత్ర అగర్వాల్, పి.శివ, ప్రకృతి కేవీ, మరియు వి.అరుణ్ పార్థివ్ వంటి విద్యార్థులు 498 మార్కులతో టాపర్లుగా నిలిచారు. ఈ భారీ విజయంపై శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ స్పందిస్తూ, శ్రీచైతన్య స్కూల్ కలిగిన మెజారిటీ రాష్ట్రాలలో స్టేట్ టాప్ మార్కులతో పాటు అత్యధిక యావరేజ్ మరియు పాస్ పర్సెంటేజ్ సాధించి ఆలిండియాలోనే నెం.1గా నిలిచామని ధీమా వ్యక్తం చేశారు. స్కూ ల్ లోని అన్ని బ్రాంచీలు 100% ఉత్తీర్ణత సాధించడం సంస్థ నాణ్యమైన విద్యకు నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. కేవలం సీబీఎస్ఈ మాత్రమే కాకుండా ఎస్ఎస్‌సి, ఐఐటి-జేఈఈ, నీట్ మరియు ఒలింపియాడ్ వంటి జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షలలోనూ శ్రీచైతన్య టెక్నో కరిక్యులమ్ సరికొత్త పాఠశాల విద్యకు నిర్వచనంగా మారిందని సీమ ఈ సందర్భంగా కొనియాడారు.

## CBSE X CLASS 2026 TOPPERS




Printed, Published & Owned by Dr. JBL, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S), RNI NO. APTEL/2006/19056